సూర్య 19వ వసంతంలోకి ...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 2 జనవరి 2026 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 73
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, పుష్య మాసం శుక్లపక్షం చతుర్దశి సా.6.28, మృగశిర రా.8.14, వర్జ్యం తె.4.09 నుంచి 5.39 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.04 నుంచి 9.48 వరకు తిరిగి 12.45 నుంచి 1.29 వరకు

### కేరళలో ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ మధ్య
# ఫిక్స్‌డ్ మ్యాచ్



## త్వరలో వారి ఆటలకు ముగింపు పలుకుదాం

- తిరువనంతపురం కొత్త మేయర్ వీ.వి. రాజేశ్‌కు అభినందనలు
- వికసిత తిరువనంతపురంపై ప్రజల విశ్వాసమే బీజేపీ విజయానికి కారణం
- ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ పాలనపై అవినీతి ఆరోపణలు
- సామాజిక మాధ్యమంలో ప్రధాని మోడీ

తిరువనంతపురం కేరళ అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాని మోదీ కీలక కామెంట్స్ చేశారు. కేరళలో ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ మధ్య ఫిక్స్‌డ్ మ్యాచ్ నడుస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. ఆ మ్యాచ్కు త్వరలో తెరపడనుందని తెలిపారు.
ఈ మేరకు తిరువనంతపురం కార్పొరేషన్ మేయర్ వీ.వి. రాజేశ్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లేఖ రాశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఘనవిజయం సాధించిన వేళ, తిరువనంతపురం కార్పొరేషన్ కొత్త మేయర్‌గా ఎన్నికైన రాజేశ్‌కు అభినందన లేఖ పంపారు మోదీ.

6లో

# ఏఐతో గొప్ప అవకాశాలు

- స్కిల్ ది నేషన్ ఏఐ ఛాలెంజ్‌ను ప్రారంభించిన ముర్ము
- ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ రీజనల్ సెంటర్, స్కిల్ సెంటర్ వర్చువల్‌గా ప్రారంభించిన రాష్ట్రపతి



6లో

భారత భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ కీలక పాత్ర పోషిస్తుందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అభిప్రాయపడ్డారు.



6లో

## భారత్-పాక్ అణు వివరాల మార్పిడి

- పాక్ జైళ్లలో ఎంతమంది భారతీయులున్నారంటే?
- 35ఏళ్ల సంప్రదాయాన్ని కొనసాగించిన దౌత్యవేత్తలు
- 167 మంది భారతీయ మత్స్యకారులు, పౌరులను వెంటనే విడుదల చేయాలని భారత్ డిమాండ్

## 2025 ఒక 'దోపిడీ నామ సంవత్సరం'

### బీజేపీ 11 ఏళ్ల పాలనపై ఖర్గే ఆగ్రహం!

2025 సంవత్సరం ముగుస్తున్న వేళ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### రికార్డు స్థాయిలో
## లడ్డూల విక్రయం

- గత ఏడాదితో పోల్చితే 10 శాతం అధికం
- లడ్డూల రుచి, నాణ్యతపై భక్తుల్లో సంతృప్తి



2లో

## 850మందితో సూర్య నమస్కారాలు



- వినూత్నంగా న్యూ ఇయర్ సెలెబ్రేషన్స్
- మహారాష్ట్ర నందుర్బార్‌లోని ప్రాఫ్ హైస్కూల్‌లో న్యూ ఇయర్ వేడుకలు
- 20 సంవత్సరాలుగా ఆ పాఠశాలలో ఇదే ఆనవాయితీ

వివరాలు-6లో

## రాష్ట్రంలో భూ సంస్కరణలకు శ్రీకారం

- పరిష్కార దిశగా 22ఎ భూ సమస్య
- భూ రిజిస్ట్రేషన్ సంక్షోభానికి ఉపశమనం



2లో

రాష్ట్రంలో ఎన్నేళ్లుగా భూయజమానులు, రైతులను వేధిస్తున్న 22ఎ భూముల సమస్యకు కూటమి ప్రభుత్వం కీలక పరిష్కారం చూపింది. ప్రభుత్వాలు మారినా పరిష్కారం కాని ఈ సమస్యను ప్రజల బాధగా గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ సాహసోపేతమైన తీసుకుంది.

## అంతా ఇంతే!




టికెట్ ధరలు అందుబాటులో ఉంటే ఓట్లు కూడా అందబాటులో ఉంటాయి సార్!

## బిజినెస్ క్లాస్ బెట్టింగ్ ప్రయాణాలు



2లో

- కాకినాడ ఎంపీ చుట్టూ బిగుస్తున్న మాఫియా ఉచ్చు!
- బుకీలతో దోస్తీ.. బాధితుల కన్నీరు..!
- టీ-టైమ్ సామ్రాజ్యంలో చీకటి లావాదేవీల కలకలం!

## స్విట్జర్లాండ్ బార్‌లో అగ్ని ప్రమాదం




6లో

- స్విట్జర్లాండ్ నూతన సంవత్సర వేడుకల్లో అపశృతి
- మంటలు చెలరేగటంతో 40 మంది మృతి,
- 100 మందికి పైగా తీవ్రగాయాలు

స్విట్జర్లాండ్‌లోని ఓ బార్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 40మంది చనిపోయినట్లు తెలుస్తోంది. దాదాపు వంద మంది వరకు గాయపడినట్లు పోలీసులు ప్రకటించారు. వారిలో చాలా మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు.

### ఏపీలోనూ రఫ్ఫాడించిన
## మందుబాబులు



2లో

- డిసెంబర్ చివరి 3 రోజుల్లో రికార్డు స్థాయిలో అమ్మకాలు
- న్యూ ఇయర్ జోష్ లో .రూ.543 కోట్ల లిక్కర్ అమ్మకాలు

నూతన సంవత్సర వేడుకలతో ఏపీలో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. 2025 డిసెంబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.2,767 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరగగా గత ఏడాదితో పోలిస్తే సుమారు 8 శాతం వృద్ధి నమోదైంది. ప్రత్యేకంగా డిసెంబర్ చివరి మూడు రోజుల్లోనే ను స్పష్టంగా చూపిస్తోంది.




## తిరుమలలో కొనసాగుతోన్న వైకుంఠ ద్వార దర్శనాలు



తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 30న ప్రారంభమైన వైకుంఠద్వార దర్శనాలు ప్రశాంతంగా సాగుతున్నాయి. మొదటి 3 రోజులు ఈ-డిప్ దర్శన టోకెన్లు కలిగిన భక్తులను అనుమతించారు. వారిని శిలాతోరణం, కృష్ణతేజ, ఏటీజీహెచ్ ప్రవేశ మార్గాల నుంచి టోకెన్లను స్కాన్ చేసి దర్శన క్యూలైన్లలోకి అనుమతించారు. గురువారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం 5 గంటల వరకు 40,008 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు తితిదే తెలిపింది. ఇప్పటివరకు 1,77,337 మంది వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నట్లు పేర్కొంది. ఈ-డిప్ టోకెన్లు పొందిన భక్తుల దర్శనాలు పూర్తయిన తర్వాత టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులను శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతించేందుకు వీలుగా అక్టోపస్ భవనం పాయింట్ నుంచి సర్వదర్శనం క్యూలైన్‌లోకి అనుమతిస్తున్నారు.

# దీక్ష విరమించిన జేసీ ప్రభాకర్ రెడ్డి

తాడిపత్రి : టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే తాడిపత్రిలో ఒకరోజు దీక్షకు కూర్చున్న సంగతి తెలిసిందే. తాడిపత్రిలోని గాంధీ బొమ్మ సెంటర్‌లో జేసీ దీక్ష చేపట్టారు. నా ఒక్కరోజు దీక్ష ప్రజల కోసం అంటూ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. కాగా దీక్షను విరమించిన అనంతరం ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. తాడిపత్రి ప్రజలను మమేకం చేయడానికే తాను దీక్ష చేశానని చెప్పారు.

అన్ని మున్సిపాలిటీలు చెత్త ఎక్కడికి తరలించాలో తెలియక ఇబ్బంది పడుతున్నాయని కానీ తాడిపత్రిలో అలాంటి ఇబ్బందులు లేవన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లు చెత్త తరలించకపోవడం వల్ల ఇబ్బంది పడ్డామని చెప్పారు. తాడిపత్రి మున్సిపాలిటీ ఆస్తులు, ఖర్చులు, వాహనాల గురించి ప్రజలకు చెప్పాలనే ఉద్దేశంతోనే దీక్ష చేశానని అన్నారు. అంతే కాకుండా హ్యాపీ న్యూఇయర్ అంటే కొన్ని కట్టుబాట్లు చేసుకున్నప్పుడే హ్యాపీగా ఉంటామని చెప్పారు. తన ప్రవర్తన మార్చుకోవాలని ప్రజలు చెబితే మార్చుకుంటానని వ్యాఖ్యానించారు.

# నచ్చితే ఎంత?, నచ్చకపోతే ఎంత?..

- కేసీఆర్‌పై మంత్రి ఆనం కీలక వ్యాఖ్యలు!
- సీఎం చంద్రబాబు స్టేట్స్ మెన్ అని ప్రపంచమంతా కీర్తిస్తుంది

అమరావతిః తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఏపీ మంత్రి మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు చేయడం తనకు బాధ కలిగించిందన్నారు. సీఎం చంద్రబాబు స్టేట్స్ మెన్ అని ప్రపంచమంతా కీర్తిస్తుందని.. కేసీఆర్‌కి నచ్చితే ఎంత?, నచ్చకపోతే ఎంత? అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో ఏపీలో రామరాజ్యం ఆరంభమైందని, అభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరని మంత్రి ఆనం స్పష్టం చేశారు. మంత్రి ఆనం ఈరోజు మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్‌పై మండిపడ్డారు.

'కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు చేయడం బాధేసింది. సీఎం చంద్రబాబు స్టేట్స్ మెన్ అని ప్రపంచమంతా కీర్తిస్తుంది. కేసీఆర్‌కి నచ్చితే ఎంత?, నచ్చకుంటే ఎంత?. వైఎస్ జగన్ ప్రభుత్వం కృష్ణపట్నం పోర్టుని తిరుపతి జిల్లాలో కలపాలని చూసింది. కూటమి ప్రభుత్వం కృష్ణపట్నం పోర్టుతో పాటు వెంకటగిరిలో మూడు మండలాలని, గూడూరుని నెల్లూరు జిల్లాలో ఉంచింది. జిల్లాకి పూర్వ వైభవం తెచ్చాం. దుర్మార్గమైన పనులుతో, నిస్సిగ్గుగా కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రతిపక్షం ఉండటం దురదృష్టకరం' అని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి అన్నారు.

'నాలుగున్నర దశాబ్దాలుగా ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగుతున్నాము. 2025లో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించింది. ఈ ప్రభుత్వంలో నేను భాగస్వామిగా ఉండటం ఆనందాన్ని ఇచ్చింది. నిన్న ఏడాది చివరి రోజు ఆనందంగా గడిచిపోయింది. చివరి రోజు కూడా మెరుగైన సేవలు అందించాము. కొందరు నేతలు, అధినాయకులు సోషల్ మీడియాని అడ్డుపెట్టుకుని.. ప్రభుత్వంపై బురద జల్లాలని చూశారు. కూటమి ప్రభుత్వం రాకతో ఏపీలో రామరాజ్యం ఆరంభమైంది. అభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరు. కొత్త సంవత్సరంలో కూడా ప్రజలకు మెరుగైన పాలన అందుతుంది' అని మంత్రి ఆనం స్పష్టం చేశారు.

### ఇకపై 'వార్డు సచివాలయం' కాదు
# 'స్వర్ణ వార్డు'

అమరావతిః ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపాలిటీలు, పట్టణాలు మరియు నగరాల్లోని వార్డు సచివాలయాల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై వీటిని 'వార్డు సచివాలయం' అని కాకుండా 'స్వర్ణ వార్డు'గా పిలవాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఈ మేరకు వార్డు సచివాలయాల పేరును స్వర్ణ వార్డులుగా మార్చే ప్రతిపాదనకు కేబినెట్ ఇప్పటికే ఆమోదం తెలిపింది. ఈ మార్పు ద్వారా ప్రజలకు మరింత నాణ్యమైన, మెరుగైన సేవలను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నారు.

ఈ పేరు మార్పుకు సంబంధించి ప్రభుత్వం తాజాగా అధికారికంగా గెజిట్‌ను కూడా విడుదల చేసింది. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్ దీనికి సంబంధించిన ఉత్తర్వులను జారీ చేశారు. ఈ తాజా మార్పుతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పట్టణ ప్రాంతాల్లోని సచివాలయాల బోర్డులు, అధికారిక రికార్డుల్లో ఇకపై 'స్వర్ణ వార్డు' అనే పేరు అమల్లోకి రానుంది. పాలనలో సంస్కరణలు తీసుకువస్తూ, ప్రజలకు చేరువయ్యే క్రమంలో ప్రభుత్వం ఈ కీలక అడుగు వేసింది.

# ఆర్యవైశ్యులకు అండగా కూటమి ప్రభుత్వం

- ప్రకాశం జిల్లా పొదిలిలో వ్యాపారి అవినాష్‌తో ఎస్సై అనుచిత ప్రవర్తన బాధాకరం
- బాధితుడు అవినాష్‌ను ఫోన్‌లో పరామర్శించిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్
- ఎలాంటి కష్టమొచ్చినా తనను సంప్రదించాలని అవినాష్‌కు ధైర్యం చెప్పిన మంత్రి టీజీ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆర్యవైశ్యులకు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. ప్రకాశం జిల్లా పొదిలిలో ఆర్యవైశ్యుడు యాదాల అవినాష్‌ను స్థానిక ఎస్సై కొట్టిన నేపథ్యంలో మంత్రి టీజీ భరత్ ..అవినాష్‌తో ఫోన్లో మాట్లాడి పరామర్శించారు. ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకొని ధైర్యం చెప్పారు. ఎస్సైపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఎలాంటి కష్టమొచ్చినా వెంటనే తనను సంప్రదించాలని బాదితుడు అవినాష్‌కు మంత్రి టీజీ చెప్పారు. ఇలాంటి సంఘటన జరగడం ఎంతో బాధాకరమని మంత్రి టీజీ ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఇలాంటి వాటిని సహించదన్నారు. ఆర్యవైశ్యులకు ఇబ్బందులు లేకుండా తమ ప్రభుత్వం చూసుకుంటుందన్నారు. వ్యాపారులకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఆర్యవైశ్యులకు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తమ ప్రభుత్వం పెనుగొండను వాసవి పెనుగొండగా పేరు మార్చినట్లు మంత్రి టీజీ భరత్ గుర్తు చేశారు.

# ఏపీలోనూ రఫ్ఫాడించిన మందుబాబులు

- డిసెంబర్ చివరి 3 రోజుల్లో రికార్డు స్థాయిలో అమ్మకాలు
- న్యూ ఇయర్ జోష్ లో .రూ.543 కోట్ల లిక్కర్ అమ్మకాలు

అమరావతిః నూతన సంవత్సర వేడుకలతో ఏపీలో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. 2025 డిసెంబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.2,767 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరగగా గత ఏడాదితో పోలిస్తే సుమారు 8 శాతం వృద్ధి నమోదైంది. ప్రత్యేకంగా డిసెంబర్ చివరి మూడు రోజుల్లోనే ను స్పష్టంగా చూపిస్తోంది.

తెలంగాణలో గత ఏడాది అంటే 2025 లాస్ట్ 3 రోజుల్లో రూ.980 కోట్ల మద్యం తాగేశారు. ఇక ఏపీలో సేల్స్ ఎలా ఉన్నాయో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. ఆంధ్రాలో 2025 డిసెంబర్ నెలలో మద్యం అమ్మకాలు ఓ రేంజ్‌లో పెరిగాయి. అధికారిక లెక్కల ప్రకారం డిసెంబర్ 1 నుంచి 31 వరకు మొత్తం మద్యం అమ్మకాలు సుమారు రూ. 2,767 కోట్లుగా నమోదయ్యాయి. గత ఏడాది డిసెంబర్ 2024లో ఇవి రూ. 2,568 కోట్లు ఉండగా, ఈసారి సుమారు 8 శాతం గ్రోత్ నమోదైంది.

ప్రత్యేకంగా డిసెంబర్ 29, 30, 31 తేదీల్లో అమ్మకాలు భారీగా జరిగాయి. ఈ మూడు రోజుల్లో మాత్రమే సుమారు రూ. 543 కోట్లు విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. అదే కాలంలో 2024లో అమ్మకాలు రూ. 336 కోట్లు మాత్రమే ఉండటం గమనార్హం.

న్యూ ఇయర్ జోషే ఎక్కువ

మద్యం అమ్మకాలు ఇంతలా పెరగటానికి నూతన సంవత్సర వేడుకలు, సెలవులు ప్రధాన కారణంగా భావిస్తున్నారు. కేవలం ఒక నెలలో రూ. 2,767 కోట్ల మందు తాగారంటే నిజంగా ఆశ్చర్యమే. అందులో లాస్ట్ మూడు రోజుల్లోనే 543 కోట్ల రూపాయల లిక్కర్ సేల్ అయ్యిందంటే ఏపీలో న్యూ ఇయర్ జోష్ ఎలా ఉందో అర్థం



చేసుకోవచ్చు

జిల్లాల వారీగా చూస్తే..

మద్యం అమ్మకాలను జిల్లాల వారీగా చూస్తే విశాఖపట్నం జిల్లా డిసెంబర్ నెలలో అత్యధికంగా సుమారు రూ. 178.6 కోట్లు అమ్మకాలతో అగ్రస్థానంలో నిలిచింది. తర్వాత తిరుపతి జిల్లా సుమారు రూ. 169.4 కోట్లు, ఎన్‌టీఆర్ జిల్లా సుమారు రూ. 155.4 కోట్లు అమ్మకాలతో ముందంజలో ఉన్నాయి. మరోవైపు అల్లూరి సీతారామరాజు జిల్లా సుమారు రూ. 30.7 కోట్లతో చివరి స్థానంలో ఉంది. ఇక పార్వతీపురం మన్యం జిల్లా సుమారు రూ. 35.4 కోట్లు, శ్రీ సత్యసాయి జిల్లా సుమారు రూ. 65 కోట్లు మాత్రమే అమ్మకాలతో తక్కువ స్థాయిలో నిలిచాయి.

## ఎస్బీఐ బ్యాంక్ దోపిడీ కేసు ఛేదన.. అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్.. రూ.5.50 కోట్ల విలువైన బంగారం స్వాధీనం



సత్యసాయి జిల్లా : శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం మండలం తూముకుంట పారిశ్రామిక వాడలో గత ఏడాది జూలై 27న జరిగిన ఎస్బిఐ బ్యాంక్ దోపిడీ కేసును రూరల్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో కీలకమైన అంతర్రాష్ట్ర దోపిడీ దొంగను అరెస్ట్ చేసి, భారీగా బంగారు నగలు సహా వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడించారు. పోలీసులు వివరాల ప్రకారం.. గత సంవత్సరం జూలై 27న తూముకుంట వద్ద ఉన్న ఎస్బిఐ బ్యాంక్‌లోని లాకర్లను గ్యాస్ కట్టర్‌తో తెరిచి సుమారు 11 కేజీల బంగారు నగలను అంతర్రాష్ట్ర దొంగలు దోచుకెళ్లారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు విస్తృత దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో భాగంగా గత సంవత్సరం ఆగస్టులో హర్యానా రాష్ట్రానికి చెందిన అనిల్ పన్వర్ అనే దోపిడీ దొంగను పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి సుమారు రూ.3.50 కోట్ల విలువ చేసే బంగారు నగలు, ఒక కారు, ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. దోపిడీకి గురైన మిగతా బంగారం కోసం మూడు ప్రత్యేక బృందాలతో పోలీసులు లోతైన దర్యాప్తు కొనసాగించారు. తాజాగా రాజస్థాన్‌కు చెందిన ఇష్ రార్ ఖాన్ అనే మరో అంతర్రాష్ట్ర దొంగను పీటీ వారెంట్ ద్వారా అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి రూ.5.50 కోట్ల విలువ చేసే బంగారు నగలు, ఒక కారు, ఒక బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ దొంగలు వ్యసనాలకు బానిసలై సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దేశంలోని అనేక ప్రాంతాల్లో బ్యాంక్ దోపిడీలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. తూముకుంట బ్యాంక్ దోపిడీ అనంతరం కూడా పలు చోట్ల వీరు దొంగతనాలకు పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. ఈ ఇద్దరు దోపిడీ దొంగలపై దేశంలోని వివిధ రాష్ట్రాల్లో మొత్తం 14 దోపిడీ కేసులు నమోదైనట్లు ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడించారు. ఇంకా రికవరీ కావాల్సిన కొంత బంగారు నగల కోసం దర్యాప్తు కొనసాగుతోందని ఆయన తెలిపారు.

# బిజినెస్ క్లాస్ బెట్టింగ్ ప్రయాణాలు

- కాకినాడ ఎంపీ చుట్టూ బిగుస్తున్న మాఫియా ఉచ్చు!
- బుకీలతో దోస్తీ.. బాధితుల కన్నీరు..!
- టీ-టైమ్ సామ్రాజ్యంలో చీకటి లావాదేవీల కలకలం!

హైదరాబాద్, ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : చట్టసభల్లో ప్రజా సమస్యలపై గళమెత్తాల్సిన ఒక బాధ్యతాయుతమైన ఎంపీ, అంతర్జాతీయ క్రికెట్ బెట్టింగ్ మాఫియాతో కలిసి విమానాల్లో విహరిస్తూ దొరికిపోవడం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, అంతర్జాతీయ బుకీ సచిన్ దిలీప్ దయాల్ మధ్య ఉన్న అపవిత్ర బంధం కేవలం పరిచయం మాత్రమేనా? లేక వందల కోట్ల బెట్టింగ్ నెట్‌వర్క్‌కు ఎంపీ గారే రక్షణ కవచమా? 23 కోట్ల బాధితుల ఫిర్యాదులు, అర్ధరాత్రి వేళ బుకీలతో సాగిన కాల్ డేటా రికార్డులు ఇప్పుడు ఈ యువ ఎంపీ రాజకీయ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి.

ముఖ్య అంశాలు : వైరల్ సాక్ష్యం : బుకీ సచిన్ దిలీప్ దయాల్‌తో కలిసి విమానం బిజినెస్ క్లాస్‌లో ఎంపీ ఉదయ్ విందులు చేస్తున్న ఫోటోలు ఇప్పుడు దర్యాప్తు సంస్థల చేతిలో కీలక ఆధారాలుగా మారాయి.

23 కోట్ల స్కామ్ : రాచకొండ పోలీసుల ఎఫ్.ఐ.ఆర్. ప్రకారం.. బెట్టింగ్‌లో సర్వస్వం కోల్పోయిన బాధితులను మా వెనుక ఎంపీ ఉన్నాడు అంటూ నిందితులు బెదిరించడం సంచలనం సృష్టిస్తోంది.

కాల్ డేటా సెన్సేషన్ : ఐపీఎల్ సీజన్లలో ఎంపీ ఫోన్ నుంచి దుబాయ్, ముంబై బుకీలకు వెళ్లిన కాల్స్, వాట్సాప్ చాట్‌లు హవాలా లింకులను బలపరుస్తున్నాయి..

ఆ విమాన ప్రయాణం ఎక్కడికి? - వైరల్ ఫోటో వెనుక కథ!



సాధారణంగా వ్యాపారవేత్తలు లేదా సెలబ్రిటీలతో కనిపించే ఎంపీ ఉదయ్, ఈసారి అంతర్జాతీయ బెట్టింగ్ డాన్‌లతో విమానాల్లో కనిపించడం ప్రకంపనలు సృష్టిస్తోంది. సచిన్ దిలీప్ దయాల్ అనే బుకీతో ఆయనకున్న సన్నిహిత సంబంధం ఏమిటి? వీరిద్దరూ కలిసి దుబాయ్‌లో ఏయే డీల్స్ కుదుర్చుకున్నారు? కేవలం స్నేహం పేరుతో ఒక ప్రజాప్రతినిధి నేరగాళ్లకు అండగా ఉండటంపై ప్రజలు మండిపడుతున్నారు.

కాల్ డేటాలో హవాలా గుట్టు.. అర్ధరాత్రి ఆ సంభాషణలెవరితో?

దర్యాప్తు సంస్థలు సేకరించిన సిడిఆర్ (కాల్ డేటా రికార్డ్స్) ప్రకారం, క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతున్న సమయాల్లో ఎంపీ ఫోన్ అత్యంత క్రియాశీలంగా ఉన్నట్లు గుర్తించారు.

- నిందితుల ఫోన్ బుక్స్‌లో ఎంపీ నంబర్ ఉండటం.
- విదేశీ నంబర్ల నుంచి ఎన్‌క్రిప్టెడ్ యాప్స్ ద్వారా సమాచారం మార్పిడి జరగడం.

ఇవన్నీ టీ-టైమ్ బిజినెస్ లావాదేవీలా? లేక బెట్టింగ్ కలెక్షన్లా? అన్న కోణంలో ఈడీ దృష్టి సారించే అవకాశం ఉంది.

బాధితుల ఆవేదన.. ఎంపీ పవర్ చూపి బెదిరింపులు!

రాచకొండ కమిషనరేట్ పరిధిలో నమోదైన కేసుల్లో బాధితులు సంచలన విషయాలు వెల్లడించారు. మేము మా డబ్బులు తిరిగి అడిగితే, ఎంపీ ఉదయ్ గారి పేరు చెప్పి మమ్మల్ని భయపెట్టారు. పోలీసులు కూడా ఆయన భయంతో వెనకడుగు వేశారు అని బాధితులు వాపోతున్నారు. ఒక ప్రజాప్రతినిధి నేరగాళ్లకు షీల్డ్‌లా మారడం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని విశ్లేషకులు భావిస్తున్నారు.

రాజకీయంగా పెను దుమారం.. ఏపీలో హాట్ టాపిక్! జనసేన పార్టీ నుంచి గెలిచిన ఉదయ్ శ్రీనివాస్ వ్యవహారం ఇప్పుడు కూటమి ప్రభుత్వానికి కూడా తలపోటుగా మారింది. సోషల్ మీడియాలో జరుగుతున్న ఈ చర్చపై అటు పార్టీ శ్రేణులు, ఇటు విపక్షాలు తీవ్రంగా స్పందిస్తున్నాయి. నేరగాళ్లతో దోస్తీ కట్టి, యువతను బెట్టింగ్ ఊబిలోకి నెడుతున్న ఎంపీపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

ఈ కేసు కేవలం ఫోటోలకో, కాల్ డేటాకో పరిమితం కాలేదు. ఇది ఒక భారీ వ్యవస్థీకృత నేరంగా కనిపిస్తోంది. నిజం నిప్పులాంటిది.. మరి ఎంపీ ఉదయ్ ఈ ఆరోపణల నుంచి ఎలా బయటపడతారో, లేక చట్టం తన పని తాను చేసుకుపోతుందో వేచి చూడాలి.

# రికార్డు స్థాయిలో లడ్డూల విక్రయం

- గత ఏడాదితో పోల్చితే 10 శాతం అధికం
- లడ్డూల రుచి, నాణ్యతపై భక్తుల్లో సంతృప్తి




తిరుమల: డిసెంబర్ 27న అత్యధికంగా 5.13 లక్షల లడ్డూల విక్రయం

తిరుమల, 2026 జనవరి 01: 2025 సంవత్సరంలో శ్రీవారి లడ్డూ ప్రసాదాలు రికార్డు స్థాయిలో విక్రయించబడ్డాయి. 2024వ సంవత్సరంతో పోల్చితే 10 శాతం అధికంగా లడ్డూలను భక్తులకు విక్రయించడం జరిగింది. గత ఏడాది 12.15 కోట్ల లడ్డూలను విక్రయించగా ఈ ఏడాది 13.52 కోట్ల లడ్డూలను టీటీడీ భక్తులకు విక్రయించింది. అంటే గత ఏడాదితో పోల్చితే 1.37 కోట్ల లడ్డూలను ఈ ఏడాది అదనంగా భక్తులకు విక్రయించడం జరిగింది. గత దశాబ్దకాలంలో ఎన్నడూ లేనివిధంగా 2025 డిసెంబర్ 27వ తేదిన అత్యధికంగా 5.13 లక్షల లడ్డూలను భక్తులు కొనుగోలు చేశారు. గత పదేళ్లలో ఇదే అత్యధిక విక్రయం. టీటీడీ గత సంవత్సరం గా ప్రతిరోజూ 4 లక్షల వరకూ లడ్డూలను తయారు చేస్తోంది. ముఖ్యమైన రోజుల్లో 8 లక్షల నుండి 10 లక్షల లడ్డూల వరకు భక్తలకు అందుబాటులో ఉంచుతోంది. 700 మంది శ్రీవైష్ణవ బ్రహ్మణులు శ్రీవారి పోటులో రెండు షిఫ్టుల్లో 24 గంటలు శ్రమిస్తూ నియమ, నిష్టలతో స్వామివారి లడ్డూ ప్రసాదాలను తయారు చేస్తారు. ఇటీవల కాలంలో లడ్డూల నాణ్యత, రుచి పెరగడంపై భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# నాటి జగన్ పాపాలే వెంటాడుతున్నాయి

- ట్రూ అప్ పేరుతో వైసీపీ రూ.32,166 కోట్ల భారం
- విద్యుత్ కొనుగోళ్ల నియంత్రణతో భారం తగ్గిస్తున్నాం
- చంద్రబాబు అనుభవం, దూరదృష్టితోనే తొలిసారి ట్రూ డౌన్
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అమరావతి: జగన్ నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం చేసిన పాపాలు గత ఐదేళ్లుగా విద్యుత్ శాఖను, రాష్ట్ర ప్రజలను వెంటాడుతున్నాయని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. దీనికి సంబంధించి మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకోకుండా... కమీషన్లకు కక్కుర్తి పడిన అప్పటి వైసీపీ ప్రభుత్వ పెద్దలు అడ్డగోలు విద్యుత్ కొనుగోళ్లు చేశారని పేర్కొన్నారు. ట్రూ అప్ పేరుతో రూ.32,166 కోట్లు భారాన్ని ప్రజలపై మోపారని ఆయన స్పష్టం చేశారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో జరిగిన విద్యుత్ విధ్వంస భారాలను ప్రజలు నేటికీ భరిస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలనా అనుభవం, దూరద ృష్టితో ప్రజలపై భారం పడకుండా అనేక సంస్కరణలు తీసుకొచ్చారని మంత్రి గొట్టిపాటి తెలిపారు. 2019 వరకు మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఉన్న ఏపీని, వైసీపీ పాలనలో అంధకారంలోకి నెట్టేశారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే, ప్రజలకు మేలు జరిగేలా కీలక నిర?యాలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రైవేటు వ్యక్తుల నుంచి అధిక ధరలకు విద్యుత్ కొనుగోళ్లను కూటమి ప్రభుత్వం తగ్గించిందని తెలిపారు. దీంతో పాటు ఇంధన శాఖ పరిధిలో ఉన్న వివిధ ప్రాజెక్టుల ద్వారా విద్యుత్ ఉత్పత్తిని పూర్తి స్థాయిలో పెంచి విద్యుత్ వ్యవస్థ గాడిలో పెట్టినట్లు స్పష్టం చేశారు. విద్యుత్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను సమన్వయం చేసుకుని ప్రజలపై విద్యుత్ చార్జీల భారం తగ్గించే దిశగా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. సౌర, పవన, బ్యాటరీ స్టోరేజ్, పంప్డ్ స్టోరేజ్ వంటి వినూత్న పద్ధతులతో విద్యుత్ ఉత్పత్తిని పెంచడమే కాకుండా., బయట కొనుగోళ్లను నియంత్రించినట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. ౨26 ఏళ్లలో తొలిసారి ట్రూ డౌన్... 1999లో ఏపీఈఆర్‌సీ ఏర్పాటైన నాటి నుంచి తొలిసారిగా ట్రూ డౌన్ అమలు చేసిన ప్రభుత్వంగా కూటమి సర్కార్ చరిత్ర స ృష్టించిందని మంత్రి గొట్టిపాటి రవి



కుమార్ అన్నారు. వైసీపీ ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో రూ.32,166 కోట్ల మేర విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచిందని పేర్కొన్నారు. తాజాగా అదనపు ట్రూ అప్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా కూటమి ప్రభుత్వం స్వయంగా భరించేందుకు సిద్ధమైందని తెలిపారు. విద్యుత్ కొనుగోలు చార్జీలు తగ్గించే దిశగా కసరత్తు చేస్తూ, భవిష్యత్తులో మరింతగా విద్యుత్ చార్జీలు తగ్గించేలా స్పష్టమైన ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తూ, అదనపు భారం లేకుండా చార్జీలు తగ్గించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేనని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో భూ సంస్కరణలకు శ్రీకారం

- పరిష్కార దిశగా 22ఎ భూ సమస్య
- భూ రిజిస్ట్రేషన్ సంక్షోభానికి ఉపశమనం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ఎన్నేళ్లుగా భూయజమానులు, రైతులను వేధిస్తున్న 22ఎ భూముల సమస్యకు కూటమి ప్రభుత్వం కీలక పరిష్కారం చూపింది. ప్రభుత్వాలు మారినా పరిష్కారం కాని ఈ సమస్యను ప్రజల బాధగా గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ సాహసోపేతమైన నిర?యం తీసుకుంది. 22ఎ నిషేధిత జాబితాలో ఉన్న ఐదు రకాల భూములను తొలగిస్తూ రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కొత్త సంవత్సరంలో తొలి ఫైలుపై సంతకం చేశారు. ఈ నిర?యంతో వేలాది మంది భూయజమానులు, రైతులు దీరకాలంగా ఎదుర్కొంటున్న రిజిస్ట్రేషన్ సమస్యలకు ఉపశమనం లభించనుంది. మాజీ, ప్రస్తుత సైనిక ఉద్యోగులు, స్వాతంత్ర్య సమరయోధులు, రాజకీయ బాధితులకు కేటాయించిన భూములు, 18-06-1954కు ముందు అసైన్ చేసిన భూములు, ప్రైవేట్ పట్టా భూములను 22ఎ జాబితా నుంచి తొలగించినట్లు మంత్రి వెల్లడించారు. గతంలో కొంత భాగం మాత్రమే వివాదంలో ఉన్నప్పటికీ మొత్తం సర్వే నంబర్‌ను నిషేధిత జాబితాలో చేర్చడంతో భూయజమానులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు ఆ భూమిని సబ్‌డివిజన్ చేసి అవసరమైన భాగాన్నే నిషేధిత జాబితాలో ఉంచామని తెలిపారు. అదేవిధంగా, షరతులగల పట్టా భూములు, సర్వీస్ ఇనాం భూములు, రీ సర్వే సమయంలో మళ్లీ 22ఎలో చేర్చిన చుక్కల భూములు, ఇప్పటివరకు తొలగించని చుక్కల భూములపై గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశం నిర్వహించి త్వరలో నిర?యం తీసుకుంటామని చెప్పారు. ఫ్రీ హోల్డ్ భూములపై కూడా ఇప్పటికే చర్చలు జరిగాయని, రెండు నెలల్లో తుది నిర?యం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఐదు రకాల భూములకు సంబంధించి ఎనిమిది రకాల రెవెన్యూ పత్రాల్లో ఏ ఒక్కటి ఉన్నా సరిపోతుందని, భూయజమానులను అధిక పత్రాల పేరుతో తిప్పుకోవద్దని అధికారులను మంత్రి ఆదేశించారు. నకిలీ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను రద్దు చేసే అధికారాన్ని కలెక్టర్లకు ఇస్తున్నట్లు ప్రకటించారు. డబుల్ రిజిస్ట్రేషన్లపై ఎలాంటి ఉపేక్ష ఉండదని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ అక్రమాలపై ఇప్పటికే విచారణ కొనసాగుతోందని, ఈ ఏడాది భూ అక్రమార్కులు తప్పకుండా ఫలితం అనుభవిస్తారని అన్నారు. అందుకే ఈ ఏడాదిని 'భూ నామ సంవత్సరం'గా ప్రభుత్వం భావిస్తోందని స్పష్టం చేశారు. రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు అనుకూలంగా మార్చేందుకు మరిన్ని సంస్కరణలు తీసుకొస్తామని, ఏఐ, బ్లాక్‌చెయిన్ టెక్నాలజీతో భూ వివాదాలను జీరో స్థాయికి తీసుకెళ్లే దిశగా పాలన కొనసాగిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

## కూటమి పాలనతో రామరాజ్యం ఆరంభం..

- ఎవరూ అడ్డుకోలేరు
- ప్రతి జిల్లాకు పూర్వ వైభవం
- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్రంలో రామరాజ్యం ఆరంభమైందని, దీనిని ఎవరూ అడ్డుకోలేరని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ చేస్తున్న విమర్శలు బాధాకరమని అన్నారు. చంద్రబాబు నాయుడు స్టేట్స్‌మెన్‌గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారని, ఆయనపై విమర్శలు చేయడం ద్వారా ఏమి సాధిస్తారని మంత్రి ప్రశ్నించారు.దుర్మార్గమైన పనులతో, నిస్సిగ్గుగా ప్రభుత్వంపై బురదజల్లే ప్రతిపక్షం ఉండటం దురద ృష్టకరమని మండిపడ్డారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నామని, 2025లో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించిందని చెప్పారు. ఈ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండటం తనకు గర్వకారణమన్నారు.కొత్త సంవత్సర ఆరంభంలోనూ ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. అమ్మ ఒడి పథకం ద్వారా రూ.10,090 కోట్లు, స్త్రీశక్తి పథకం కింద మహిళల ఉచిత బస్సు ప్రయాణాలకు వెయ్యి కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,310 కోట్లు జమ చేశామని చెప్పారు. దీపం%--%2 ద్వారా రెండు కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించి రూ.2,684 కోట్లు వెచ్చించామన్నారు. ఎన్‌టీఆర్ భరోసా పింఛన్లకు గత ఏడాది రూ.33 వేల కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం రద్దు చేసిన అన్నా క్యాంటీన్ల ద్వారా నాలుగు కోట్ల మందికి భోజనం అందించామని, త్వరలో గ్రామాల్లోనూ క్యాంటీన్లు ప్రారంభిస్తామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై చట్టబద్ధంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. మెగా డీఎస్సీ ద్వారా ఒకే రోజున 15,941 ఉద్యోగాలు, పోలీస్ శాఖలో 5,747 పోస్టుల భర్తీ జరిగిందన్నారు. పారిశ్రామిక రంగంలో 23 కొత్త విధానాలు తీసుకొచ్చామని, విశాఖలో జరిగిన సమ్మిట్ ద్వారా రూ.13.21 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఆలయాల పునరుద్ధరణకు రూ.590 కోట్లతో 492 పురాతన దేవాలయాల్లో పనులు సాగుతున్నాయని చెప్పారు. ఇళ్లులేని పేదల కోసం భూముల మంజూరుపై రేపటి నుంచి గ్రీవెన్స్ స్వీకరిస్తామని వెల్లడించారు.కూటమి ప్రభుత్వం ప్రతి జిల్లాకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా పనిచేస్తోందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

## తొలిసారిగా పారా మెడికల్ విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలు!

- ఫెయిల్ విద్యార్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ
- ఫిబ్రవరి 2, 3, 4 తేదీల్లో పరీక్షలు



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో మేజర్ న్యూస్ జనవరి 01 : పారా మెడికల్ కోర్సుల్లో చదివే విద్యార్థులకు తొలిసారిగా సప్లిమెంటరీ పరీక్షలను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించబోతుంది. రెండేళ్ల వ్యవధి కలిగిన పారా మెడికల్ కోర్సు (డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నిషియన్, ఈసీజీ టెక్నిషియన్, కార్డియాలజీ తదితర)ల్లో ప్రవేశాలు పొందిన వారు పరీక్షల్లో అనుత్తీరు లైతే వార్షిక పరీక్షల సమయంలో జరిపే సప్లిమెంటరీ పరీక్షలను రాసే వారు. ఈ విధానంలో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఏడాదివరకు వేచి ఉండడంతో పాటు ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోలేకపోతున్నారు. మంత్రి సత్యకుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు విద్యార్థులు నష్టపోకుండా ఉండేలా 2025-26 విద్యా సంవత్సరం నుంచి సప్లిమెంటరీ పరీక్షలు జరపాలని అధికారులు నిర?యించారు. ఈ మేరకు తాజాగా జారీచేసిన సప్లిమెంటరీ నోటిఫికేషన్ ప్రకారం అనుత్తీరు?లైన విద్యార్థుల (ఫెయిల్ )నుంచి ఈ నెల 5వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. సుమారు 5వేల మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాసే అవకాశం ఉంది. సప్లిమెంటరీ పరీక్షలను ఫిబ్రవరి 2, 3, 4 తేదీల్లో సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహిస్తామని 'ఏలైడ్ అండ్ హెల్త్ కేర్ ప్రొఫెషన్స్ కౌన్సెల్ (పారా మెడికల్) కార్యదర్శి ఓ ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్ పరీక్షల్లో జాప్యానికి కూడా స్వస్తి పారా మెడికల్ కోర్సులు 16 వరకు ఉన్నాయి. ఇంటర్ బైపీసీ/ ఎంపీసీ అర్హతతో ప్రతి ఏడాది సుమారు 20వేల మంది విద్యార్థులు వీటిల్లో ప్రవేశాలు పొందుతున్నారు. 2024 వరకు జులైలో జరగాల్సిన వార్షిక పరీక్షలు తీవ్ర జాప్యంతో అక్టోబరు నుంచి జనవరి మధ్య జరిగేవి. ఈ విధానానికి కూడా వైద్య ఆరోగ్య శాఖ స్వస్తి పలికింది. వెగ్యులర్ పరీక్షలను కిందటేడాది జులైలోనే నిర్వహించింది ఫలితాలు అక్టోబరులో వెలువడ్డాయి. దీనికి అనుగుణంగానే సప్లిమెంటరీ పరీక్షల నోటిఫికేషను తాజాగా విడుదల చేశారు. విద్యార్థులకు కష్టాలు తప్పాయి.




### శ్రీశైలంలో శాశ్వత పద్ధతిలో

# వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటు

**బోర్డు సభ్యులకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ హామీ**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీశైలంలో శాశ్విత పద్ధతిలో వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని స్వఛ్ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ శ్రీశైలం ట్రస్ట్ పాలక మండలి సభ్యులకు హామీ ఇచ్చారు. అమరావతిలోని స్వఛ్ ఆంధ్ర కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యులు ఏవి రమణ, బోడేపూడి వెంకట సుబ్బారావు, శంకరశెట్టి పిచ్చయ్యలు పట్టాభిరామ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. దేవస్థానం చిత్ర పటం, ప్రసాదం అందజేశారు. శ్రీశైలంలో పారిశుధ్యం, వేస్ట్ మేనేజ్ మెంట్, ప్లాస్టిక్ వినియోగం, పర్యావరణ పరిరక్షణ... తదితర అంశాలపై వారు పట్టాభిరామ్ తో సుదీర్ఘంగా చర్చించారు.

ప్లాస్టింగ్ వినియోగాన్ని నిషేదిస్తాం : ఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ, శ్రీశైలంలో స్వఛతేను కాపాడతామని, ప్లాస్టింగ్ వినియోగాన్ని నిషేదిస్తామని హామీ ఇచ్చారు. ప్లాస్టిక్ రహిత శ్రీశైలంగా తీర్చిదిద్దుతామని, బయోడిగ్రేడబుల్ మంచినీటి సీసాలను అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే, శ్రీశైలంకు ప్రతి రోజు వేలాది మంది భక్తులు వస్తూ ఉండడం వల్ల చెత్త ఎక్కువగా చేరుతుందని, పారిశుధ్య పరిరక్షణకు అన్ని చర్యలు చేపడతామన్నారు. వేస్ట్ మేనేజ్ మెంట్ ద్వారా శ్రీశైలం దేవస్థానానికి సంపద సృష్టించే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళతామని చెప్పారు. శాశ్విత చెత్త నిర్వహణ ప్లాంట్ ద్వారా తడిచెత్త, పొడి చెత్త వేరు చేసి, శాస్త్రీయ పద్ధతిలో క్షేత్రంలో మొక్కల పెంపకానికి అవసరమైన సేంద్రీయ ఎరువుల తయారీ, పొడి చెత్త రీసైక్లింగ్ ద్వారా దేవాలయానికి ఆదాయం వచ్చే మార్గాలను ఏర్పాటు చేస్తామని వివరించారు. శ్రీశైలంని ఓ మోడల్ పుణ్యక్షేత్రంగా రూపొందిస్తామని చెప్పారు. త్వరలోనే తాను, తమ స్వఛ్ ఆంధ్ర కార్పొకేషన్ అధికార బృందంతో కలిసి శ్రీశైలం వెళతానన్నారు. దేవస్థానాన్ని సందర్శించి, అక్కడ పరిస్థితులను పరిశీలించి, అధికారులతో కూడా చర్చించి స్వఛ్ శ్రీశైలం బాధ్యత తీసుకుంటానని పట్టాభి రామ్ చెప్పారు.

# రేషన్ దుకాణాల్లో గోధుమ పిండి

- సీఎం ఉన్నత స్థాయి సమావేశం తరువాత నిర్ణయం
- ప్రారంభించిన పౌరసరఫరాల శాఖ ఎండీ ఢిల్లీరావు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రేషన్ దుకాణాల ద్వారా గురువారం నుంచి ప్రజలకు గోధుమపిండిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందజేయనుంది. ఈ మేరకు ఈ పంపిణీ కార్యక్రమాన్ని పౌరసరఫరాలశాఖ ఎండీ ఢిల్లీ రావు, కలెక్టర్ కలెక్టర్ లక్ష్మీ శా, జాయింట్ కలెక్టర్ ఇలాక్కియా ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు ఢిల్లీ రావు. నేటి నుంచి రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అదనంగా నిత్యావసర వస్తువులు అందజేస్తున్నామని తెలిపారు. బియ్యం, పంచదారతో పాటు, గోధుమపిండి, జొన్నలు కూడా ఇస్తున్నామని వెల్లడించారు. ఇటీవల సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించినప్పుడు ప్రజలకు నాణ్యమైన గోధుంపిండి తక్కువ ధరకు ఇవ్వాలని సూచించారని ప్రస్తావించారు. తమ ఉన్నతాధికారులు ఎఫ్‌సీఐతో కో ఆర్డినేట్ చేసుకుని 1850 టన్నుల గోధుమపిండి ప్రతి నెలా వచ్చేలా మాట్లాడారని తెలిపారు. మంచి ప్యాకింగ్‌తో చక్కీ గోధుమపిండిని ప్రజలకు కిలో రూ. 20లకే అందజేస్తున్నామని వెల్లడించారు. ప్రతి శాంపిల్‌ను తమ క్వాలిటీ వింగ్ పరిశీలించిన తర్వాతే ప్యాకింగ్ చేయించారని చెప్పుకొచ్చారు. 17లక్షల కార్డు హోల్డర్స్‌కు ఇచ్చేందుకు ఇప్పుడు స్టాకు ఉందని తెలిపారు. జిల్లా కేంద్రాలతో పాటు, ఆ తర్వాత ఇతర ప్రాంతాల్లో కూడా ఈ గోధుమపండి అందజేస్తామని వివరించారు. ఇప్పుడు ఆరు జిల్లాల్లో అమలు చేస్తున్నామని, వచ్చే నెల మరో రెండు జిల్లాల్లో అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఢిల్లీ రావు సూచించారు.

హెల్తీ గోధుమపిండితో ఆరోగ్యం: కలెక్టర్ లక్ష్మీశా : రేషన్ షాపుల ద్వారా ప్రజలకు ఈరోజు నుంచి చక్కీ గోధుమపిండి పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశా తెలిపారు. పిల్లలు, వృద్ధులకు మంచి న్యూట్రిషన్ ఫుడ్‌గా ఇది బాగా ఉపయోగపడుతుందని వెల్లడించారు. హెల్తీ గోధుమపిండితో ఆరోగ్యం కూడా బాగుంటుందని కలెక్టర్ లక్ష్మీశా పేర్కొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- నూతన సాంకేతికతను ఉద్యోగులు అలవర్చుకుంటే మెరుగైన ఫలితాలు
- మారుతున్న కాలంతోపాటు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి
- కే. ఎస్. విశ్వనాథన్, సంచాలకులు సమాచార పౌర సంబంధాల శాఖ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి సమయం ఆదాతోపాటు సులభతరంగా పనిచేయడానికి ఆధునిక సాంకేతికతను ఉద్యోగులు ఉపయోగించుకోవడం వల్ల మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే. ఎస్. విశ్వనాథన్ తెలిపారు. పండిట్ నెహ్రూ బస్టేషన్ ప్రాంగణం ఎన్టీఆర్ పరిపాలనా భవనం రెండో అంతస్థులోని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనరేట్ లో గురువారం నూతన సంవత్సరం సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే. ఎస్. విశ్వనాథన్ ఉద్యోగులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంచాలకులు కే. విశ్వనాథన్ ఉద్యోగులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం మాట్లాడుతూ మారుతున్న కాలంతోపాటు ఉద్యోగులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలైన కృత్రిమ మేథ (ఏఐ), చాట్ జీపీటీ, గూగుల్ జెమినీ లాంటి వాటిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. దీనివల్ల సమయం ఆదాతోపాటు పనిని సులభతరంగా చేయొచ్చన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా గా ఈ శాఖలో చేరి స్వల్పకాలమే అయ్యిందని, గతంలో కంటే ఉద్యోగులు తమ పనితీరులో మెరుగైన ఫలితాలు కనపర్చారని కితాబిచ్చారు.

# తెలుగు భాష పరిరక్షణకు తెలుగు సాంస్కృతిక అకాడమీకృషి

- తెలుగు వర్చువల్ అకాడమీ భవనం ఏర్పాటు చేయాలని సీఎంకి లేఖ
- పాఠ్య పుస్తకాలు పైరసీపై కఠిన చర్యలు
- విజయవాడ పుస్తక ప్రదర్శన అకాడమీ స్టాల్‌లో అందుబాటులో ప్రసిద్ధ సంస్కృత గ్రంథాలు
- విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృతిక అకాడమీ అకాడమీ చైర్మన్ ఆర్‌డి విల్సన్ శరత్ చంద్ర



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి తెలుగు భాష పరిరక్షణే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ తెలుగు మరియు సంస్కృతిక అకాడమీ పనిచేస్తుందని అకాడమీ చైర్మన్ ఆర్ డి విల్సన్ ఏ శరత్ చంద్ర తెలిపారు. గురువారం మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ తెలుగు మరియు సంస్కృతిక అకాడమీ లో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో అకాడమీ చైర్మన్ ఆర్ డి విల్సన్ ఏ శరత్ చంద్ర మాట్లాడుతూ తెలుగు, సంస్కృత భాష పరిరక్షణ, అకాడమీ బోలోపేతంకు అనేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిలో భాగంగా ఇటీవల చెన్నై పర్యటనలో తమిళ భాష పరిరక్షణకు ఏర్పాటుచేసిన తమిళ వర్చువల్ అకాడమిని పరిశీలించటం జరిగిందని తెలిపారు. ఈ అకాడమీ ద్వారా ప్రపంచవ్యాప్తంగా 45 దేశాల్లో ఉన్న తమిళులకు, తమిళనాడుకు వివిధ దేశాల నుంచి రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారికి, కేంద్రీయ విద్యాలయాల్లో చదువుకున్న విద్యార్థులకు తమిళ భాషను నేర్పిస్తున్నారని వివరించారు. ఇదేవిధంగా రాష్ట్రంలోనూ తెలుగు వర్చువల్ అకాడమీ ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరుతూ లేఖ రాయడం జరిగిందన్నారు. తెలుగు వర్చువల్ అకాడమీ ఏర్పాటుకు అవసరమైన రూ.100 కోట్లు నిధులు అందించాలని కోరామని చెప్పారు. తెలుగు భాషను నేర్పించడానికి పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులను, భాష నిపుణులను గంటకు రూ 500 ల గౌరవ వేతనంతో నియమించుకోవాలని అకాడమీ బోర్డు సమావేశంలో నిర?యించడం జరిగిందని, వర్చువల్ అకాడమీ ద్వారా తెలుగు భాష నేర్పించటం మరింత ప్రయోజనంగా ఉంటుందన్నారు. అకాడమీ శాశ్వత భవనం నిర్మాణానికి రూ. 15 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని , రాజధాని ప్రాంతంలో అకాడమీకి రెండు ఎకరాలు స్థలం కేటాయించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కు లేఖలు అందించామన్నారు. అకాడమీని ఆర్థికంగా మరింతగా బలోపేతం చేయడానికి కార్యాచరణ రూపొందించడం జరిగిందని అన్ని యూనివర్సిటీల ప్రింటింగ్ వర్క్ అందించాలని , అకాడమీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు ఏపీపీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరమన్నారు. లెక్కలు ఫిజిక్స్, కామర్స్ , హిస్టరీ అసిస్టెంట్లు, తెలుగు , సంస్కృతం సర్వే అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్ పోస్టుల ఐదు, ఫోటో కంపోజర్ పోస్టులు ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్నామన్నారు. తిరుపతిలోని సాంస్కృతిక అకాడమీ బలోపేతం కోసం ఉద్యోగులు , సిబ్బందిని నియమించడంతోపాటు, అకాడమీకి స్థలం కేటాయించాలని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు కోరడం జరిగిందన్నారు. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో కొనసాగుతున్న అకాడమీ కేంద్రానికి అద్దె తొలగించాలని ఉపకులపతిని కోరడం జరిగిందన్నారు. విజయవాడలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో శుక్రవారం నుంచి జరిగే పుస్తక మహోత్సవంలో 231,232 స్టాల్స్ లో తెలుగు అకాడమీ పుస్తక విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. దీనిలో సంస్కృతానికి సంబంధించి పఠిత సంస్కృతం, సంస్కృత పంచ కావ్య కథలు, కృషి పరాసర వ్యాఖ్యానం, కోవలయనందం వ్యాఖ్యానం, సంస్కృత నాటక కథలు తదితర పుస్తకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. తెలుగు అకాడమీ ద్వారా గత 60 సంవత్సరాల్లోని రచయితల పుస్తకాలు ముద్రిస్తామని, విద్య, మనోవైజ్ఞానిక, సాహిత్య రంగాల సమాచారానికి సంబంధించి నెలవారీ మ్యాగజైన్ ను తీసుకురానున్నామని చెప్పారు. అకాడమీ పుస్తకాలు పైరసీ చేస్తే చర్యలు : రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ ఇంటర్మీడియట్ విద్యాసంస్థలు కచ్చితంగా తెలుగు అకాడమీ పాఠ్య పుస్తకాలు మాత్రమే వినియోగించాలన్నారు. తెలుగు అకాడమీ పుస్తకాలను పైరసీ చేసి, విద్యాసంస్థల పేరుతో ముద్రించి వినియోగించడం చట్టరీత్యా నేరం అన్నారు. దీనికి సంబంధించి 2010 లో అకాడమీ బుక్స్ ఇంటర్మీడియట్ కళాశాలలో వినియోగించక పోయిన, అకాడమీ పుస్తకాల కంటెంట్ ను పైరసీ చేసి వినియోగించిన కాపీ రైట్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. దీనిని క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలుపరచడానికి అకాడమీ ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటుచేసి విద్యాసంస్థల్లో తనిఖీ నిర్వహిస్తుందని, నిబంధన ఉల్లంఘించి అకాడమీ పుస్తకాలు వినియోగించని విద్యాసంస్థలపై అనుమతుల రద్దు , క్రిమినల్ చర్యలకు సిఫార్సు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ , ప్రైవేటు, కార్పొరేట్ ఇంటర్మీడియట్ విద్యాసంస్థలు కచ్చితంగా అకాడమీ పాఠ్య పుస్తకాలను మాత్రమే వినియోగించాలన్నారు. తెలుగు అకాడమీ సాహిత్య రంగంలో లబ్ధప్రతిష్టులైన రచయితల మోనోగ్రఫీ , సాహిత్య ప్రక్రియ రచనలను ముద్రించి అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలకు అందించిన అకాడమీ పుస్తకాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావలసిన దాదాపు రూ. 17 కోట్లు వెంటనే మంజూరు చేయాలని ఆర్థిక శాఖ మంత్రి కి లేఖ అందించామన్నారు. రాష్ట్ర విభజనలో తెలుగు అకాడమీకి రావలసిన రూ. 100 కోట్ల నిధులు, ఇతర ఆస్తులను అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరామని, ఈ అంశంలో చొరవ చూపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. తెలుగు భాషా పరిరక్షణ తెలుగు అకాడమీ బోలోపేతంకు అవసరమైన అన్ని చర్యలు చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని చైర్మన్ స్పష్టం చేశారు. అకాడమీ పురస్కారాలను లబ్ధప్రతిష్టులకు అందించుటకు కమిటీ లను ఏర్పాటు చేసి ఎంపిక ప్రక్రియ చేపడతామని తెలిపారు.



# మోడీనా.. మజాకా!

- సామాన్యుడి నడ్డి విరుస్తున్న వాణిజ్య గ్యాస్ ధరల పెంపు
- కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి కేంద్ర ప్రభుత్వం వాణిజ్య ఎల్పీజీ గ్యాస్ ధరలను భారీగా పెంచడం ద్వారా సామాన్యుడిపై నేరుగా కాకుండా, పరోక్షంగా తీవ్రమైన భారం మోపింది. ఇంటి వంట గ్యాస్ ధరలు పెరిగితే ఓటు బ్యాంక్ దెబ్బతింటుందన్న భయంతో, ఎన్డీయే ప్రభుత్వం కమర్షియల్ గ్యాస్ ధరలపై దృష్టి పెట్టిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వ్యాపారులు బాగానే సంపాదిస్తున్నారు కదా వారి మీదే భారం పడితే మనకేంటి అన్న భావన చాలా మందిలో ఉంది. కానీ వాస్తవం మాత్రం పూర్తిగా భిన్నం. ఈ పెంపు చివరికి సామాన్యుడి జేబునే ఖాళీ చేయబోతోంది. హైదరాబాద్ను ప్రాతిపదికగా తీసుకుంటే 19 కిలోల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరను ఒక్కసారిగా రూ. 111 పెంచి సుమారు 6 శాతం భారాన్ని మోపింది కేంద్రం. దీంతో గతంలో రూ. 1801గా ఉన్న ధర ఇప్పుడు రూ. 1912.50కు చేరింది. అలాగే 47 కిలోల భారీ సిలిండర్పై రూ. 276.50 వరకు పెంపు విధించారు. ఈ పెంపును వ్యాపారులు తమ జేబులోంచి భరించరు. ఉత్పత్తి వ్యయంలో కలిపి ధరలు పెంచడం ద్వారా నేరుగా వినియోగదారుడిపైనే మోపుతారు. అంటే కమర్షియల్ గ్యాస్ను ఉపయోగించే ప్రతి రంగంలో ధరల పెరుగుదల తప్పనిసరి అవుతుంది. ఈ ప్రభావం అత్యధికంగా పడేది హోటల్ మరియు రెస్టారెంట్ రంగంపైనే. గ్యాస్ ధరలు పెరిగిన వెంటనే హోటల్ యజమానులు చేసే మొదటి పని మెనూ కార్డును మార్చడం. టిఫిన్ సెంటర్లలో ఇడ్లీ, దోశ, వడ వంటి నిత్యాహారాల ధరలు ప్లేటుకు ఐదు నుంచి పది రూపాయల వరకు పెరిగే అవకాశం ఉంది. అదే సమయంలో చట్నీ, సాంబార్ పరిమాణాన్ని తగ్గించడం కూడా సాధారణమవుతుంది. రెస్టారెంట్లు, బిర్యానీ పాయింట్లలో అయితే ఒక్క బిర్యానీ ప్లేట్పై ఇరవై నుంచి ముప్పై రూపాయల వరకు ధర పెంపు జరగవచ్చు. కూరలు, స్టార్టర్స్ ధరలు కూడా గణనీయంగా పెరుగుతాయి. టీ, కాఫీ స్టాళ్లలో గ్యాస్ ధరల సాకుతో ఒక్క కప్పుపై రెండు నుంచి ఐదు రూపాయల వరకు అదనంగా వసూలు చేయడం మొదలవుతుంది. రోజూ టీ తాగే సామాన్యుడికి ఇది నెలాఖరుకు పెద్ద భారంగా మారుతుంది. బేకరీలు మరియు స్వీట్ షాపులపై కూడా ఈ పెంపు ప్రభావం తీవ్రంగానే ఉంటుంది. స్వీట్ల తయారీలో ఎక్కువసేపు గ్యాస్ వినియోగం ఉండటంతో కిలో స్వీట్పై ఇరవై నుంచి యాభై రూపాయల వరకు ధర పెరిగే అవకాశం ఉంది. కేకులు, పఫ్స్, బిస్కెట్లు వంటి బేకరీ ఉత్పత్తుల ధరలు కూడా ఒక్కో పీస్పై రెండు నుంచి ఐదు రూపాయల వరకు పెరుగుతాయి. వీధుల్లో దొరికే నూడుల్స్, మంచూరియా వంటి స్ట్రీట్ ఫుడ్ ధరలు కూడా ప్లేటుకు పది రూపాయల వరకు పెరిగే ప్రమాదం ఉంది. పెళ్లిళ్లు, శుభకార్యాల్లో కీలకమైన కేటరింగ్ రంగంలో ఈ పెంపు మరింత భారంగా మారనుంది. గ్యాస్ ధరల పెరుగుదల పేరుతో ఒక్కో ప్లేట్ భోజనంపై పది నుంచి ఇరవై రూపాయల వరకు అదనంగా వసూలు చేసే పరిస్థితి ఏర్పడుతుంది. ఇదే సాకుతో లేబర్, ట్రాన్స్పోర్ట్ ఖర్చులు కూడా కలిపి మొత్తం ప్యాకేజీని పెంచేస్తారు. శుభకార్యాల ఖర్చు సామాన్యుడికి మరింత భారంగా మారుతుంది. వెల్డింగ్, ఐరన్ వర్క్స్ రంగాలపై కూడా ఈ పెంపు నేరుగా ప్రభావం చూపుతుంది. గేట్లు, గ్రిల్స్, ఇనుప పనుల తయారీ ఖర్చులు పెరుగుతాయి. చిన్నపాటి రిపేర్లకే అదనంగా ఇరవై నుంచి యాభై రూపాయల వరకు వసూలు చేసే పరిస్థితి వస్తుంది. కొత్త ఇల్లు నిర్మించుకునే వారికి ఇది మరో అదనపు భారం అవుతుంది. అలాగే ఆటోమొబైల్ గ్యారేజీల్లో కార్లు, బైక్ల రిపేరింగ్ ఖర్చులు కూడా పెరుగుతాయి. బాడీ వర్క్స్, పెయింటింగ్ పనుల్లో గ్యాస్ టార్చ్ వినియోగం ఉండటంతో రిపేర్ బిల్లులు పెరగడం ఖాయం. జ్యువెలరీ రంగంలో కూడా ఈ పెంపు ప్రభావం కనిపించనుంది. బంగారం, వెండి ఆభరణాల తయారీలో లోహాలను కరిగించడానికి గ్యాస్ బర్నర్లను వినియోగిస్తారు. ఇవి కమర్షియల్ గ్యాస్ కిందకే వస్తాయి. గ్యాస్ ధర పెరగడంతో తయారీ కూలీ, మేకింగ్ చార్జీలు స్వల్పంగా అయినా పెరగడం తప్పదు. ఇప్పటికే బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతున్న తరుణంలో ఇది వినియోగదారుడికి మరో దెబ్బ. పౌల్ట్రీ రంగంలో కోడి పిల్లలకు వెచ్చదనం అందించేందుకు గ్యాస్ హీటర్లను ఉపయోగిస్తారు. గ్యాస్ ధర పెరిగితే ఈ ఖర్చు కూడా పెరిగి, చివరకు చికెన్ మరియు గుడ్ల ధరలపై పరోక్ష ప్రభావం చూపుతుంది. టెక్స్టైల్ రంగంలోనూ బట్టల ప్రింటింగ్, డ్రైయింగ్ ప్రక్రియల్లో గ్యాస్ వినియోగం ఉండటంతో దుస్తుల తయారీ వ్యయం పెరిగి ధరలు పెరిగే అవకాశముంది. మొత్తం మీద చూస్తే, కేంద్ర ప్రభుత్వం వాణిజ్య గ్యాస్ ధరలు పెంచడం ద్వారా సామాన్యుడికి నొప్పి తెలియకుండా దెబ్బ కొట్టినట్టే అవుతుంది.

ఇంటి వంట గ్యాస్ ధరలను పెంచకుండా తప్పించుకున్నా, టీ కప్పు నుంచి పెళ్లి భోజనం వరకు ప్రతిదీ ఖరీదవుతూ చివరకు సామాన్యుడే ఈ భారాన్ని మోయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# రాష్ట్ర చరిత్ర తిరగరాసేలా విశాఖలో ఐటీ పరిశ్రమ వృద్ధి

- సాగర తీరంలో కార్యకలాపాలకు సిద్ధమైన ఐటీ కంపెనీలు
- ఏపీని డ్రోన్, ఏరోస్పేస్ హబ్‌గా నిలిపేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం
- 2025లో సంక్షేమం, అభివృద్ధిలో సమతుల్యం



అమరావతి : కూటమి ప్రభుత్వం పాలనా పగ్గాలు చేపట్టాక విశాఖ విశ్వనగరంగా ఎదుగుతోంది. సువర్ణ అక్షరాలతో లిఖించేలా మరపురాని అధ్యాయాలు ఎన్నో ఊపిరి పోసుకున్నాయి. ప్రముఖ ఐటీ కంపెనీలు సాగర తీరంలో కార్యకలాపాలకు సిద్ధమయ్యాయి. ప్రపంచమంతా విశాఖ వైపు చూసేలా రాష్ట్ర ప్రభుత్వంతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు ఒప్పందం చేసుకుంది.

13 లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు : సీఐఐ ఆధ్వర్యంలో విశాఖ వేదికగా ఐదోసారి పెట్టుబడుల సదస్సు జరిగింది. సుమారు రూ.13లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. ప్రపంచ రికార్డులు సృష్టిస్తూ ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు యోగాంధ్ర-2025 ఘనంగా జరిగింది. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముఖ్య అతిథులుగా హాజరై లక్షల మందితో యోగాసనాలు చేశారు.

ఆంధ్రప్రదేశ్‌ను డ్రోన్, ఏరోస్పేస్ హబ్‌గా నిలిపేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జీఎంఆర్-మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీకి భీమిలి - భోగాపురం సమీపంలో శ్రీకారం చుట్టారు. ప్రపంచ, జాతీయ స్థాయి ఏరోస్పేస్ కంపెనీలు, విమాన శిక్షణ సంస్థలు (ఎఫ్‌టీవో) ఫ్లయింగ్ స్కూల్స్ వంటి వాటిని ఎడ్యు సిటీకి తీసుకొచ్చేలా ప్రణాళికలు చేస్తున్నారు.

కొత్త ఐటీ పాలసీ తీసుకొచ్చిన ప్రభుత్వం : ఐటీ కొత్త పాలసీ తీసుకురావడంతోపాటు, ముందుగా వచ్చే కంపెనీలకు 99 పైసలకే ఎకరం ఇచ్చేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గతేడాది డిసెంబరులో కాగ్నిజెంట్ తన కార్యకలాపాలు ప్రారంభించింది. శాశ్వత క్యాంపస్‌కు భూమి పూజతోపాటు, హిల్-2లోని మహతి భవనంలో 800 మంది ఉద్యోగులతో భవనాన్ని ప్రారంభించింది. అదే రోజు మరో రూ.3,740 కోట్ల పెట్టుబడులతో 8 ఐటీ కంపెనీలకు శంకుస్థాపనలు జరిగాయి. టీసీఎస్ 2 వేల మందితో తాత్కాలికంగా కార్యకలాపాలు సాగించి, శాశ్వత భవనాలను హిల్-3లోని 21.76ఎకరాల్లో నిర్మించేందుకు ఒప్పందం చేసుకుంది.

12 వేల మందికి ఉపాధి కల్పించేలా రూ.1200 కోట్ల పెట్టుబడులతో యాక్సెంచర్ ముందుకు రాగా, ఇప్పటికే తాత్కాలిక కార్యకలాపాలు సాగిస్తున్న ఇన్ఫోసిస్ శాశ్వత క్యాంపస్‌కు భూమిని కోరింది. అమెజాన్ డెవలప్‌మెంట్ సెంటర్ మూడేళ్లలో రూ.వందకోట్ల పెట్టుబడితో 833 మంది ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందించింది. గూగుల్, రైడన్ సంయుక్తంగా 1 గిగా వాట్ సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నాయి. నెక్స్‌ట్రా బై ఎయిర్‌టెల్, అదానీ కొనెక్స్ వంటివి జాయింట్ వెంచర్స్‌గా ఉన్నాయి. ల్యాండ్ కేబుల్ సెంటర్‌కు భూమి పూజ చేసిన సిఫీతో మెటా జాయింట్ వెంచర్‌గా 550 మెగావాట్ల సామర్థ్యంతో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఒక గిగా వాట్ సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటుకు రిలయన్స్, బ్రూక్ ఫీల్డ్ జాయింట్ వెంచర్‌గా ముందుకొచ్చాయి.

అభివృద్ధిలోనే కాదు సంక్షేమంలోనూ: కూటమి ప్రభుత్వం తల్లికి వందనం కింద రూ.10,090 కోట్లను ఖర్చుచేసింది. స్త్రీ శక్తి పథకం కింద 3.25 కోట్ల మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. దీనికి రూ.1,144 కోట్ల మేర ప్రభుత్వం వెచ్చించింది. దివ్యాంగులకు కూడా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించింది. అన్నదాత సుఖీభవ పథకం కింద 46 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.6,310 కోట్లను జమ చేసింది. దీపం-2 పథకం కింద ఏడాదికి 3 ఉచిత సిలిండర్లను మహిళలకు ఉచితంగా అందించేందుకు రూ.2,684 కోట్లు ఖర్చు చేసింది. ఇప్పటి వరకు దాదాపు 2 కోట్ల సిలిండర్ల పంపిణీ చేపట్టారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పింఛన్ల పంపిణీకి ఏడాదికి రూ.50 వేల కోట్లను వెచ్చించింది. ఇలా కూటమి ప్రభుత్వం అభివృద్ధికి సంక్షేమానికి మధ్య సమతుల్యం పాటిస్తూ రాష్ట్ర ప్రగతే లక్ష్యంగా దూసుకెళ్తోంది.

# బెంగళూరు టు విజయవాడ - డ్రగ్స్ కేసులో కీలక సూత్రధారి అరెస్ట్

- బెంగళూరు డ్రగ్స్ కేసును చేధించిన పోలీసులు
- డ్రగ్స్ సరఫరాదారులతో సంబంధాలపై పోలీసులు ఆరా



అమరావతి : ఉన్నత చదువులను అభ్యసించి దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపించాల్సిన యువత మత్తుకోరల్లో చిక్కుకుపోతున్నారు. మత్తు విక్రయదారులు తెలివిగా యూత్ను ఈ ఊబిలోకి నెట్టేస్తున్నారు. పోలీసులు ఎన్ని చర్యలు తీసుకున్నా ఈ దందా చాప కింద నీరులా పాకుతూనే ఉంది. తాజాగా బెంగళూరు డ్రగ్స్ కేసును చేధించిన పోలీసులు విక్రయదారుడిని అరెస్ట్ చేశారు. ఇంజినీరింగ్ చదువుతూ చెడు సహవాసాల కారణంగా దారితప్పాడు. డ్రగ్స్‌కు అలవాటు పడి మత్తుకు బానిసయ్యాడు. అదనపు ఆదాయం కోసం మరొకరి వద్ద ఎండీఎంఏ కొనుగోలు చేసి, దానిని అధిక ధరకు విక్రయించడం ప్రారంభించాడు. చివరకు పోలీసులకు దొరికి కటకటాలపాలయ్యాడు. ఇటీవల మాచవరం స్టేషన్ పరిధిలో నమోదైన ఎండీఎంఏ కేసులో బెంగళూరులో డ్రగ్స్ అందజేసిన మహేష్‌ను పోలీసులు అరెస్టు చేశారు. బెంగళూరు వెళ్లిన ప్రత్యేక బృందం బుధవారం తెల్లవారుజామున నిందితుడిని అక్కడ హాస్టల్‌లో అదుపులోకి తీసుకుని విజయవాడకు తరలించారు. అక్కడ డ్రగ్స్ సరఫరాదారులతో సంబంధాలపై పోలీసులు విచారణ చేస్తున్నారు. మహేష్‌రెడ్డి (ఏ4) నుంచి 2 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం చేసుకున్నారు. పార్టీల్లో గంజాయి, ఎండీఎంఏ : పూర్తి వివరాల్లోకి వెళ్తే, రాజమహేంద్రవరం నగరానికి చెందిన రామిరెడ్డి మహేష్ రెడ్డి బెంగళూరులో ఈసీఈ చదువుతున్నాడు. ఇంజినీరింగ్‌లో చేరిన తర్వాత కొందరి స్నేహితుల ద్వారా మత్తుకు బానిసయ్యాడు. తరచూ పార్టీల్లో గంజాయి, ఎండీఎంఏ తీసుకునేవాడు. నిందితుడికి సహ విద్యార్థి ద్వారా ఎండీఎంఏ తీసుకోవడం అలవాటైందని తెలిసింది. అలాగే బెంగళూరులో విజయవాడకు చెందిన అఖిలేష్ పరిచయమయ్యాడు. అనంతరం డ్రగ్స్ కోసం తరచూ అఖిలేష్, జగదీష్ కుమార్ బెంగళూరు వెళ్లి మహేష్ ద్వారా తీసుకుని విజయవాడ వచ్చేవారు. బెంగళూరులోనే కొందరు సరఫరాదారుల నుంచి డ్రగ్స్‌ను తక్కువ ధరకు కొనుగోలు చేసి దానిని రెట్టింపు ధరకు మహేష్ అమ్మేవాడు. తద్వారా వచ్చిన డబ్బుతో జల్సాలకు వినియోగించేవాడు. ఈ కేసులో ఓ యువతిని కూడా అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. తద్వారా వీరికి ఎవరి నుంచి సరఫరా అవుతోందో మూలాలు చేధించేందుకు ముందుకు వెళ్తున్నారు. మరోవైపు ఈ కేసులో స్టేషన్ నుంచి పరారైన రాజేష్ ఆచూకీ ఇంకా దొరకలేదు. అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు. బెంగళూరు డ్రగ్స్ కేసు వివరాలు : విజయవాడ నగరంలోని మధురానగర్కు చెందిన వెంకట జగదీష్ కుమార్, సింగ్నగర్ ప్రాంతానికి చెందిన అఖిలేష్ అలియాస్ అఖిల్ ఇంటర్ అయిన తర్వాత చదువు మానేశారు. వీరు చెడు వ్యసనాలకు బానిసలయ్యారు. స్నేహితులు ఇచ్చే పార్టీల్లో ఎండీఎంఏ అలవాటైంది. దీంతో తరచూ బెంగళూరు వెళ్లి అక్కడ కొనుగోలు చేసి విజయవాడ తెచ్చేవారు. ఇక్కడ మత్తుమందును స్నేహితులతో కలిసి తీసుకునేవారు. డిసెంబరు 19న కారులో వీరిద్దరూ బెంగళూరుకు బయలుదేరారు. 20వ తేదీన అక్కడకు చేరుకున్నారు. మహేష్ వద్దకు వెళ్లి రూ.36 వేలు చెల్లించి 19 గ్రాముల డ్రగ్స్ కొనుగోలు చేశారు. ఇంతలో వీరు బెంగళూరు వెళ్లిన విషయాన్ని జగదీష్ స్నేహితుడు జకీర్ ద్వారా నెల్లూరుకు చెందిన రాజేష్ తెలుసుకున్నాడు. తిరుగు ప్రయాణంలో డ్రగ్స్ : వెంటనే జగదీష్ కుమార్కు ఫోన్ చేసి తనకు తెలిసిన తేజ అనే వ్యక్తి నుంచి 2 గ్రాములు ఎండీఎంఏ తీసుకురావాలని కోరాడు. పాత బకాయి కూడా ఇవ్వాల్సి ఉందని చెప్పి ఇందుకు గాను రూ.20 వేలు జగదీష్ కుమార్ యూపీఐ ఖాతాకు బదిలీ చేశాడు. దీనిని జగదీష్ తొలుత తిరస్కరించాడు. పోలీసుల నిఘా ఉందని చెప్పి, ఆ రూ.20 వేలును తిరిగి రాజేష్ ఖాతాకు వెనక్కి పంపించాడు. తర్వాత బతిమలాడి జగదీష్ను ఒప్పించి, డబ్బులు పంపించాడు. తర్వాత తేజ వద్ద రెండు గ్రాములు తీసుకుని కారులో బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో నెల్లూరులో దిగి రాజేష్కు ఎండీఎంఏ ఇచ్చారు. అక్కడ వారు కొంత డ్రగ్స్ తీసుకున్నారు. జగదీష్ కారు మొరాయించడంతో అక్కడే వదిలేసి, రాజేష్ కారులో ముగ్గురూ విజయవాడ చేరుకున్నారు. విజయవాడకు చేరుకున్న తర్వాత మాచవరం స్టేషన్ పరిధిలోని ఓ హోటల్లో దిగారు. అక్కడ ముగ్గురూ డ్రగ్స్ తీసుకుని మత్తులో మునిగి తేలారు. సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు హోటల్పై దాడి చేసి, నిందితులను పట్టుకున్నారు. వీరి నుంచి 10 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నారు.

రెప్పపాటులో పరారీ : టాస్క్ ఫోర్స్ పోలీసులు నిందితులను తీసుకుని మాచవరం స్టేషన్లో కారుతో సహా అప్పగించారు. కారును బయట పార్క్ చేసే సమయంలో డోర్ లాక్ పడకపోవడంతో రాజేష్కు లాక్ వేయమని పోలీసులు చెప్పడంతో అతను కారు ఎక్కి ఇంజిన్ స్టార్ట్ చేసి రెప్పపాటులో స్టేషన్ నుంచి పరారయ్యాడు. పోలీసుల ఏమరుపాటు కారణంగా స్టేషన్ బయట నుంచే పారిపోయాడు. పోలీసులు తేరుకునే సరికే మాయమయ్యాడు. తర్వాత అప్రమత్తమై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రాజేష్ కోసం గాలిస్తున్నారు. మిగిలిన ఇద్దరు జగదీష్ కుమార్, అఖిలేష్ను అరెస్టు చేసి పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా బెంగళూరులో వీరికి ఎండీఎంఏ అమ్మిన మహేష్, తేజ కోసం బెంగళూరు వెళ్లిన పోలీసుల బృందం బుధవారం తెల్లవారుజామున నిందితుడిని అక్కడ హాస్టల్‌లో అదుపులోకి తీసుకుని విజయవాడకు తరలించారు.

## చైనా కుతంత్రాన్ని భారత్ తిప్పి కొట్టాలి!

దక్షిణాసియా రాజకీయాల్లో చైనా అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరి మరోసారి బహిర్గతమైంది. గత ఏడాది మే నెలలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య జరిగిన సైనిక ఘర్షణను తామే మధ్యవర్తిత్వం వహించి ఆపినట్లు చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతున్నాయి. నిజానికి ఏప్రిల్ 22న పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ సమయంలో చైనా భారత్‌కు అండగా నిలవకపోగా పాకిస్థాన్‌కు ఆయుధాలను, వ్యూహాత్మక మద్దతును అందించింది. అటువంటి దేశం ఇప్పుడు శాంతి స్థాపకురాలిగా తనను తాను ప్రపంచ వేదికపై ప్రదర్శించుకోవాలని చూడటం హాస్యాస్పదంగా ఉంది. ఇది కేవలం దౌత్యపరమైన అబద్ధం మాత్రమే కాదు, భారత సార్వభౌమాధికారాన్ని మరియు మన సైనిక విజయాలను తక్కువ చేసి చూపే కుట్రగా భావించాల్సి ఉంటుంది. భారత్ మరియు చైనాల మధ్య ఇప్పటికే సరిహద్దు వివాదాలు ముదిరి ఉన్న తరుణంలో ఇటువంటి ప్రకటనలు రెండు దేశాల మధ్య ఉన్న అపనమ్మకాన్ని మరింత పెంచుతాయి. భారత్ ఎప్పుడూ తన ద్వైపాక్షిక అంశాల్లో మూడవ పక్షం జోక్యాన్ని అంగీకరించదు. అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కూడా గతంలో ఇలాంటి వాదనలే చేసినప్పుడు భారత్ వాటిని తీవ్రంగా ఖండించింది. ఇప్పుడు చైనా కూడా అదే బాటలో పయనిస్తూ ఆపరేషన్ సిందూర్ వంటి క్లిష్ట సమయంలో భారత్ సాధించిన పైచేయిని మరుగున పరచడానికి ప్రయత్నిస్తోంది. చైనా విదేశాంగ మంత్రి తన ప్రసంగంలో భారత్, పాకిస్థాన్‌లను సమాన స్థాయి దేశాలుగా చిత్రీకరిస్తూ మధ్యవర్తిత్వం వహించామని చెప్పడం భారత దౌత్య నీతికి సవాలు విసరడమే.

భారత విదేశాంగ శాఖ మరియు ముఖ్యంగా ఎస్. జైశంకర్ వంటి దౌత్య నిపుణులు దీనిపై గట్టిగా స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గతంలో అనేక సందర్భాల్లో జైశంకర్ చైనా అనుసరిస్తున్న అప్రజాస్వామిక మరియు ఆక్రమణ పూరిత ధోరణులను ఎండగట్టారు. ఇప్పుడు కూడా వాంగ్ యీ వ్యాఖ్యలను కేవలం ఖండించడమే కాకుండా చైనా చేసిన దుష్ప్రచారాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి. ఆపరేషన్ సిందూర్ ముగిసిన తర్వాత ఫ్రాన్స్ దేశపు రాఫెల్ విమానాల సామర్థ్యాన్ని తగ్గించి చూపేందుకు మరియు తమ సొంత జే-35 విమానాలను ప్రమోట్ చేసుకునేందుకు చైనా కృత్రిమ మేధస్సు సాయంతో తప్పుడు చిత్రాలను సృష్టించిందని అమెరికా సంస్థలు వెల్లడించాయి. ఈ అంశాన్ని భారత్ అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావించి చైనా నిజస్వరూపాన్ని బయటపెట్టాలి.

భారత ఉన్నతాధికారులు చైనాకు స్పష్టమైన సందేశం ఇవ్వాలి. భారత్ తన రక్షణ కోసం తీసుకునే నిర?యాలు స్వతంత్రమైనవని, అందులో ఏ ఇతర దేశం జోక్యం లేదని తెగేసి చెప్పాలి. పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ స్వయంగా భారత్‌ను సంప్రదించి కాల్పుల విరమణ కోరినట్లు మన వద్ద ఆధారాలు ఉన్నాయి. అలాంటప్పుడు చైనా మధ్యవర్తిత్వం అనే మాటకు తావే లేదు. జైశంకర్ తనదైన శైలిలో చైనాకు బుద్ధి చెప్పేలా వాస్తవాలను వెల్లడిస్తూ భారత్ ఒక ప్రాంతీయ శక్తిగా తన ప్రయోజనాలను కాపాడుకోవడంలో ఎవరి సహాయం కోరలేదని స్పష్టం చేయాలి. దౌత్యపరంగా చైనాను ఏకాకిని చేయడం ద్వారానే ఇలాంటి అవాస్తవ ప్రచారాలకు అడ్డుకట్ట వేయడం సాధ్యమవుతుంది.

చైనా తన విదేశాంగ విధానంలో భాగంగా అబద్ధాలను నిజాలుగా నమ్మించే ప్రయత్నం చేయడం కొత్తేమీ కాకపోయినప్పటికీ, అంతర్జాతీయ వేదికలపై భారత్ ప్రతిష్టను దెబ్బతీయాలని చూడటం గమనార్హం. పాకిస్థాన్ భూభాగంలో ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన భారత సైనిక పరాక్రమాన్ని తక్కువ చేయడానికి చైనా ఒక పక్క దౌత్యపరమైన ప్రకటనలు చేస్తూనే, మరోపక్క సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారానికి తెరలేపింది. భారత రక్షణ వ్యవస్థలో అత్యంత శక్తివంతమైన యుద్ధ విమానాలుగా పేరుగాంచిన రాఫెల్ విమానాల సామర్థ్యంపై అనుమానాలు కలిగించేలా చైనా చేసిన కృత్రిమ మేధస్సు ప్రయోగాలు దాని వక్రబుద్ధిని సూచిస్తున్నాయి. పొరుగు దేశాలతో స్నేహపూర్వక సంబంధాలు కాంక్షిస్తామని చెబుతూనే భారత్ పొరుగున ఉన్న దేశాలను రెచ్చగొట్టడం లేదా వాటికి ఆయుధాలు సరఫరా చేస్తూ ఉద్రిక్తతలు పెంచడం చైనాకు పరిపాటిగా మారింది.

భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ఈ విషయంలో చైనాకు దీటైన సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉండాలి. గతంలో గాల్వన్ లోయలో జరిగిన ఘర్షణల సమయంలో కూడా చైనా ఇలాంటి ద్విముఖ వ్యూహాన్నే అనుసరించింది. ఇప్పుడు ఆపరేషన్ సిందూర్ విషయంలో కూడా తాను ఒక పెద్దన్న పాత్ర పోషించానని చెప్పుకోవడం ద్వారా ఆసియా ఖండంలో తన ఆధిపత్యాన్ని చాటుకోవాలని చైనా భావిస్తోంది. అయితే భారత్ ఇప్పుడు పాత కాలపు రక్షణ ధోరణిలో లేదని, శత్రువుల కుతంత్రాలను తిప్పికొట్టడంలో అత్యంత వేగంగా స్పందిస్తుందని జైశంకర్ తన ప్రసంగాల ద్వారా స్పష్టం చేయాలి. చైనా విదేశాంగ మంత్రి వ్యాఖ్యలు కేవలం కల్పితమని, రెండు దేశాల మధ్య ఉన్న సరిహద్దు సమస్యల నుండి ప్రపంచ దృష్టిని మరల్చడానికే ఇటువంటి ప్రకటనలు చేస్తున్నారని భారత్ బాహాటంగా ప్రకటించాల్సి ఉంది.

ప్రస్తుత ప్రపంచ రాజకీయాల్లో భారత్ ఒక కీలక శక్తిగా ఎదుగుతోంది. చైనా తన ఆర్థిక మరియు సైనిక బలంతో ఇతర దేశాలను ప్రభావితం చేయాలని చూస్తున్నా, భారత్ తన నైతిక విలువలతో మరియు వాస్తవాలతో కూడిన దౌత్యంతో దానిని ఎదుర్కోవాలి. ముఖ్యంగా పాకిస్థాన్‌తో నేరుగా సైనిక చర్చల ద్వారానే ఉద్రిక్తతలు తగ్గాయని, ఇందులో మూడవ దేశం పాత్ర శూన్యమని గట్టిగా చెప్పడం ద్వారా చైనాకు నైతిక ఓటమిని మిగిల్చవచ్చు. భారత్ తన సార్వభౌమాధికారం విషయంలో ఎవరికీ తలవంచదని మరియు తన అంతర్గత లేదా ద్వైపాక్షిక విషయాల్లో ఇతరుల ప్రమేయాన్ని సహించబోదని జైశంకర్ ప్రపంచ దేశాలకు చాటి చెప్పాలి. చైనా చేస్తున్న ఈ తప్పుడు ప్రచారాన్ని ఎండగట్టడం ద్వారానే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అడ్డుకోవచ్చు.

చైనా కేవలం మాటలతోనే కాకుండా, ఆధునిక సాంకేతికతను వాడుకుని అబద్ధపు సమాచార యుద్ధం చేస్తోంది. రాఫెల్ యుద్ధ విమానాలపై చైనా చేసిన కృత్రిమ మేధస్సు ప్రయోగాలు దీనికి నిదర్శనం. దీనిని ఎదుర్కోవడానికి భారత్ కేవలం ఖండనలతో సరిపెట్టకుండా, తన దౌత్యపరమైన వ్యూహాల్లో దూకుడును పెంచాలి. అంతర్జాతీయ రక్షణ విశ్లేషకులకు మరియు విదేశీ వార్తా సంస్థలకు 'ఆపరేషన్ సిందూర్' సమయంలో జరిగిన వాస్తవాలను, పాక్ సైన్యం స్వయంగా కాల్పుల విరమణ కోరిన ఆధారాలను సాక్ష్యాలతో సహా విడుదల చేయాలి. తద్వారా చైనా సృష్టించే తప్పుడు కథనాలు ప్రపంచ దేశాల ముందు నిలబడవు. మరోవైపు, భారత్ తన ప్రాంతీయ మిత్రదేశాలతో సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాల్సిన సమయం ఇది. చైనా 'మధ్యవర్తి' అని చెప్పుకోవడం వెనుక ఉన్న అసలు ఉద్దేశ్యందక్షిణాసియాలో తానే ఏకైక నాయకుడినని ప్రపంచానికి చాటడం. దీనిని తిప్పికొట్టడానికి భారత్ అంతర్జాతీయ కూటములలో తన పాత్రను మరింత క్రియాశీలం చేయాలి. హిందూ మహాసముద్ర ప్రాంతంలో చైనా ఆధిపత్య ధోరణిని అడ్డుకుంటూనే, రెండు దేశాల మధ్య ఉండే వ్యక్తిగత అంశాల్లో బయటి దేశాల జోక్యాన్ని భారత్ సహించబోదని మరోసారి స్పష్టం చేయాలి.ఎస్. జైశంకర్ తరచుగా చెప్పే "భారత ప్రయోజనాలే పరమావధి" అనే సూత్రం ఇక్కడ కీలకం. చైనా చేసే అవాస్తవ ప్రచారాలకు దీటైన సమాధానం మన సైనిక సామర్థ్యమే. సరిహద్దుల్లో మౌలిక సదుపాయాల కల్పన, స్వదేశీ రక్షణ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడం ద్వారా చైనాకు మాటలకన్నా చేతలతోనే గట్టిగా బుద్ధి చెప్పవచ్చు. చైనా ఎన్ని అబద్ధాలను అల్లినా, వాస్తవం ఏమిటంటే,భారత్ నేడు ఒక బాధ్యతాయుతమైన దేశంగా, తన స్వయం ప్రతిపత్తిని కాపాడుకోగల శక్తిగా ఎదిగింది.చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ వ్యాఖ్యలు భారత దౌత్య నీతికి ఒక పరీక్ష వంటివి. ఈ పరీక్షలో భారత్ తన వాస్తవాలను ప్రపంచం ముందు ఉంచి, చైనాను అంతర్జాతీయ స్థాయిలో ఇరకాటంలో పెట్టాలి. అబద్ధం ప్రచారంలో ఉన్నంత సేపే బలంగా ఉంటుంది, కానీ నిజం వెలుగులోకి వస్తే అది పేకమేడలా కూలిపోతుంది. ఆపరేషన్ సిందూర్ విజయం భారత సైనికుల రక్తం మరియు చెమటతో రాసిన చరిత్ర, దానిని చైనా తన స్వార్థ రాజకీయాల కోసం వక్రీకరించడాన్ని భారత్ ఎన్నటికీ అనుమతించకూడదు.

# హస్తం గూటికి చేరుతున్న గులాబీ రెక్కలు!?

● రాజకీయ ఆకాశంలో మళ్లీ రంగుల మార్పిడి పర్వం ● పార్టీ కండువాలు కప్పుకుని ఓటరు తీర్పు అపహాస్యం ● మున్సిపల్ కోటల్లో పాగా వేయడమే లక్ష్యంగా సాగుతున్న రాజకీయం
● అభివృద్ధి కంటే 'గ్రాంట్ల' తాయిలాల పైనే సర్కార్ గురి!
● భాగ్యనగరంపై పట్టు సాధించేందుకు సర్కార్ 'విభజన' స్కెచ్

ఫిరోజ్ ఖాన్,
9640466464

తెలంగాణ రాజకీయ ఆకాశంలో ఇప్పుడు రంగుల మార్పిడి పర్వం సాగుతోంది. నిన్నటి వరకు 'గులాబీ' వనంలో అధికారాన్ని అనుభవించిన నేతలు, నేడు ఒక్కొక్కరు గా 'హస్తం' గూటికి రెక్కలు కట్టుకుని వాలిపోతున్నారు. సిద్ధాంతాల కంటే స్వార్థమే మిన్నగా, పదవుల రక్షణే పరమావధిగా సాగుతున్న ఈ వలసల జాతర మున్సిపల్ ఎన్నికల ముంగిట పరాకాష్టకు చేరింది. ప్రజలు ఒక జెండాను చూసి ఓటు వేస్తే, గెలిచిన ప్రజాప్రతినిధులు మాత్రం అధికార పార్టీ కండువాలు కప్పుకుని ఓటరు తీర్పును అపహాస్యం చేస్తున్నారు. మున్సిపల్ కోటల్లో పాగా వేయడమే లక్ష్యంగా సాగుతున్న ఈ రాజకీయ చదరంగం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

**ఫిరాయింపులదే పైచేయి!** రాష్ట్రంలో రాజకీయ నైతికతకు తావులేకుండా పోతోంది. గడిచిన ఏడాది కాలంలోనే దాదాపు 65 శాతం మంది బీఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. నిన్నటి వరకు ప్రత్యర్థులుగా ఉన్న వారే నేడు 'అన్నదమ్ములు'గా మారిపోతుండటం చూసి ఓటరు నివ్వెరపోతున్నాడు. అభివృద్ధి కోసమే మారుతున్నామని నాయకులు చెబుతున్నా, అసలు కారణం మాత్రం తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడమేనని స్పష్టమవుతోంది. ఈ కండువాల మార్పిడిలో సిద్ధాంతాలు పాతర పడుతుంటే, అధికారం మాత్రం కొత్త చిరునామా వెతుక్కుంటోంది.ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల కోసం ఉరుకులు పరుగులు పెట్టడం వెనుక బలమైన ఆర్థిక వ్యూహం ఉంది. కేంద్ర 15వ ఆర్థిక సంఘం నుండి అందాల్సిన రూ. 720 కోట్ల నిధులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నిధులు విడుదల కావాలంటే మార్చి 2026 నాటికి ఎన్నికైన పాలకవర్గాలు ఉండాలన్నది నిబంధన. అందుకే ఇన్నాళ్లూ కాలయాపన చేసిన సర్కార్, ఇప్పుడు నిధుల కోసం అత్యవసరంగా ఎన్నికల నగారా మోగిస్తోంది. ప్రజా సమస్యల పరిష్కారం కంటే ఖజానా నింపుకోవడమే ప్రాధాన్యతగా మారడం శోచనీయం.

**కుర్చీ వేటలో 'మూడు ముక్కల'ఆట!** భాగ్యనగరంపై పట్టు సాధించేందుకు సర్కార్ వేస్తున్న 'విభజన' స్కెచ్ ఇప్పుడు రగడ సృష్టిస్తోంది. జీహెచ్ఎంసీ గడువు ఫిబ్రవరి 10, 2026తో ముగియనుండటంతో, నగరాన్ని మూడు ముక్కలు చేసేందుకు రంగం సిద్ధమైంది. పరిపాలన సౌలభ్యం అనేది పైకి కనిపిస్తున్న నెపం మాత్రమే. 150 వార్డుల బలాన్ని ముక్కలు చేయడం ద్వారా ప్రతిపక్షాల పట్టును దెబ్బతీయడం, పాతబస్తీ శక్తుల ప్రాభవాన్ని తగ్గించి హైదరాబాద్ పీఠాన్ని కైవసం చేసుకోవడమే అధికార పార్టీ అసలు వ్యూహమని విశ్లేషకులు భావిస్తున్నారు.

**'ఓటు బ్యాంక్' ముద్రకు చెల్లుచీటీ!** ఈ ఎన్నికల్లో మైనారిటీ ఓటర్ల తీరు గమనించదగ్గ మార్పుగా నిలవబోతోంది. దశాబ్దాలుగా ఒకే వర్గానికి 'గుడ్డిగా' మద్దతు ఇస్తారనే ముద్రను ఈసారి మైనారిటీలు చెరిపేస్తున్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని ముస్లిం యువత ఇప్పుడు భావోద్వేగాల కంటే 'అభివృద్ధి'కే ప్రాధాన్యత ఇస్తోంది. తమ వార్డుల్లో విద్య, వైద్యం, మౌలిక వసతుల గురించి నాయకులను నిలదీస్తున్నారు. 'ఓటు బ్యాంకు' రాజకీయాలకు స్వస్తి పలికి, తమ భవిష్యత్తును మార్చే వారికే




మద్దతు ఇస్తామన్న మైనారిటీల చైతన్యం ఇప్పుడు ప్రధాన పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది.

**కులగణన లో రాజకీయ గణన!** బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచుతామన్న ప్రకటన వెనుక రాజకీయ లబ్ధి మెండుగా ఉంది. సమగ్ర కుటుంబ సర్వే పేరుతో సేకరించిన సమాచారాన్ని వార్డుల వారీగా రిజర్వేషన్లు కేటాయించడానికి వాడుకుంటున్నారు. అయితే, తమకు వ్యతిరేకంగా ఉన్న వార్డుల్లో రిజర్వేషన్లను మార్చడం ద్వారా బలమైన అభ్యర్థులను రేసు నుండి తప్పించే కుట్ర జరుగుతోందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. పారదర్శకత లేని వార్డుల విభజన, శాస్త్రీయత లేని గణాంకాలతో ఎన్నికలకు వెళ్లడం ప్రజాస్వామ్య సూర్తికే విరుద్ధం.

**రంగులు మారినా.. రాత మారుతుందా?** నాయకులు రంగులు మార్చి తమ స్వార్థాన్ని నెరవేర్చుకుంటున్నారు, కానీ పట్టణాల్లో పన్నుల భారం మాత్రం సామాన్యుడిపై పెరుగుతోంది. నీటి తీరువా, ఆస్తి పన్నుల వడ్డింపుతో పట్టణ వాసుల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం, ఇప్పుడు పథకాల పేరుతో మభ్యపెట్టాలని చూస్తోంది. ప్రజలు పార్టీ కండువాలను కాదు, పని చేసే నాయకుడిని గుర్తించాలి. మీ గల్లీలో రోడ్డు బాగుండాలన్నా, డ్రైనేజీ సమస్య తీరాలన్నా మీరు వేసే ఓటు అభివృద్ధికి ఆయుధం కావాలి. అమ్ముడుపోని తీర్పుతోనే అరాచక రాజకీయాలను అంతం చేయడం సాధ్యమవుతుంది.

## ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశమేనా?

భారతదేశంలో ఎండనక వాననక కష్టపడే కర్షకులున్నారు. రాత్రనక పగలనక శ్రమించే కార్మికులున్నారు. దేశరక్షణకై అనునిత్యం పరితపించే సైనికులున్నారు. దేశ ఆర్థికాభివృద్ధికై విరామమెరుగక పనిచేసే వృత్తి నిపుణులున్నారు. మొత్తంగా చూస్తే బాధ్యత, భద్రత ప్రధానమని భావించే ప్రజలున్నారు. ఐతే ఇలాంటి అవిభాజ్య అవిభక్త ప్రత్యేకతలున్న దేశంలో మెజారిటీ ప్రజా సమూహాలు అష్టకష్టాలు పడుతూ, అభద్రతలో జీవనం సాగిస్తున్నారు. ఈ స్థితికి కారణమేమై ఉంటుంది? ఆసేతు హిమాచలం సస్యశ్యామల దేశంగా పిలవబడుతున్నది. గతమెంతో ఘనకీర్తి గల దేశంగా పొగడబడుతున్నది. మరి ఇంతటి ఘనచరిత్ర గల దేశంలో సామాజిక, ఆర్థిక అసమానతలు ఇంకా ఉన్నాయంటే! ఆశ్చర్యంగా లేదా? ఇక్కడి హెచ్చు శాతం ప్రజలు ఆర్థిక, సాంఘిక భద్రతలు లేక దయనీయమైన స్థితిని అనుభవిస్తున్నారంటే! అవమానం కాదా? ఇవేగాక దేశం లోపల, బయట యుద్ధ వాతావరణం నెలకొంటున్నది. శాంతిస్థాపనకు పూనుకోవలసిన వారెవరు?దశాబ్దాలుగా చూస్తే భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలోనే ఉంది. ఐతే అభివృద్ధి చెందిన దేశాల జాబితాలోకి ఎప్పుడు పోతుంది? దేశం వెలిగిపోతుందన్న భ్రమలు తప్ప, క్షేత్రస్థాయిలో ప్రజల జీవన ప్రమాణాల మెరుగుకు కృషి ఏది? దేశంలో ప్రజాసంక్షేమం ఎలా ఉందనేది అందరికీ ఎరుకే! మెజారిటీ బలహీన, బడుగు వర్గాల ప్రజలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఎక్కడ చూసినా పేదరికం, ఆహార కొరత, అనారోగ్యం, అవిద్య, నిరుద్యోగమే తాండవిస్తున్నది. దేశమంతా గడ్డుపరిస్థితులే నెలకొన్నాయి. రైతులు తాము పండించే పంటలకు అధిక పెట్టుబడులు పెట్టలేక, పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించక తీవ్ర మనోవేదనకు గురౌతున్నారు. ఇలాంటి విషమస్థితిలో రైతులంతా అలో లక్ష్మణా! అంటూ పట్టణాలకు వలస పోతున్నారు. కార్మికులు సరైన ఉపాధి లేక, కనీస వేతనాలు దొరక్క ఆపసోపాలు పడుతున్నారు. ఈ పరిస్థితులకు కారణాలు వెతికి, సమస్యా పరిష్కారాలను చూపించాల్సిన వారెవరు?

అసలు ఈ అభివృద్ధి చెందని, అభివృద్ధి చెందుతున్న, అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో పేరు నమోదు కావాలంటే కావాల్సిన కొలమానాలు ఏమిటి? పారామీటర్స్ ఉన్నట్లయితే ఎవరు రూపొందిస్తారు? రూపొందించడానికి ఏదైనా ప్రామాణిక సంస్థంటూ ఉందా? ఉంటే అది ఏది?

దీనికి జవాబుగా ప్రపంచ బ్యాంకు సంబంధిత దేశ తలసరి ఆదాయాన్ని ప్రామాణికంగా తీసుకొని లెక్కలు కడుతుంది. అసలు దేశ తలసరి ఆదాయం అంటే ఏమిటి? దేశవాసులందరి ఆదాయం. దేశం మొత్తం ఆదాయాన్ని దేశ జనాభాతో భాగిస్తే తలసరి ఆదాయం వస్తుంది. ప్రజల కొనుగోలు శక్తి, ప్రజా సంక్షేమం, విద్యార్జన, వైద్య సదుపాయాలు, మహిళా వివక్ష, మరికొన్ని సామాజిక అంతరాల స్థాయిని కూడా పరిశీలించాల్సి ఉంటుంది. అంటే వ్యక్తి ఆదాయానికి అదనంగా మరికొన్ని అంశాలను కూడా జోడించి లెక్కకట్టాలన్నమాట. ఐతే దేశాలను పోల్చడానికి మొత్తం ఆదాయం అంత ఉపయోగమైన ప్రామాణికం కాదు. ఎందుకంటే, వివిధ దేశాల జనాభాలో తేడా ఉంటుంది కాబట్టి.

ఈ ఆర్థిక సంవత్సరానికి గాను మొదటి త్రైమాసికంలో భారత్ స్థూల దేశీయోత్పత్తి (జి.డి.పి) వృద్ధిరేటు 7.8 శాతంగా ఉంది. దాంతో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. మరి అలాంటప్పుడు రోజుకు సగటున 426 మంది భారతీయులు ఎందుకు భారత పౌరసత్వాన్ని విడుస్తున్నట్లు? ఒక్క 2024 సం:లో 2,06,378 మంది ఇండియన్ సిటిజన్ షిప్ వదులుకున్నట్లు పార్లమెంటులో ప్రకటన వెలువడింది. ఐతే వీటికి బలమైన కారణాలు లేకపోలేదు. అలాగే దేశ ఆహార భద్రత కోసం కేంద్రం పలు పథకాలు అమలు చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు విషమంగానే ఉన్నాయి. వివిధ దేశాల ఆకలి సూచిక స్థాయిలను గమనించినట్లయితే భారత్ 105 వ స్థానంలో ఉంది. మానవ అభివృద్ధి సూచికలో 134 వ స్థానంతో వెనుకబడి ఉంది. అంటే దీన్నిబట్టి ఒక దేశ వృద్ధిరేటు యొక్క గణనీయమైన పెరుగుదల ఆ దేశ సామాజిక ఆర్థికాభివృద్ధి మరియు ప్రజల సంక్షేమాన్ని వాస్తవంగా చూపలేదని అర్థమౌతున్నది.

1991 లో దేశంలో ఒకే ఒక్క బిలియనీర్ ఉండేవారు. అతని ఆస్తి దేశ సంపదలో 1.7 శాతం. 2011 లో బిలియనీర్ల సంఖ్య 52 మంది ఉంటే, వారి వాటా 14.4 శాతముంది. 2024 నాటికి బిలియనీర్ల సంఖ్య 185 కు చేరితే, దేశ సంపదలో వారి వాటా 33.85 శాతానికి చేరింది. అంటే దేశ సంపదలో మూడో వంతు కేవలం 185 మంది చేతుల్లో ఉంది. గత పదకొండేళ్ల కాలంలో 16.61 లక్షల కోట్ల రూపాయల కార్పొరేట్ సంస్థల బ్యాంకు రుణాలను ప్రభుత్వం మాఫీచేసింది. కానీ అహర్నిశలూ కష్టపడుతున్న రైతుల బ్యాంక్ రుణాలను మాఫీ చేయడానికి మాత్రం చేతులు రావు. సంపన్న వర్గాల ఆదాయపన్నును 97.5% నుండి 30 శాతానికి తగ్గించారు. 25 లక్షలకు పైగా ఆదాయం కలిగినవారు 30 శాతం పన్నే చెల్లించాలి. వారు ఎన్ని వేలకోట్లు సంపాదించినప్పటికీ. ఇంకా వీరికి కార్పొరేట్ టాక్స్ 22 శాతం మాత్రమే. స్టార్టప్ కంపెనీలకు ప్రోత్సాహం పేరిట కార్పొరేట్ టాక్స్ 15 శాతానికి తగ్గించారు. తద్వారా కార్పొరేట్లు అనేక పన్ను మినహాయింపులు పొందుతున్నారు. పాలకులు తీసుకున్న కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల పేదలు మరింత పేదలవుతున్నారు. మధ్యతరగతి వర్గాలు క్రమంగా పేదరికంలో కూరుకుపోతున్నారు. దీనివల్ల దేశ తలసరి ఆదాయం గణనీయంగా తగ్గుతోంది కదా! ఇలాంటి స్థితిలో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజల ఆర్థిక-సామాజిక స్థితిగతులు ఏవిధంగా బాగుపడతాయి? ఇటీవల మధ్యతరగతి వర్గాలకు ఊరట కల్పిస్తూ ఆదాయ పన్నులో కొంత వెసులుబాటు కల్పించారు. ఇదిలా ఉంటే నిత్యావసర వస్తువులు, మందులు, పెట్రో ఉత్పత్తుల ధరలు ఆకాశాన్ని అంటాయి. దీంతో సామాన్య ప్రజల కొనుగోలు శక్తి సన్నగిల్లింది. ఐతే ఈ ఏడాది జీఎస్టీ శాతాన్ని విభాగాల వారీగా తగ్గించడం వల్ల ఏ మేరకు ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందో! మరి వేచిచూడాల్సిందే.కేంద్ర పాలకులు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వడానికి హామీలు ఇచ్చారు. ఐతే 2013 గణాంకాలను బట్టి ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో పనిచేస్తున్న ఉద్యోగులు 17.3 లక్షలు మంది. అది 2022 నాటికి 14.6 లక్షలకు దిగజారింది. కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య కూడా 19 శాతం నుంచి 42.5 శాతంకి పెరగడం ఆందోళనకరం. ఎందుకంటే, వీరికి ఎటువంటి ఆర్థిక సాంఘిక భద్రత ఉండదు కాబట్టి. ఇంకా ప్రభుత్వ బ్యాంకుల్లో 2014 నాటికి 8.5 లక్షల మంది ఉద్యోగులు ఉంటే, అది 2023 నాటికి 7.5 లక్షలకు పడిపోయింది. ఒకవైపు ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉన్న ఉద్యోగాలకు హెచ్చుస్థాయిలో కోతపెడుతున్నారు. మరోవైపు 'కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం' అమలు చేసి ఉద్యోగుల ఆర్థిక-సాంఘిక భద్రతను పెంచే విధానాలకు స్వస్తి పలుకుతున్నారు. ఇవే కాకుండా కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ విధానాలను పెద్దయెత్తున ప్రవేశపెడుతున్నారు. ఇలాంటి నిర?యాలతో ఉపాధి అవకాశాలు క్షేత్రస్థాయిలో ఎలా క్షీణిస్తున్నాయో! గమనించవచ్చు. ఈ అంశాల ప్రాతిపదికగా మొత్తం దేశ పరిస్థితులను దగ్గరగా చూసినట్లయితే, అభివృద్ధి చెందిన దేశాల జాబితాలోకి భారత్ ఎప్పటికి చేరుతుంది? అనేది ప్రశ్నగానే మిగులుతుంది.

పిల్లా తిరుపతిరావు, 7095184846.

# ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై యుద్ధ ప్రభావమెంత?

● ఆర్థికంగా ఎదిగిన దేశాలలోనూ పెరుగుతున్న యుద్ధ కాంక్ష ● దేశాల ఆర్థిక స్థితిని ప్రభావితం చేస్తున్న అనేక లోపాలు ● ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణానికి ఇంధన సంక్షోభం కారణం
● సుడాన్ తో సహా పలు దేశాలలో జరుగుతున్న అంతర్గత యుద్ధాలు
● యుద్ధ నీడలో నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న మరికొన్ని దేశాలు

తేజస్విని
హైదరాబాద్

(నిన్నటి సంచిక తరువాయి)

. కార్పొరేట్ గవర్నెన్స్ సంస్కరణలు మరియు బలహీనమైన యెన్ కరెన్సీ జపాన్ ఎగుమతిదారులకు వరంగా మారాయి.

భారతదేశంలో నిఫ్టీ 50 మరియు సెన్సెక్స్ మార్కెట్లు స్థిరమైన వృద్ధిని కనబరిచాయి. విదేశీ పెట్టుబడిదారులు కొంత నగదును వెనక్కి తీసుకున్నప్పటికీ, దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు మరియు రిటైల్ ఇన్వెస్టర్ల వల్ల మార్కెట్లు కుప్పకూలకుండా నిలబడ్డాయి. ముఖ్యంగా డిఫెన్స్, మౌలిక సదుపాయాలు మరియు బ్యాంకింగ్ రంగ షేర్లు బాగా రాణించాయి. భారతీయ ఐపీఓ మార్కెట్ ఈ ఏడాది ప్రపంచంలోనే అత్యధిక నిధులను సమీకరించి చరిత్ర సృష్టించింది.

చైనా మార్కెట్లు కూడా అనూహ్యంగా పుంజుకున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన భారీ ఆర్థిక ఉద్దీపన ప్యాకేజీలు మరియు రియల్ ఎస్టేట్ రంగానికి ఇచ్చిన ఊతం వల్ల చైనా షేర్లు 23% పైగా లాభపడ్డాయి. ఇది గత పదేళ్లలో చైనా మార్కెట్లకు అత్యుత్తమ సంవత్సరంగా నిలిచింది. దక్షిణ కొరియా మార్కెట్లు కూడా సెమీకండక్టర్ల గిరాకీ పెరగడంతో 21% వృద్ధిని నమోదు చేశాయి.

యూరప్ మరియు ఇతర మార్కెట్లు (ఎఫ్ టి ఎస్ సి , డి ఏ ఎక్స్ ,సి ఏ సి)
ఐరోపా మార్కెట్లు యుద్ధ నీడలో ఉన్నప్పటికీ ఆశ్చర్యకరమైన ఫలితాలను ఇచ్చాయి. బ్రిటన్ యొక్క ఎఫ్ టి ఎస్ ఈ 100 సూచీ రికార్డు స్థాయిలో 30% వృద్ధిని సాధించింది. బ్రిటిష్ కంపెనీలు అంతర్జాతీయ మార్కెట్లలో తమ ఉనికిని చాటుకోవడం మరియు దేశీయ ఆర్థిక సంస్కరణలు దీనికి ప్రధాన కారణం. ఐరోపాలోని ఇతర మార్కెట్లతో పోలిస్తే లండన్ స్టాక్ ఎక్స్చేంజ్ ఈ ఏడాది ఇన్వెస్టర్లకు అత్యధిక రాబడిని ఇచ్చింది.

| సూచీ పేరు | దేశం | 2025 వార్షిక రాబడి | ప్రధాన కారణం |
|---|---|---|---|
| నికె 225 | జపాన్ | 27% | కార్పొరేట్ సంస్కరణలు |
| ఎఫ్‌టిఎస్ఈ100 | బ్రిటన్ | 30% | స్థిరమైన ఆర్థిక వృద్ధి |
| ఎస్అండ్‌పి500 | అమెరికా | 17.4% | ఏఐ మరియు టెక్నాలజీ వృద్ధి |
| షాంగై | చైనా | 23% | ప్రభుత్వ ఉద్దీపన ప్యాకేజీలు |
| నిఫ్టీ 50 | భారత్ | 9% | మౌలిక సదుపాయాల పెట్టుబడులు |

జర్మనీ (డి ఏ ఎక్స్ ) మరియు ఫ్రాన్స్ (సి ఏ సి 40) మార్కెట్లు కొంత ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఇంధన ధరల పెరుగుదల మరియు చైనా నుండి వస్తున్న పోటీ వల్ల ఆటోమొబైల్ షేర్లు నష్టపోయాయి. అయితే, లగ్జరీ గూడ్స్ మరియు ఏరోస్పేస్ రంగాలు ఈ మార్కెట్లను ఆదుకున్నాయి. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ వడ్డీ రేట్లను తగ్గించడం వల్ల ఏడాది చివరలో మార్కెట్లు మళ్లీ పుంజుకున్నాయి.

ఆస్ట్రేలియా మరియు బ్రెజిల్ వంటి దేశాల మార్కెట్లు కమోడిటీ ధరల పెరుగుదల వల్ల లాభపడ్డాయి. బంగారం మరియు ఇతర ఖనిజాల ధరలు పెరగడంతో మైనింగ్ కంపెనీల షేర్లు విపరీతంగా పెరిగాయి. మొత్తం మీద 2025 ప్రపంచ స్టాక్ మార్కెట్లు యుద్ధాలు మరియు రాజకీయ అనిశ్చితిని అధిగమించి, టెక్నాలజీ మరియు లిక్విడిటీ ఆధారంగా గొప్ప విజయాలను నమోదు చేశాయి.

**ప్రపంచ యుద్ధాలు :**

2025వ సంవత్సరం మానవాళికి అటు అపారమైన సాంకేతిక ప్రగతిని, ఇటు భయంకరమైన యుద్ధ భయాలను ఒకేసారి పరిచయం చేసింది. ఒకవైపు కృత్రిమ మేధస్సు మరియు అంతరిక్ష పరిశోధనలతో మనిషి భవిష్యత్తు వైపు అడుగులు వేస్తుంటే, మరోవైపు దశాబ్దాల నాటి సరిహద్దు వివాదాలు మరియు జాతి వివక్షలు భూగోళాన్ని రక్తసిక్తం చేస్తున్నాయి. ప్రస్తుత అంతర్జాతీయ రాజకీయ ముఖచిత్రాన్ని పరిశీలిస్తే, గతంలో ఎన్నడూ లేని విధంగా అగ్రరాజ్యాల మధ్య 'ప్రఛన్నే యుద్ధం' మళ్లీ మొదలైనట్లు కనిపిస్తోంది. కేవలం భూభాగాల కోసమే కాకుండా, ఇంధన వనరులు, వాణిజ్య మార్గాలు మరియు సాంకేతిక ఆధిపత్యం కోసం దేశాలు ఆయుధాలతో తలపడుతున్నాయి.

ముఖ్యంగా ఐరోపాలో రష్యా దూకుడు, మధ్య ప్రాచ్యంలో ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ప్రత్యక్ష పోరు, మరియు ఆసియాలో భారత్-పాక్ సరిహద్దు ఘర్షణలు ప్రపంచ శాంతిని ప్రశ్నార్థకం చేశాయి. ఈ యుద్ధాలు కేవలం యుద్ధ భూమిలో పాల్గొనే సైనికులకే పరిమితం కాకుండా, గ్లోబల్ సప్లై చైన్ (సరఫరా వ్యవస్థ)ను దెబ్బతీస్తూ



సామాన్య మానవుని ఆహార, ఇంధన అవసరాలను కూడా భారంగా మారుస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు శాంతి కోసం ప్రయత్నిస్తున్నప్పటికీ, దేశాల మధ్య పెరుగుతున్న జాతీయవాద ధోరణులు దౌత్య చర్చలకు అడ్డంకిగా మారాయి. ఈ నేపథ్యంలో, 2025లో ప్రపంచ గమనాన్ని మార్చివేసిన ప్రధాన యుద్ధాలు మరియు సంఘర్షణల వివరాలు ఇప్పుడు చూద్దాం.

రష్యా - ఉక్రెయిన్ యుద్ధం: ఈ యుద్ధం 2025లో నాలుగో ఏట అడుగుపెట్టింది. రష్యా తన బలగాలను ఉక్రెయిన్ తూర్పు సరిహద్దుల్లో మరింత కేంద్రీకరించగా, ఉక్రెయిన్ పాశ్చాత్య దేశాల నుంచి అందిన అత్యాధునిక క్షిపణులతో రష్యాలోని కీలక ఇంధన కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంది. ఈ యుద్ధం వల్ల యూరప్ ఖండం రక్షణ వ్యయం విపరీతంగా పెరగడమే కాకుండా, ప్రపంచ ఇంధన మరియు ఆహార గొలుసు పూర్తిగా దెబ్బతింది.

అమెరికాలో ప్రభుత్వం మారిన తర్వాత ఉక్రెయిన్‌కు అందే సహాయంలో కొన్ని మార్పులు వచ్చాయి. దీనివల్ల యుద్ధాన్ని శాంతి వైపు మళ్లించే ప్రయత్నాలు జరిగాయి. అయినప్పటికీ, సరిహద్దు ప్రాంతాల్లో నిరంతరం దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఇది కేవలం రెండు దేశాల మధ్య పోరుగా కాకుండా, పాశ్చాత్య దేశాల ప్రజాస్వామ్యానికి మరియు రష్యా సామ్రాజ్యవాదానికి మధ్య జరుగుతున్న సిద్ధాంత యుద్ధంగా మారింది.

భారత్ - పాకిస్థాన్ (ఆపరేషన్ సిందూర్) :

మే 2025లో జమ్మూ కాశ్మీర్‌లోని ఉగ్ర దాడులకు ప్రతిస్పందనగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. భారత వాయుసేన మరియు ప్రత్యేక దళాలు సరిహద్దు దాటి పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాయి. ఇది రెండు అణు దేశాల మధ్య యుద్ధ మేఘాలు కమ్మేలా చేసింది.పాకిస్థాన్ అంతర్గతంగా ఆర్థికంగా దిగజారి ఉన్నప్పటికీ, సరిహద్దుల్లో కాల్పుల విరమణను ఉల్లంఘిస్తూనే ఉంది. భారత ప్రభుత్వం తన సరిహద్దు భద్రత కోసం అత్యధునిక డ్రోన్ నిఘా వ్యవస్థలను మరియు క్షిపణి రక్షణ వ్యవస్థలను (ఎస్ -400) పూర్తిస్థాయిలో వినియోగించింది. ప్రస్తుతానికి ఉద్రిక్తతలు కొంత తగ్గినప్పటికీ, రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి.

అఫ్ఘానిస్థాన్ -పాకిస్థాన్ సరిహద్దు పోరు:

అఫ్ఘానిస్థాన్‌ను పాలిస్తున్న తాలిబన్లకు మరియు పాకిస్థాన్ సైన్యానికి మధ్య 2025లో ఘర్షణలు తీవ్రమయ్యాయి. సరిహద్దు రేఖ అయిన 'డ్యూరాండ్ లైన్' విషయంలో తలెత్తిన వివాదం సాయుధ పోరుకు దారితీసింది. అఫ్ఘానిస్థాన్ భూభాగం నుండి పాకిస్థాన్‌పై దాడులు చేస్తున్న ఉగ్రవాద ముఠాలకు తాలిబన్లు మద్దతు ఇస్తున్నారని పాకిస్థాన్ ఆరోపిస్తోంది.దీనివల్ల సరిహద్దు వాణిజ్యం పూర్తిగా నిలిచిపోయింది. పాకిస్థాన్ వైపు ఉన్న గిరిజన ప్రాంతాల్లో హింస పెరగడంతో వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఒకప్పుడు తాలిబన్లకు మద్దతు ఇచ్చిన పాకిస్థాన్, ఇప్పుడు వారితోనే ప్రత్యక్ష యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది దక్షిణ ఆసియాలో భద్రతా సవాళ్లను మరింత పెంచింది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి
మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## సిగరెట్లపై సుంకం పెంపును పునఃపరిశీలించండి

ప్రభుత్వాన్ని కోరిన టిఐఐ



న్యూఢిల్లీ, 1 జనవరి 2026: పన్నుల మార్పు ప్రక్రియ మొత్తం ఆదాయ తటస్థంగా ఉంటుందని ప్రభుత్వం గతంలో పలుమార్లు ప్రకటించినప్పటికీ... 31 డిసెంబర్ 2025న ప్రకటించిన కస్టమ్స్ సుంకాల పెంపును చూసి తీవ్ర దిగ్భ్రాంతికి గురైనట్లు ది టొబాకో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా తెలిపింది.ఇంత భారీ పెంపు... పరిశ్రమపై ఆధారపడిన లక్షలాది మంది రైతులు, ఎంఎస్ఎంఈలు, చిల్లర వ్యాపారులు, స్థానిక విలువ గొలుసులకు తీవ్ర నష్టాన్ని, కష్టాలను కలిగిస్తుంది. చట్టబద్ధమైన జాతీయ సంస్థలను దెబ్బతీయడంతో పాటు, అక్రమ పరిశ్రమకు ఇది భారీ ఊతమిస్తుంది.దేశంలో విక్రయించే ప్రతి 3 చట్టబద్ధమైన సిగరెట్లకు ఒక స్మగ్లింగ్/అక్రమ సిగరెట్ అమ్ముడవుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ భారీ పన్ను పెంపు అక్రమ, చట్టవిరుద్ధ కార్యకలాపాలను మరింత పెంచుతుంది. ఇది ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించడమే కాకుండా, సంఘ విద్రోహ కార్యకలాపాలను ప్రోత్సహిస్తుంది.

దేశంలో సిగరెట్లు ఇప్పటికే అత్యధిక పన్నులు ఉన్న ఉత్పత్తిగా ఉన్నాయి. మొత్తం పొగాకు వినియోగంలో చట్టబద్ధమైన సిగరెట్ల వాటా కేవలం 10% మాత్రమే అయినప్పటికీ... పొగాకు పన్ను ఆదాయంలో 80% వీటి నుండే వస్తోంది. డబ్ల్యూహెచ్ఓ () డేటా ప్రకారం, తలసరి జిడిపి శాతంగా చూస్తే, భారతదేశంలో సిగరెట్ పన్నులు ప్రపంచంలోనే అత్యధికంగా ఉన్నాయి.

## రజతోత్సవ సంవత్సరంలో స్కోడా ఆటో




ముంబై, జనవరి 01, 2026: స్కోడా ఆటో 2025 సంవత్సరాన్ని భారతదేశంలో తన ప్రయాణంలో ఇప్పటివరకు అత్యంత కీలకమైన సంవత్సరంగా గుర్తించింది. దేశంలో తన 25వ వార్షికోత్సవాన్ని అత్యంత బలమైన అమ్మకాల పనితీరుతో జరుపుకుంది. ఈ బ్రాండ్ 2025 సంవత్సరాన్ని 72,665 కార్ల అమ్మకాలతో ముగించింది, ఇది 2024లో విక్రయించిన 35,166 యూనిట్లతో పోలిస్తే సంవత్సరానికి 107% వృద్ధిని నమోదు చేసింది. ఈ అసాధారణ పనితీరు 2025ను స్కోడా ఆటో ఇండియా చరిత్రలోనే అతిపెద్ద సంవత్సరంగా నిలిపింది, ఇది ఉత్పత్తులు, మార్కెట్లు మరియు కస్టమర్ టచ్‌పాయింట్‌ల అంతటా వేగవంతమైన వృద్ధిని ప్రతిబింబిస్తుంది. ఈ చారిత్రాత్మక సంవత్సరంపై వ్యాఖ్యానిస్తూ, స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ ఆశిష్ గుప్తా ఇలా అన్నారు, "2025 సంవత్సరం మాకు ఎప్పటికీ ఒక ప్రత్యేకమైనదిగా నిలిచిపోతుంది. ఇది భారతదేశంలో మా 25వ వార్షికోత్సవాన్ని సూచిస్తుంది, మరియు ఈ సంవత్సరంలో మేము మా అత్యంత మెరుగైన మరియు విభిన్నమైన ఉత్పత్తి శ్రేణిని కలిగి ఉన్నాము. నెట్‌వర్క్ మరియు మార్కెట్ ఉనికి విషయంలో మేము ఇప్పుడు అత్యంత విస్తృత స్థాయిలో ఉన్నాము. ఇవన్నీ, మా కస్టమర్లు మాపై చూపిన నమ్మకం మరియు ప్రేమతో కలిసి, భారతదేశంలో మాకు ఇదివరకెన్నడూ లేనంత గొప్ప సంవత్సరంగా నిలిచింది. కైలాక్‌కు లభించిన అద్భుతమైన స్పందన, కోడియాక్‌పై కొనసాగుతున్న ఆదరణ, మరియు ఆక్టేవియా పునరాగమనంపై ఉన్న ఉత్సాహం, కస్టమర్లు ఈ బ్రాండ్‌తో పంచుకునే బలమైన భావోద్వేగ అనుబంధాన్ని పునరుద్ఘాటిస్తున్నాయి. దీనితో పాటు, మా ఇండియా 2.0 ప్రయాణాన్ని ప్రారంభించిన కుషాక్ మరియు స్లావియా కార్లకు కూడా స్థిరమైన డిమాండ్ కొనసాగుతోంది. మేము 2026లోకి అడుగుపెడుతున్నప్పుడు, కొత్త ఉత్పత్తి ప్రణాళిక, మరింత పదునైన అమ్మకాలు మరియు అమ్మకాల తర్వాత సేవల కార్యక్రమాలు, మరియు మా పరిధిని విస్తరించడంపై, మా కస్టమర్లకు మరింత చేరువ కావడమనే దానిపై మరింత బలమైన దృష్టితో ఈ ఊపును ముందుకు తీసుకువెళ్లడానికి మేము ఎదురుచూస్తున్నాము." అన్నారు.

## తృతీయ త్రైమాసిక ఏడాది టాటా మోటార్స్అ మ్మకాలు

26తృతీయ త్రైమాసిక లో దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో అమ్మకాలు 171,013 యూనిట్లుగా నమోదయ్యాయి, ఇది 3 25లో నమోదైన 139,829 యూనిట్లతో పోలిస్తే ఎక్కువ.

టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ లిమిటెడ్ ఎండి మరియు సిఈఓఅయిన శైలేష్ చంద్ర మాట్లాడుతూ, "25లో ప్యాసింజర్ వాహనాల పరిశ్రమ స్థిరమైన పురోగతిని సాధించింది, దీనికి ఎస్‌యువి ల పట్ల పెరుగుతున్న ప్రాధాన్యత మరియు స్వచ్ఛమైన, పర్యావరణ అనుకూల పవర్‌ట్రెయిన్‌లను వేగంగా స్వీకరించడం దోహదపడింది. టాటా మోటార్స్‌కు ఇది వరుసగా ఐదవ సంవత్సరం రికార్డు స్థాయి వార్షిక అమ్మకాలు, ఒక క్యాలెండర్ సంవత్సరంలో అత్యధికంగా 81,125 యూనిట్ల ఈవీలతో సహా మొత్తం 587,218 యూనిట్లు అమ్ముడయ్యాయి.డిసెంబర్ మరో అద్భుతమైన నెలగా నిలిచింది, మేము మా వృద్ధి పథాన్ని కొనసాగించాము..." సంవత్సరానికి 22% వృద్ధి. అదే సమయంలో, మా రిటైల్ అమ్మకాలు హోల్‌సేల్స్‌ను గణనీయంగా అధిగమించాయి, డీలర్ ఇన్వెంటరీని 18 రోజులకు తగ్గించాయి మరియు డిమాండ్-ఆధారిత వృద్ధి మరియు వివేకవంతమైన ఛానల్ హెల్త్ మేనేజ్‌మెంట్‌పై మా వ్యూహాత్మక దృష్టిని నొక్కి చెబుతున్నాయి. అన్నారు.

## టయోటా కిర్లోస్కర్ మోటార్ 3,88,801 యూనిట్ల అమ్మకాలు



బెంగళూరు, 1 టయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) 2025లో మొత్తం 3,88,801 యూనిట్ల అమ్మకాలతో అత్యధిక క్యాలెండర్ సంవత్సర అమ్మకాలను నమోదు చేసింది. ఇది 2024 క్యాలెండర్ సంవత్సరంలో విక్రయించిన 3,26,329 యూనిట్లతో పోలిస్తే 19% వృద్ధిని ప్రతిబింబిస్తుంది. డిసెంబర్ 2025 వరకు కొనసాగిన ఈ ఊపుతో సాధించిన ఈ పనితీరు, మారుతున్న వినియోగదారుల అంచనాలకు అనుగుణంగా అధిక-నాణ్యత, నమ్మకమైన మరియు సురక్షితమైన మొబిలిటీ పరిష్కారాలను అందించడంపై టికెఎం యొక్క నిరంతర దృష్టిని నొక్కి చెబుతుంది.డిసెంబర్ 2025లో, మొత్తం 39,333 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసింది, ఇది డిసెంబర్ 2024లో నమోదైన 29,529 యూనిట్లతో పోలిస్తే 33% సంవత్సరవారీ వృద్ధిని సూచిస్తుంది. డిసెంబర్ 2025లో దేశీయ అమ్మకాలు 34,157 యూనిట్లుగా ఉండగా, ఎగుమతులు 5176 యూనిట్లుగా ఉన్నాయి, మొత్తం కలిపి 39,333 యూనిట్లు. స్థిరమైన పనితీరుపై , సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ మరియు ప్రాఫిట్ ఎన్‌హాన్స్‌మెంట్ వైస్ ప్రెసిడెంట్ వరీందర్ వాధ్వా మాట్లాడుతూ, "మొత్తం మీద, 2025 టయోటాకు అర్థవంతమైన సంవత్సరంగా ఉంది, దేశీయ మరియు ఎగుమతి మార్కెట్లలో మా ఉత్పత్తులు మరియు సేవలలో బలమైన కస్టమర్ ఆమోదం ద్వారా గుర్తించబడింది, దీని ఫలితంగా సంవత్సరానికి 19% వృద్ధి చెందింది. భారత ప్రభుత్వం చేపట్టిన ప్రగతిశీల జీఎస్టీ సంస్కరణలు, వ్యూహాత్మక ఉత్పత్తి మెరుగుదలలు మరియు కొత్త మోడల్ వేరియంట్‌ల పరిచయం ద్వారా ఈ స్థిరమైన పనితీరు నడిచిందన్నారు.,

## సూచీలు స్థిర ముగింపు పొగాకు సంస్థ షేరు భారీ పతనం



దేశీయ మూలధన విపణి సూచీలు రోజంతా పరిమిత పరిధిలోనే కదిలి చివరికి స్థిరంగా ముగిశాయి. పెట్టుబడిదారులను ముందుకు నడిపించే స్పష్టమైన అంశాలు లేకపోవడంతో లావాదేవీలు మోస్తరుగా సాగాయి. ఉదయం స్వల్ప లాభాలతో ప్రారంభమైన సూచీలు మధ్యలో లాభనష్టాల మధ్య ఊగిసలాడాయి.పొగాకుపై ఫిబ్రవరి ఒకటి నుంచి నలభై శాతం వస్తు సేవల పన్ను అమలు చేయాలన్న కేంద్ర నిర్ణయం ప్రభావం చూపింది. దీంతో ప్రముఖ పొగాకు సంస్థకు చెందిన షేర్లు సుమారు తొమ్మిది శాతం మేర పడిపోయాయి. పన్ను భారంతో లాభదాయకత తగ్గుతుందన్న అంచనాలతో అమ్మకాలు పెరిగాయి.అదే సమయంలో ఆదాయ బకాయిలపై కేంద్ర మంత్రివర్గం మారటోరియం ప్రకటించడంతో ఒక టెలికాం సంస్థ షేర్లు లాభపడ్డాయి. బకాయిల భారం తాత్కాలికంగా తగ్గనుందన్న ఆశలతో ఆ షేర్లు సుమారు ఎనిమిది శాతం పెరిగాయి. రంగాల వారీగా చూసితే కొన్నింటిలో కొనుగోళ్లు, మరికొన్నింటిలో అమ్మకాలు కనిపించాయి.ముగింపులో ప్రధాన సూచీ స్వల్ప నష్టంతో నిలవగా విస్తృత సూచీ స్వల్ప లాభంతో ముగిసింది. విదేశీ కరెన్సీతో పోల్చితే రూపాయి విలువ స్థిరంగా ఉంది. అంతర్జాతీయ విపణిలో ముడిచమురు ధరలు స్వల్పంగా కదలాడగా బంగారం ధరలు ఎత్తైన స్థాయిల్లోనే కొనసాగాయి.

మార్కెట్‌లో కొన్ని భారీ కంపెనీల షేర్లు నష్టాల బాట పట్టాయి. ఆర్థిక రంగానికి చెందిన ఒక ప్రముఖ సంస్థ, వినియోగ వస్తువుల రంగానికి చెందిన మరో సంస్థతో పాటు బ్యాంకింగ్ రంగంలోని కొన్ని షేర్లపై అమ్మకాల ఒత్తిడి కనిపించింది. దీంతో ప్రధాన సూచీపై ప్రతికూల ప్రభావం పడింది.ఇతర వైపు విద్యుత్, మౌలిక వసతులు, పారిశ్రామిక రంగాలకు చెందిన కొన్ని కంపెనీల షేర్లు లాభాలతో ముగిశాయి. ప్రభుత్వ వ్యయాలు కొనసాగుతాయన్న అంచనాలు, దీర్ఘకాలిక ప్రాజెక్టులపై ఆశావహ దృక్పథం ఈ షేర్లకు మద్దతునిచ్చాయి. ఫలితంగా నష్టాలు మరింతగా పెరగకుండా కొంతమేర నియంత్రణలోకి వచ్చాయి. పెట్టుబడిదారులు ప్రస్తుతం ఆర్థిక విధానాలపై స్పష్టత కోసం ఎదురుచూస్తున్నారు. రాబోయే బడ్జెట్, వడ్డీ రేట్లపై సంకేతాలు, ప్రపంచ ఆర్థిక పరిస్థితులు మార్కెట్ దిశను నిర్ణయించనున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ అనిశ్చితి కారణంగా తాత్కాలిక పెట్టుబడులు జాగ్రత్తగా సాగుతున్నాయి.మొత్తంగా చూస్తే ఈ రోజు మార్కెట్ ప్రశాంత వాతావరణంలోనే ముగిసింది. పెద్ద ఎత్తున కొనుగోళ్లు గానీ, అమ్మకాలు గానీ కనిపించలేదు. రాబోయే రోజుల్లో దేశీయ, అంతర్జాతీయ పరిణామాలే మార్కెట్‌కు దిశానిర్దేశం చేయనున్నాయని పెట్టుబడిదారులు అంచనా వేస్తున్నారు.చిన్న, మధ్య తరహా కంపెనీల షేర్లలో కూడా మిశ్రమ ధోరణి కనిపించింది. కొన్ని రంగాల్లో మద్దతు ధరలు లభించగా, మరికొన్ని రంగాల్లో లాభాల స్వీకరణ జరిగింది. దీంతో విస్తృత మార్కెట్ మొత్తం మీద పెద్ద మార్పులు లేకుండా స్థిరంగా కొనసాగింది.విదేశీ పెట్టుబడిదారుల కదలికలు కూడా పరిమితంగానే ఉన్నాయి. ప్రపంచ విపణుల్లో స్పష్టత లేకపోవడం, అంతర్జాతీయ వడ్డీ విధానాలపై అనిశ్చితి కొనసాగడం వల్ల వారు వేచి చూసే ధోరణిని అనుసరిస్తున్నారు. దీని ప్రభావం దేశీయ మార్కెట్‌పై కూడా స్పష్టంగా కనిపించింది.

## హెచ్-1బీ వీసాల ఆలస్యం.. భారత ఉద్యోగులకు అమెజాన్ ఊరట



హెచ్-1బీ వీసా అపాయింట్‌మెంట్ కోసం వేచి చూస్తూ భారత్‌లో ఉండిపోయిన తమ ఉద్యోగులకు అమెజాన్ ఊరట కలిగించే విషయం చెప్పింది. ఐదు రోజుల ఆఫీసు నిబంధనను సడలించి, మార్చి వరకు రిమోట్‌గా పనిచేసేందుకు వెసులుబాటు కలిగించింది. ఇందుకు కొన్ని షరతులు విధించినట్లు సమాచారం. ఈ మేరకు సంబంధిత ఉద్యోగులకు అడ్వైజరీ పంపినట్టు తెలిసింది.

హెచ్-1బీపై అమెరికాలో పనిచేస్తూ వివిధ కారణాలతో భారత్ వచ్చిన అమెజాన్ ఉద్యోగులు.. వీసా అపాయింట్‌మెంట్‌లో జాప్యం కారణంగా ఇక్కడే ఉండిపోయారు. ఇలా డిసెంబర్ 13 నాటికి భారత్‌కు వచ్చి, రీషెడ్యూల్ వీసా అపాయింట్‌మెంట్ కోసం వేచిచూస్తున్న ఉద్యోగులకు ఈ ఏడాది మార్చి 2 వరకు ఇంటి నుంచే పని చేసుకునేందుకు అమెజాన్ అనుమతి ఇచ్చింది.ఈ సమయంలో కోడింగ్, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్, సంబంధిత వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకోవడం లేదా కస్టమర్లతో మాట్లాడటం వంటివి చేయకూడదని స్పష్టంగా పేర్కొన్నట్లు సమాచారం. వీటితోపాటు భారత్‌లో ఉన్న అమెజాన్ కార్యాలయాలకు వెళ్లకూడదని ఆదేశించింది.

హెచ్-1బీ వీసా అపాయింట్‌మెంట్‌లో జాప్యం కారణంగా అమెజాన్‌తో పాటు గూగుల్, యాపిల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలు సమస్యలను ఎదుర్కొంటున్నాయి. వీసా రీ-ఎంట్రీ ప్రక్రియకు నెలల సమయం పట్టే అవకాశం ఉందని, అందుకే అమెరికాను వీడి బయటకు వెళ్లొద్దని గూగుల్ ఇటీవల తన ఉద్యోగులకు సూచించిన విషయం తెలిసిందే.

## డిసెంబర్‌లో సరికొత్త రికార్డు సృష్టించిన యుపిఐ లావాదేవీలు




దేశంలో డిజిటల్ పేమెంట్స్ రోజురోజుకూ ఆదరణ పొందుతోంది. యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్) వాడకంలో భారత్ సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. తాజాగా నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన డేటా ప్రకారం.. డిసెంబర్ లో మన దేశంలో యూపీఐ ట్రాన్సాక్షన్లు భారీగా పెరిగాయి. ఒక్క నెలలోనే ఏకంగా 21.6 బిలియన్ లావాదేవీలు జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. వీటి విలువ రూ.27.97 లక్షల కోట్లుగా నమోదవ్వగా.. గతేడాదితో పోలీస్తే లావాదేవీలు 29 శాతం పెరిగింది.

యూపీఐతోపాటు పెరిగిన ఐఎంపీఎస్ ట్రాన్సాక్షన్లు 2025 నవంబర్ నెల కంటే డిసెంబరులో లావాదేవీలు పెరగడంతో.. డిజిటల్ చెల్లింపులకు ఎంత డిమాండ్ ఉందో స్పష్టంగా కనిపిస్తోంది. డిసెంబరులో రోజువారీ సగటు లావాదేవీల విలువ రూ.90,217 కోట్లుగా ఉండగా.. రోజుకు సగటున 698 మిలియన్ లావాదేవీలు జరిగాయి. యూపీఐ లాదేవీలతో పాటు ట్రాన్సాక్షన్లు కూడా పెరిగాయి. డిసెంబర్ నెలలో రూ.6.62 లక్షల కోట్ల విలువైన లావాదేవీలు జరిగాయి.

దేశంలో 709 యాక్టివ్ క్యూఆర్ కోడ్స్

ఇక దేశంలో క్యూఆర్ కోడ్స్ వినియోగం కూడా పెరిగింది. వరల్డ్ లైన్ ఇండియా రిపోర్ట్ ప్రకారం.. దేశంలో 709 మిలియన్ల యాక్టివ్ యూపీఐ క్యూఆర్ కోడ్స్ ఉన్నాయి. రూ.5 వస్తువు కొన్నా క్యూఆర్ కోడ్ పేమెంట్స్ చేస్తున్నారు. కిరాణాషాపులు, మందుల దుకాణాలు, రవాణా కేంద్రాలు, గ్రామీణ కేంద్రాల్లో స్కాన్ అండే పే ను వాడుతున్నారు. భారత్ డిజిటల్ పవర్ హౌస్ గా మారడంలో ఈ గణాంకాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి.

డిజిటల్ చెల్లింపుల విస్తరణకు ప్రభుత్వ విధానాలు, సాంకేతిక అభివృద్ధి ప్రధాన కారణాలుగా మారాయి. నగదు లావాదేవీలపై ఆధారపడే పరిస్థితి క్రమంగా తగ్గుతూ, సులభమైన మరియు భద్రమైన చెల్లింపు మార్గాల వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారు. యుపిఐ వాడకం పెరగడం వల్ల వ్యక్తుల కాదు, వ్యాపార లావాదేవీల్లో కూడా వేగం, పారదర్శకత పెరిగింది.

గ్రామీణ ప్రాంతాల్లో కూడా యుపిఐ వినియోగం వేగంగా పెరుగుతోంది. బ్యాంకింగ్ సేవలు పరిమితంగా ఉన్న ప్రాంతాల్లోనూ స్మార్ట్ ఫోన్ల అందుబాటు పెరగడంతో డిజిటల్ చెల్లింపులు సులభమయ్యాయి. రైతులు, చిన్న వ్యాపారులు, స్వయం సహాయక సంఘాలు కూడా యుపిఐ ద్వారా లావాదేవీలు నిర్వహిస్తూ ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములు అవుతున్నారు.భవిష్యత్తులో డిజిటల్ చెల్లింపులు మరింత విస్తరించే అవకాశాలు ఉన్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. కొత్త ఫీచర్లు, భద్రతా ప్రమాణాల మెరుగుదలతో యుపిఐపై వినియోగదారుల విశ్వాసం మరింత పెరుగనుంది. ఈ వృద్ధి దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ భారత్‌ను ప్రపంచ డిజిటల్ నాయకత్వం వైపు నడిపించే శక్తిగా నిలవనుంది.

## మహిళలకు కేంద్రం గుడ్‌న్యూస్.. అకౌంట్లోకి రూ.6 వేలు..



మీ ఇంట్లో గర్భిణీ మహిళలు ఉన్నారా..? కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.6 వేల వరకు ఆర్థిక సాయం పొందవచ్చు. అవును.. ఇందుకోసం కేంద్రం ఓ పథకాన్ని అమలు చేస్తోంది. వెనుకబడిన వర్గాల గర్భిణి మహిళలకు ఈ స్కీమ్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నారు.

మహిళలకు అండగా నిలిచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా అనేక పథకాలను అమలు చేస్తున్నాయి. ప్రధానంగా శిశువులకు జన్మనిచ్చే గర్భిణులకు భరోసా కల్పించేందుకు ఆర్థిక సహాయం అందిస్తున్నాయి. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి మాతృ వందన యోజన అనే పథకాన్ని అమలు చేస్తోంది. గర్భిణులు, పాలిచ్చే తల్లులకు ఆరోగ్యం, పోషకాహారాన్ని అందించడంలో భాగంగా జనవరి 1,2017న ఈ పథకాన్ని కేంద్రం ప్రారంభించింది. నేటితో పథకం ప్రారంభించి 9 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. దీని ద్వారా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల్లోని మహిళలకు రూ.6 వేల సాయం అందిస్తోంది. ఈ పథకం గురించి చాలామందికి అవగాహన లేక ఉపయోగించుకోలేకపోతున్నారు. ఎలా దరఖాస్తు చేసుకోవాలి..? అర్హతలు ఏంటి అనే విషయాలు చూద్దాం.

సాయం ఎంతంటే..?

గర్భిణీ స్త్రీలు జన్మనిచ్చే మొదటి బిడ్డకు రూ.5 వేల సాయం అందిస్తారు. రెండు విడతలుగా వీటిని అందిస్తారు. ఇందుకోసం అంగన్ వాడీ కేంద్రంలో గర్భధారణ నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. చివరి రుతుక్రమ తేదీ నుండి ఆరు నెలలలోపు అంగన్‌వాడీ కేంద్రంలో నమోదు చేసుకోవాలి. గర్భధారణ నమోదు చేసుకోగానే రూ.3 వేలు అందిస్తారు. ఇక ప్రసవం నమోదు చేసుకున్నాక రూ.2 వేలు అందిస్తారు. ఇక రెండో బిడ్డకు కూడా రూ.5 వేల వరకు సాయం పొందవచ్చు. ఒకవేళ రెండో బిడ్డ ఆడపిల్ల అయితే ఒకే విడతలో రూ.6 వేల సాయం అందిస్తారు.

అర్హతలు ఇవే..

-కనీసం 19 సంవత్సరాలు నిండి గర్భిణీ స్త్రీ అయి ఉండాలి -దరఖాస్తుదారురులు ఉద్యోగం చేస్తూ గర్భం కారణంగా వేతన నష్టం అనుభవిస్తూ ఉండాలి -బిడ్డ పుట్టిన 270 రోజుల్లోపే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది -షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన మహిళలు అయి ఉండాలి -బీపీఎల్ రేషన్ కార్డు కలిగి ఉండాలి -ఈ శ్రమ్ కార్డు ఉండాలి -ఎంజిఎన్ఆర్ఇజిఎ జాబ్ కార్డు ఉండాలి -కుటుంబ ఆదాయం సంవత్సరానికి రూ. 8 లక్షల కంటే తక్కువగా ఉండాలి -పాక్షికంగా (40%) లేదా పూర్తిగా వైకల్యం ఉన్న మహిళలు

అవసరమైన పత్రాలు

ఆధార్, బ్యాంక్ అకౌంట్, పిల్లల జనన ధృవీకరణ పత్రం, పిల్లల రోగనిరోధకత వివరాలు, ఎంసిపి/ఆర్‌సిహెచ్ఐ కార్డ్, ఎల్ఎంపి తేదీ, ఏఎన్‌సి తేదీ ఆధారాలు ఉండాలి. ఇన్‌కమ్ సర్టిఫికేట్, ఎంజిఎన్ఆర్ఇజిఎ జాబ్ కార్డు, ఈశ్రమ్ కార్డు, రేషన్ కార్డు వంటివి అప్ లోడ్ చేయాలి.

దరఖాస్తు ఎలా..?

పిఎంఎంవివైడబ్ల్యూసిడి.జిఓవి.ఐఎన్ వెబ్‌సైట్లోకి వెళ్లి వెబ్‌సైట్లోకి వెళ్లి ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చు. డాక్యుమెంట్స్, బ్యాంక్ వివరాలన్నీ అప్ లోడ్ చేయాల్సి ఉంది. ఆ తర్వాత అధికారులు ధృవీకరించి మీకు అకౌంట్లో డబ్బులు విడతల వారీగా జమ చేస్తారు. ఇక అంగన్ వాడీలు, ప్రభుత్వ కార్యాలయాలను సంప్రదించి ఆఫ్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

ఈ పథకం ద్వారా గర్భిణీ మహిళల ఆరోగ్య సంరక్షణకు పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. గర్భధారణ సమయంలో అవసరమైన పోషకాహారం, వైద్య పరీక్షలు, విశ్రాంతి వంటి అంశాలపై ఆర్థిక భారం తగ్గించడమే ఈ సహాయ లక్ష్యం. సరైన సమయంలో నమోదు చేసుకుని, వైద్య సూచనలు పాటించడం ద్వారా తల్లి, బిడ్డ ఇద్దరి ఆరోగ్యం మెరుగుపడే అవకాశాలు పెరుగుతున్నాయి.

ప్రధాన మంత్రి మాతృ వందన యోజన మహిళల సాధికారతకు కూడా దోహదపడుతోంది. నేరుగా బ్యాంక్ ఖాతాలోకి సాయం అందించడం వల్ల మధ్యవర్తిత్వం లేకుండా లబ్ధి చేరుతోంది. దీంతో మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం, ప్రభుత్వ పథకాలపై నమ్మకం పెరుగుతోంది. ముఖ్యంగా పేద, వెనుకబడిన వర్గాలకు చెందిన మహిళలకు ఇది కీలక సహాయంగా నిలుస్తోంది.

గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య వ్యత్యాసం తగ్గించడంలోనూ ఈ పథకం ఉపయోగపడుతోంది. అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కార్యకర్తల ద్వారా అవగాహన పెంచడంతో ఎక్కువ మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకునే అవకాశం ఉంది. అర్హత ఉన్న ప్రతి గర్భిణీ మహిళ ఈ సాయాన్ని పొందేలా సమాచారం పంచుకోవడం సమాజ బాధ్యతగా

## భారీగా పెరిగిన గ్యాస్ ధరలు



కొత్త సంవత్సరం వేడుకల్లో ఉన్న సామాన్యులకు, వ్యాపారులకు చమురు సంస్థలు షాక్ ఇచ్చాయి. 2026 నూతన సంవత్సరం మొదటి రోజే వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలను భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. దేశవ్యాప్తంగా 19 కిలోల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరను సుమారు రూ. 111 మేర పెంచారు. ఈ కొత్త ధరలు ఈ రోజు (జనవరి 1, 2026) నుంచే అమలులోకి వచ్చాయి. అయితే, గృహిణులకు ఊరటనిస్తూ 14.2 కిలోల డొమెస్టిక్ (ఇంటి అవసరాలకు వాడే) గ్యాస్ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు చేయలేదు.

నగరాల వారీగా గ్యాస్ ధరలు:

దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధర రూ. 111 పెరిగి రూ. 1691.50కి చేరింది. ముంబైలో ఈ ధర రూ. 1642.50గా ఉండగా, చెన్నైలో రూ. 1849.50కి చేరింది. ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే, హైదరాబాద్‌లో కమర్షియల్ సిలిండర్ ధర రూ. 111 పెరుగుదలతో ఏకంగా రూ. 1912.50కి చేరుకుంది. ఈ పెంపుతో హోటళు ,, రెస్టారెంట్లు మరియు టిఫిన్ సెంటర్లలో ఆహార పదార్థాల ధరలు పెరిగే అవకాశం ఉంది, ఇది పరోక్షంగా సామాన్యులపై భారం మోపనుంది.

తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు (జనవరి 1, 2026): గ్యాస్ ధరలు పెరిగినప్పటికీ, వాహనదారులకు మాత్రం కాస్త ఊరట లభించింది. ఈ రోజు పెట్రోల్, డీజిల్ ధరలలో చెప్పుకోదగ్గ మార్పులేవీ లేవు. హైదరాబాద్‌లో పెట్రోల్ ధర లీటరుకు రూ. 107.41 వద్ద స్థిరంగా కొనసాగుతోంది. అలాగే, డీజిల్ ధర లీటరుకు రూ. 95.65గా ఉంది. గత కొన్ని రోజులుగా ఇక్కడ ధరల్లో మార్పు లేదు. విజయవాడలో పెట్రోల్ ధర లీటరుకు సుమారు రూ. 109.37 (కొన్ని ప్రాంతాల్లో రూ. 109.38)గా ఉంది. డీజిల్ ధర లీటరుకు రూ. 97.22 వద్ద ఉంది. మొత్తానికి, కొత్త సంవత్సరం గృహ వినియోగదారులకు, వాహనదారులకు పాత ధరలతోనే స్వాగతం పలికినా, చిన్న వ్యాపారులకు మాత్రం గ్యాస్ ధరల పెంపు ఆందోళన కలిగిస్తోంది.

కమర్షియల్ గ్యాస్ ధరల పెంపు చిన్న, మధ్య తరహా వ్యాపారులపై ప్రత్యక్ష ప్రభావం చూపనుంది. హోటళ్లు, బేకరీలు, క్యాంటీన్లు, టిఫిన్ సెంటర్లు వంటి వ్యాపారాలు ప్రధానంగా కమర్షియల్ సిలిండర్లపై ఆధారపడటం వల్ల వారి ఖర్చులు ఒక్కసారిగా పెరుగుతాయి. దీని ప్రభావంగా ఆహార పదార్థాల ధరలు పెరిగే అవకాశం ఉండటంతో వినియోగదారులపై కూడా భారం పడే పరిస్థితి కనిపిస్తోంది.వ్యాపార రంగం ఇప్పటికే ముడి సరుకుల ధరలు, అద్దెలు, కార్మిక వ్యయాల పెరుగుదలతో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో గ్యాస్ ధరల పెంపు మరో అదనపు భారంగా మారింది.

## ఈమ్మకాలలో కియా ఇండియా 105% వార్షిక వృద్ధి



న్యూఢిల్లీ, ఇండియా, 01 జనవరి 2026: కియా ఇండియా, ప్రముఖ మాస్-ప్రీమియం కార్ల తయారీ సంస్థ, క్యాలెండర్ ఇయర్ (సివై) 2025ను అత్యుత్తమ పనితీరుతో ముగించింది. మొత్తం టోకు అమ్మకాలు 280,286 యూనిట్లకు చేరుకొని, సివై 2024లో నమోదు చేసిన 245,000 యూనిట్లతో పోలిస్తే 15% వార్షిక వృద్ధిని సాధించింది. ఈ స్థిరమైన పనితీరు కస్టమర్-కేంద్రీకృత వ్యూహం, నిరంతర ఉత్పత్తి ఆవిష్కరణలు, బలమైన మార్కెట్ డిమాండ్ మరియు అనుకూల వ్యాపార వాతావరణం ద్వారా ముందుకు సాగుతోందని స్పష్టం చేస్తుంది.

ఈ సంవత్సరం బలమైన పనితీరుతో ముగిసింది. 18,659 యూనిట్ల అమ్మకాలతో, సంస్థ స్థాపన తర్వాత అత్యుత్తమ డిసెంబర్‌ను నమోదు చేసింది. ఇది డిసెంబర్ 2024లోని 8,957 యూనిట్లతో పోలిస్తే 105% వార్షిక వృద్ధిని సూచిస్తుంది. ఈ ఫలితాలు సంస్థ యొక్క కస్టమర్-కేంద్రీకృత దృష్టి మరియు మెరుగవుతున్న వినియోగదారుల మనోభావాల వల్ల సాధ్యమయ్యాయి.

పనితీరు మరియు భవిష్యత్ భవిష్యత్ ప్రణాళికలపై . అతుల్ సూద్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, సేల్స్ & మార్కెటింగ్ హ్యూర్ళ్యూఢ/ఖ్రష్ట "కియా ఇండియాకు 2025 సంవత్సరం స్థిరమైన మరియు నిరంతర వృద్ధిని సూచించే ఏడాదిగా నిలిచింది. కరెన్స్ క్లావిస్ మరియు కరెన్స్ క్లావిస్ ఋశ్ర వంటి వ్యూహాత్మక ప్రోడక్టు ఆవిష్కరణలు, సెల్టోస్, కారెన్స్ మరియు సోనెట్ వంటి కీలక మాస్-సెల్లింగ్ మోడళ్లలో ట్రిమ్ ఆప్టిమైజేషన్, అలాగే అమ్మకాలు, సేవలు మరియు కస్టమర్ ఎంగేజ్‌మెంట్‌లో సాధించిన కార్యాచరణ సామర్థ్యాలు ఈ వృద్ధికి ప్రధాన ప్రేరక శక్తులుగా నిలిచాయి. అనుకూల స్థూల ఆర్థిక పరిస్థితులు మరియు వినియోగదారులకు అనుకూలమైన జీఎస్టీ ఫ్రేమ్‌వర్క్‌తో సహా ప్రభుత్వ విధానాల మద్దతు ఈ కార్యక్రమాలకు మరింత బలం చేకూర్చి, సానుకూల వినియోగదారుల మనోభావాలను పెంపొందించింది. 2026ను దృష్టిలో ఉంచుకుని, డైనమిక్ మార్కెట్ వాతావరణంలో స్థిరమైన వృద్ధిని కొనసాగించేందుకు, మా ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోలో విలువ ఆధారిత సమర్పణలను విస్తరించడం మరియు బ్రాండ్ యాజమాన్య అనుభవాన్ని మరింత బలోపేతం చేయడంపై కియా ఇండియా దృష్టి సారిస్తోంది," అని తెలిపారు.

## హ్యుందాయ్ మోటార్ ఎండి - సిఈఓగా తరుణ్ గార్గ్ బాధ్యతలు



గురుగ్రామ్ జనవరి 01, 2026: హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ తరుణ్ గార్గ్ అధికారికంగా మేనేజింగ్ డైరెక్టర్ & చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించారని ప్రకటించింది, ఇది జనవరి 01, 2026 నుండి అమలులోకి వస్తుంది. ఈ చారిత్రాత్మక మైలురాయి 29 సంవత్సరాల క్రితంహ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ప్రారంభమైనప్పటి నుండి ఒక భారతీయ జాతీయుడు హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ కి నాయకత్వం వహించడం ఇదే మొదటిసారి – ఇది భారతదేశ నాయకత్వంపై హ్యుందాయ్ మోటార్ గ్రూప్ యొక్క విశ్వాసానికి మరియు ప్రపంచ ఆటోమోటివ్ ల్యాండ్‌స్కేప్‌లో మన దేశం యొక్క పెరుగుతున్న వ్యూహాత్మక ప్రాముఖ్యతకు నిదర్శనం. మూడు దశాబ్దాలకు పైగా ఆటోమోటివ్ అనుభవంతో, భారతదేశంలోహ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ యొక్క రెండవ దశ వృద్ధికి నాయకత్వం వహించడానికి గార్గ్ సరైన నైపుణ్యాన్ని తీసుకువస్తున్నారు.

భారతదేశ ఆటోమోటివ్ పరిశ్రమ ఆవిష్కరణ, స్థిరత్వం మరియు అభివృద్ధి చెందుతున్న కస్టమర్ ఆకాంక్షల ద్వారా నడిచే ఉత్తేజకరమైన మలుపులో ఉంది. మా మూడు దశాబ్దాల సుదీర్ఘ ప్రయాణంలో ఈ నిర్ణయాత్మక సమయంలో హ్యుందాయ్ మోటార్ ఇండియాకు నాయకత్వం వహించడం అసాధారణ గౌరవం. స్థిరమైన వృద్ధి, సాంకేతిక నాయకత్వం మరియు సాటిలేని కస్టమర్ ఆనందం వైపు హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ పరివర్తనను వేగవంతం చేస్తూ మా బలమైన పునాదిపై నిర్మించడమే నా దృష్టి. మేక్ ఇన్ ఇండియా పట్ల మా నిబద్ధతను బలోపేతం చేయడం మరియు హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ను ఎగుమతులకు ప్రపంచ కేంద్రంగా ఉంచడం మేము కొనసాగిస్తాము. మానవత్వానికి పురోగతి అనే హ్యుందాయ్ యొక్క ప్రపంచ దృష్టితో సమలేఖనం చేయబడి, మేము హ్యుందాయ్ యొక్క వారసత్వాన్ని బలోపేతం చేస్తాము మరియు ప్రజలను శక్తివంతం చేయడమే కాకుండా కమ్యూనిటీలను అనుసంధానించే మరియు జీవితాలను సుసంపన్నం చేసే అర్థవంతమైన మొబిలిటీ పరిష్కారాలను సృష్టిస్తాము. భవిష్యత్తును నిర్మించడం మనది మరియు నేను హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ను చురుకుదనం, దృఢ నిశ్చయం మరియు ఉద్దేశ్యంతో నడిపించడానికి కట్టుబడి ఉన్నాను. అన్నారు.

## ఫిబ్రవరి 1 నుంచి సిగరెట్లపై 'టాక్స్' టెర్రర్




న్యూఢిల్లీ : ధూమపాన ప్రియులకు భారీ షాకిచ్చింది కేంద్ర ప్రభుత్వం. వచ్చే రోజుల్లో వారిపై పడనున్న సెస్సును బట్టీ చూస్తుంటే.. వారు పొగాకు సేవించకుండానే గుండెలదిరిపోయేలా ఉన్నాయి. అంతగా పొగాకు, పాన్ మసాలా ఉత్పత్తులపై సెస్ విధించనుంది కేంద్ర ప్రభుత్వం.ధూమపాన ప్రియులకు కేంద్రం షాక్..

ఫిబ్రవరి 1 నుంచి పొగాకు, పాన్ మసాలా ఉత్పత్తులపై పాత పన్ను రద్దు చేస్తూ కొత్త ఎక్సైజ్ డ్యూటీని విధిస్తోంది కేంద్రం. ఈ మార్పు వల్ల సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల ధరలు ఫిబ్రవరి 1 నుంచి పెరిగే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని జనవరి ఫస్ట్ నాడు అధికారికంగా ప్రకటించింది.

**పాతపన్ను రద్దు చేస్తూ కొత్త ఎక్సైజ్ డ్యూటీ..**

ఇది వరకు పొగాకు ఉత్పత్తులపై 28 శాతం జీఎస్టీతో పాటు కంపన్సేషన్ సెస్ విధిస్తుండగా.. ఈ సెస్ మార్చి 2026 లోపు ముగియనుంది. దీని వల్ల టుబాకో ప్రోడక్ట్స్ ధరలు తగ్గే అవకాశముండటంతో.. ప్రభుత్వం కొత్త ఎక్సైజ్ డ్యూటీని ప్రవేశపెట్టబోతోంది.

సిగరెట్ పొడవు, ఫిల్టర్ రకాన్ని బట్టీ మారే సెస్

వెయ్యి సిగరెట్లపై రూ. 2050 నుంచి రూ. 8500 మేర ఎక్సైజ్ డ్యూటీ విధించనున్నారు. ఇది సిగరెట్ పొడవు, ఫిల్టర్ రకం మీద ఆధారపడి ఉంటుంది. కొన్ని రిపోర్టుల ప్రకారం ఈ పరిధి రూ. 2700 నుంచి రూ. 11 వేల వరకూ ఉండొచ్చని అంచనా.

**తక్కువ ధర సిగరెట్లపై అధిక ప్రభావం పడే అవకాశం**

ఈ మార్పు కారణంగా సిగరెట్ ధరలు ఎలా పెరుగుతాయని చూస్తే.. తక్కువ ధర సిగరెట్లపై ప్రభావం ఎక్కువగా ఉండేలా కనిపిస్తోంది. ప్రీమియం బ్రాండ్ల మీద తక్కువగా ఉండేలా తెలుస్తోంది. ఉదాహరణకు రూ. 10 కి అమ్మే సిగరెట్ లూస్ సేల్ మీద రెండు రూపాయల నుంచి పది రూపాయల వరకూ పెరిగే ఛాన్సుంది.

**చౌకగా లభించే సిగరెట్లు రూ. 18 నుంచి రూ. 25కి పెరొగొచ్చని అంచనా**

కొన్ని అంచనాల ప్రకారం చౌకగా లభించే సిగరెట్లు రూ. 18 నుంచి రూ. 25- 30 వరకూ పెరగొచ్చని తెలుస్తోంది. అయితే కొన్ని అంచనాల ప్రకారం ఒక సిగరెట్ ధర.. రూ. 72 వరకూ పెరగొచ్చని కూడా అంటున్నారు. కానీ అదేమంత వాస్తవం కాదన్న మాట కూడా వినిపిస్తోంది.

## డిసెంబర్‌లో 6 శాతం పెరిగిన జీఎస్టీ వసూళ్లు..




దేశంలో జీఎస్టీ వసూళ్లు రికార్డు స్థాయికి చేరాయి. భారత ప్రభుత్వం ఇవాళ విడుదల చేసిన తాత్కాలిక డేటా ప్రకారం, డిసెంబర్ 2025లో గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ు కరణ రూ.1,74,550 కోట్లు (సుమారు రూ.1.75 లక్షల కోట్లు)గా నమోదైంది. గత సంవత్సరం డిసెంబర్‌తో పోలిస్తే వసూళ్లు 6.1 శాతం పెరిగాయి. 2025లోని కొన్ని నెలల్లో, ముఖ్యంగా సెప్టెంబర్ 22 నుంచి అమలైన జీఎస్టీ 2.0 రేటు సరళీకరణ తర్వాత వృద్ధి కాస్త మందగించినట్లు కనిపించింది. అయినా డిసెంబర్ నాటికి జీఎస్టీ వసూళ్లు యథాస్థితికి వచ్చాయి. గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో జీఎస్టీ సేకరణ రికార్డు స్థాయిలో రూ.22.08 లక్షల కోట్లకు చేరుకుంది. ఈ వృద్ధి భారత ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి సానుకూల సంకేతమని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.ఇవి జోడించడానికి సరిపోయే కొన్ని పంక్తులుపెరుగుతున్న జీఎస్టీ వసూళ్లు దేశీయ వినియోగం, వ్యాపార కార్యకలాపాలు పుంజుకుంటున్నాయని సూచిస్తున్నాయి.పన్ను నెట్ విస్తరణ, డిజిటల్ లావాదేవీల పెరుగుదల కూడా ఈ వృద్ధికి తోడ్పడినట్లు నిపుణులు చెబుతున్నారు.రాబోయే నెలల్లో పండుగల సీజన్ ప్రభావంతో జీఎస్టీ వసూళ్లు మరింత మెరుగయ్యే అవకాశం ఉందని అంచనా.ఈ ఆదాయం మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలకు మరింత బలాన్నిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.




# కేరళలో ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ మధ్య ఫిక్స్‌డ్ మ్యాచ్



**● త్వరలో వారి ఆటలకు ముగింపు పలుకుదాం ● తిరువనంతపురం కొత్త మేయర్ వీ.వి. రాజేశ్‌కు అభినందనలు**
**● వికసిత తిరువనంతపురంపై ప్రజల విశ్వాసమే బీజేపీ విజయానికి కారణం**
**● ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ పాలనపై అవినీతి ఆరోపణలు ● సామాజిక మాధ్యమంలో ప్రధాని మోడీ**

తిరువనంతపురం కేరళ అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాని మోదీ కీలక కామెంట్స్ చేశారు. కేరళలో ఎల్డీఎఫ్, యూడీఎఫ్ మధ్య ఫిక్స్ మ్యాచ్ నడుస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. ఆ మ్యాచ్కు త్వరలో తెరపడనుందని తెలిపారు. ఈ మేరకు తిరువనంతపురం కార్పొరేషన్ మేయర్ వీ.వి. రాజేశ్కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లేఖ రాశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఘనవిజయం సాధించిన వేళ, తిరువనంతపురం కార్పొరేషన్ కొత్త మేయర్గా ఎన్నికైన రాజేశ్కు అభినందన లేఖ పంపారు మోదీ.దాన్ని రాజేశ్ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు రాజేశ్. అందులో మేయర్తో పాటు డిప్యూటీ మేయర్గా ఎన్నికైన జి.ఎస్. ఆశా నాథ్ను కూడా ప్రధాని మోదీ అభినందించారు. 2026 సంవత్సర ఆరంభంలో, పండుగ వాతావరణంలో తిరువనంతపురం నగరంలో చరిత్ర సృష్టించారని కొనియారు. రాజేశ్ మేయర్గా, ఆశాజీ డిప్యూటీ మేయర్గా ప్రమాణ స్వీకారం చేయడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని మోదీ తెలిపారు.

**పద్మనాభ స్వామి ఆశీస్సులతో!**

తిరువనంతపురం నగరానికి ప్రత్యేక స్థానం ఉందని ప్రధాని గుర్తుచేశారు. ప్రతిమలయాళీ హృదయంలో గర్వస్థానాన్ని కలిగిన నగరమని అన్నారు. శ్రీ పద్మనాభస్వామి ఆశీస్సులతో, కేరళ రాజధానిగా, ఆలోచనాపరులు, సామాజిక సంస్కర్తలు, కళాకారులు, కవులు, సంగీతకారులు, సాంస్కృతిక మహనీయులను అందించిన నగరంగా వరి?ంచారు. అలాంటి నగరం బీజేపీకి ఆశీర్వాదం ఇవ్వడం ఎంతో వినయాన్ని కలిగిస్తోందని మోదీ పేర్కొన్నారు.'వికసిత తిరువనంతపురం'కు ప్రజల మద్దతు ఎన్నికల ప్రచార సమయంలో బీజేపీ ప్రతిపాదించిన వికసిత తిరువనంతపురం విధానం నగర ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించిందని ప్రధాని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, దేశంలోని పలు రాష్ట్రాల్లో పట్టణాభివృద్ధికి చేసిన ప్రయత్నాలు ప్రజలకు నమ్మకం కలిగించాయని చెప్పారు. అందుకే అన్ని వర్గాల ప్రజలు బీజేపీకి మద్దతుగా నిలిచారని వెల్లడించారు.ఎల్డీఎఫ్ యూడీఎఫ్పై తీవ్ర విమర్శలు దశాబ్దాలుగా కేరళ రాజకీయాలను ఎల్డీఎఫ్, యూడీఎఫ్ కూటములే ఏలుతున్నాయని, వారి పాలనలో అవినీతి, హింసా సంస్కృతి పెరిగిందని ఆరోపించారు. ప్రతికూల పరిస్థితులు, శత్రుత్వం, హింస ఉన్నప్పటికీ బీజేపీ కార్యకర్తలు ధైర్యంగా ప్రజల సమస్యలను లేవనెత్తారని తెలిపారు. దేశం ముందు అన్న సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని చెప్పారు. ఆ పోరాటంలో కోల్పోయిన కార్యకర్తల ఆశీస్సులు రాజేశ్పై ఉన్నాయని నమ్ముతున్నట్లు మోదీ తెలిపారు.

**ఫిక్స్ మ్యాచ్కు ముగింపు సమీపంలో ఉంది:** మోదీ కేరళలో ఎల్డీఎఫ్, యూడీఎఫ్ మధ్య 'ఫిక్స్ మ్యాచ్' నడుస్తోందని ప్రధాని ఆరోపించారు. దిల్లీలో మిత్రులుగా, కేరళలో ప్రత్యర్థులుగా నటించే ఈ రెండు కూటముల రాజకీయాలకు ప్రజలు విసిగిపోయారని అన్నారు. అందుకే ఆ ఫిక్స్ మ్యాచ్కు త్వరలో తెరపడనుందని జోస్యం చెప్పారు. యువత, మహిళలు కొత్త రాజకీయ ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. జాతీయవాదంతో కూడిన అభివృద్ధి, అవినీతి లేని పాలన, తృప్తిపరిచే విధానాలకు దూరమైన పరిపాలన కోరుకుంటున్నారని అన్నారు.

**బీజేపీకి దిశానిర్దేశక మైలురాయి :** డిసెంబర్ 26వ తేదీన జరిగిన మేయర్ ఎన్నికల్లో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, కొడుంగనూరు వార్డు కౌన్సిలర్ వీ.వి. రాజేశ్ 51 ఓట్లతో విజయం సాధించారు. బీజేపీకి చెందిన 50 మంది కౌన్సిలర్లు, ఒక స్వతంత్ర కౌన్సిలర్ మద్దతుతో ఆయన మేయర్గా ఎన్నికయ్యారు. యూడీఎఫ్ అభ్యర్థి కేఎస్ సబరీనాథన్కు 17 ఓట్లు, ఎల్డీఎఫ్ అభ్యర్థి ఆర్పీ శివాజీకి 29 ఓట్లు వచ్చాయి. అదే రోజు జీఎస్ ఆశా నాథ్ డిప్యూటీ మేయర్గా ఎన్నికయ్యారు. ఈ విజయం కేరళ పట్టణ రాజకీయాల్లో బీజేపీకి దిశానిర్దేశక మైలురాయిగా మారిందని చెప్పాలి.తిరువనంతపురం విజయాన్ని ఇప్పటికే కేరళ రాజకీయాల్లో ఒక కీలక మలుపుగా అభివరి?ంచారు మోదీ. అదుతే విజయాన్ని సాధించినందుకు ఆయన కేరళ బీజేపీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ కార్యకర్తలే పార్టీకి బలం అని, వారందరి పట్ల తాను గర్వపడుతున్నానని అన్నారు. కేరళ అభివృద్ధి ఆకాంక్షలను బీజేపీ మాత్రమే నెరవేర్చగలదని ప్రజలు విశ్వసించారని చెప్పారు. అందుకే బీజేపీ నగర అభివృద్ధికి కృషి చేస్తుందని, ప్రజల జీవన సౌలభ్యాన్ని మరింత పెంచుతుందని అన్నారు.

# భారత్-పాక్ అణు వివరాల మార్పిడి



**● పాక్ జైళ్లలో ఎంతమంది భారతీయులున్నారంటే? ● 35ఏళ్ల సంప్రదాయాన్ని కొనసాగించిన దౌత్యవేత్తలు**
**● 167 మంది భారతీయ మత్స్యకారులు, పౌరులను వెంటనే విడుదల చేయాలని భారత్ డిమాండ్**

న్యూఢిల్లీః భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య దశాబ్దాలుగా పాటిస్తున్న ఒక కీలక ఆనవాయితీని ఈ ఏడాది కూడా కొనసాగించాయి. కొత్త సంవత్సరం (జనవరి 1) సందర్భంగా ఇరు దేశాలు తమ అణు కేంద్రాల జాబితాలను పరస్పరం మార్చుకున్నాయి. గురువారం దిల్లీ, ఇస్లామాబాద్‌లోని దౌత్య మార్గాల ద్వారా ఈ ప్రక్రియ ఏకకాలంలో జరిగింది. యుద్ధం వచ్చినా సరే, ఒకరి అణు కేంద్రాలపై మరొకరు దాడులు చేసుకోకూడదన్న నిబంధన ఇందులో ఉంది. దీంతో పాటు జైళ్లలో ఉన్న ఖైదీల జాబితాలను కూడా ఇరు దేశాలు ఇచ్చిపుచ్చుకున్నాయి. మే నెలలో జరిగిన సైనిక ఘర్షణల తర్వాత సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నప్పటికీ, ఈ ఒప్పందాన్ని అమలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

ఏంటీ ఒప్పందం? ఎప్పటి నుంచి అమలు?

భారత్, పాకిస్థాన్ మధ్య 1988 డిసెంబర్ 31న ఒక కీలక ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం, ఇరు దేశాలు తమ అణు కేంద్రాలు, అణు రియాక్టర్ల వివరాలను ఒకరికొకరు తెలియజేయాలి. యుద్ధం వంటి క్లిష్ట పరిస్థితులు వచ్చినా సరే, ఈ అణు కేంద్రాలపై దాడులు చేయకూడదని ఈ ఒప్పందం స్పష్టం చేస్తోంది. ఈ ఒప్పందం 1991 జనవరి 27న అమల్లోకి వచ్చింది. 1992 జనవరి 1న తొలిసారిగా ఇరు దేశాలు జాబితాలను మార్చుకున్నాయి. అప్పటి నుంచి ప్రతి ఏటా జనవరి 1న ఈ ప్రక్రియ నిరాటంకంగా కొనసాగుతోంది. తాజా మార్పిడితో వరుసగా 35వ సారి ఈ ఆనవాయితీని పాటించినట్లైంది. గురువారం విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించింది.

ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్ : ఈసారి జాబితాల మార్పిడి ఉద్రిక్త పరిస్థితుల మధ్య జరిగింది. ఈ ఏడాది మే నెలలో పహల్గాంలో ఉగ్రదాడి జరిగింది. దీనికి దీటుగా భారత్ ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్‌పై విరుచుకుపడింది. మే 7 నుంచి 10 వరకు జరిగిన ఈ సైనిక ఘర్షణలతో ఇరు దేశాల మధ్య సంబంధాలు పూర్తిగా స్తంభించిపోయాయి. సంబంధాలు ఇంతలా దెబ్బతిన్నప్పటికీ, అణు కేంద్రాల జాబితా మార్పిడి ఆగకపోవడం విశేషం.

ఖైదీల జాబితా కూడా : అణు కేంద్రాల వివరాలతో పాటు, ఒకరి జైళ్లలో ఉన్న మరొకరి ఖైదీల వివరాలను కూడా ఇరు దేశాలు మార్చుకున్నాయి. 2008లో కుదిరిన కాన్సులర్ యాక్సెస్ ఒప్పందం ప్రకారం ఇది జరుగుతుంది. ప్రతి ఏటా జనవరి 1, జూలై 1 తేదీల్లో, అంటే ఏడాదికి రెండుసార్లు ఈ వివరాలు ఇస్తారు. గురువారం భారత్ తన జైళ్లలో ఉన్న పాకిస్థానీల వివరాలను ఆ దేశానికి అందించింది. అలాగే పాకిస్థాన్ కూడా తన కస్టడీలో ఉన్న భారతీయుల వివరాలను దిల్లీకి పంపింది.

ఎవరి దగ్గర ఎంతమంది?

విదేశాంగ శాఖ వెల్లడించిన గణాంకాల ప్రకారం, ప్రస్తుతం భారత జైళ్లలో 391 మంది పాక్ పౌరులు ఉన్నారు. వీరితో పాటు 33 మంది పాక్ మత్స్యకారులు కూడా ఉన్నారు. వీరి వివరాలను భారత్ పాకిస్థాన్‌కు అందించింది. పాక్ జైళ్లలో 58 మంది భారతీయ పౌరులు, 199 మంది భారతీయ మత్స్యకారులు బందీలుగా ఉన్నట్లు ఆ దేశం జాబితా ఇచ్చింది.

పాక్‌కు భారత్ గట్టి వార్నింగ్ : ఈ సందర్భంగా పాకిస్థాన్‌కు భారత్ కొన్ని కీలక డిమాండ్లు చేసింది. పాక్ జైళ్లలో శిక్షా కాలం పూర్తయిన 167 మంది భారతీయ మత్స్యకారులు, పౌరులను తక్షణమే విడుదల చేయాలని భారత్ డిమాండ్ చేసింది. వారిని వెంటనే స్వదేశానికి పంపించే ఏర్పాట్లు చేయాలని కోరింది. అలాగే మరో 35 మంది ఖైదీలకు వెంటనే కాన్సులర్ యాక్సెస్ (భారత అధికారులను కలిసే అవకాశం) కల్పించాలని స్పష్టం చేసింది. పాక్ కస్టడీలో ఉన్న భారతీయుల భద్రత, ఆరోగ్యం బాధ్యత ఆ దేశానిదేనని తేల్చి చెప్పింది. అదృశ్యమైన భారత రక్షణ సిబ్బందిని, మత్స్యకారుల పడవలను కూడా తిరిగి ఇవ్వాలని భారత్ కోరింది.

మోదీ సర్కార్ చొరవతో : భారత ప్రభుత్వం చేస్తున్న కృషితో గత కొన్నేళ్లుగా పాక్ జైళ్ల నుంచి చాలా మంది విడుదలయ్యారు. 2014 నుంచి ఇప్పటివరకు 2,661 మంది భారతీయ మత్స్యకారులు పాక్ చెర నుంచి విడుదలయ్యారు. అలాగే 71 మంది పౌరులు కూడా సురక్షితంగా ఇళ్లకు చేరుకున్నారు. 2023 నుంచి చూస్తే, 500 మంది మత్స్యకారులు, 13 మంది పౌరులను వెనక్కి రప్పించడంలో కేంద్రం విజయం సాధించింది.

# స్విట్జర్లాండ్ బార్లో ఘోర అగ్నిప్రమాదం




**● స్విట్జర్లాండ్ నూతన సంవత్సర వేడుకల్లో అపశృతి ● మంటలు చెలరేగటంతో 40 మంది మృతి,**
**● 100 మందికి పైగా తీవ్రగాయాలు**

న్యూఢిల్లీ : స్విట్జర్లాండ్‌లోని ఓ బార్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 40మంది చనిపోయినట్లు తెలుస్తోంది. దాదాపు వంద మంది వరకు గాయపడినట్లు పోలీసులు ప్రకటించారు. వారిలో చాలా మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. కొత్త సంవత్సర వేడుకలు జరుగుతున్న సమయంలో ఈ ఘోర ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఈ ప్రమాదంలో ఉగ్రకోణం లేదని స్పష్టం చేశారు.

స్థానిక కాలమానం ప్రకారం 2026 జనవరి 1 తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఆ సమయంలో బార్లో వందలాది మంది పర్యాటకులు నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నారు. అకస్మాత్తుగా భారీ శబ్దంలో పేలుడు సంభవించి, క్షణాల్లో మంటలు బార్ అంతా వ్యాపించాయి. లోపల ఉన్నవారు ప్రాణభయంతో బయటకు రావడానికి ప్రయత్నించారు. అయితే పొగ, మంటల కారణంగా తొక్కిసలాట కూడా జరిగినట్లు సమాచారం. ప్రాథమిక సమాచారం ప్రకారం, సుమారు 40 మంది ప్రాణాలు కోల్పోగా, వారిలో ఎక్కువ మంది విదేశీ పర్యాటకులు అని తెలుస్తోంది. మరోవైపు గాయపడిన వారిలో చాలా మంది పరిస్థితి విషయంగా ఉందని, అందువల్ల మృతుల సంఖ్య పెరిగే అవకాశముంది అని పోలీసులు తెలిపారు. ఉగ్రకోణం ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను తరలించేందుకు 10 హెలికాప్టర్లు, 40 అంబులెన్సను రంగంలోకి దించారు. సమీపంలోని అన్ని ఆసుపత్రులను హైఅలర్ట్లో ఉంచారు. వాలైస్ ప్రాంతంలోని ఆసుపత్రుల్లో ఐసీయూలు, ఆపరేషన్ థియేటర్లు నిండిపోవడంతో, క్షతగాత్రులను సీయోన్, జెనీవా, లాసాన్, జ్యూరిచ్లోని ప్రత్యేక ఆరోగ్య కేంద్రాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై స్విస్ అధికారులు ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించారు. అయితే ఈ అగ్ని ప్రమాదంలో ఉగ్రకోణం లేదని ప్రాథమికంగా నిర్ధరించారు.

బాణాసంచా పేలుడే కారణమా?

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా బాణా సంచా కాల్చడమే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. ఒక బార్మెన్ తన భుజాలపై ఒక యువతిని ఎక్కించుకోగా, ఆమె చేతిలో వెలుగుతున్న స్పార్కర్లు నుంచి నిప్పు రవ్వలు వెలువడ్డాయి. ఇవి బార్ సీలింగ్కు తగలడంతో మంటలు చెలరేగాయి. సీలింగ్ మొత్తం చెక్కతో తయారు చేసింది కావడం వల్ల వేగంగా మంటలు వ్యాపించాయి. అందరూ బయటకు వెళ్లడానికి ప్రయత్నించడంతో తొక్కిసలాట జరిగింది అని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. మృతుల్లో ఎక్కువ మంది 15-20 ఏళ్లలోపు యువతీయువకులే ఉన్నట్లు సమాచారం. కొందరు పూర్తిగా కాలిపోవడంతో, వారిని డీఎన్ఏ పరీక్షల ద్వారా గుర్తించాల్సి ఉంటుందని, దీనికి కొన్ని వారాల సమయం పట్టవచ్చని ఇటలీ అంబాసిడర్ తెలిపారు.

మరోవైపు ప్రమాదం జరిగిన క్రాన్స్-మోంటానా ప్రాంతాన్ని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. సహాయక చర్యలకు ఆటంకం కలగకుండా ఆ ప్రాంతాన్ని నో ఫ్లై జోన్గా ప్రకటించారు. బాధితుల కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక హెల్ప్లైన్ నంబర్ను ఏర్పాటు చేశారు. కాగా, స్విట్జర్లాండ్లో జరిగిన అత్యంత భయంకరమైన ప్రమాదాల్లో ఇది ఒకటిగా నిలిచిపోయింది.

విదేశీ పౌరులే ఎక్కువ!

ఆల్ఫ్స్ పర్వతాల మధ్యలో ఉండే క్రాన్స్ మోంటానా ప్రముఖ పర్యాటక ప్రదేశం. ఇక్కడ ఏటా డిసెంబర్- జనవరి మధ్య పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఈసారి కూడా నూతన సంవత్సర వేడుకల కోసం ఎక్కువగా యూరోపియన్ దేశాల పౌరులు అక్కడకు వెళ్లినట్లు తెలుస్తోంది. కాగా, జనవరి 1న ప్రమాదానికి గురైన స్విస్ బార్లో ఫ్రాన్స్, ఇటలీ, బ్రిటన్, బెల్జియం పర్యాటకులతోపాటు, స్విట్జర్లాండ్ పౌరులు, రెస్టారెంట్ సిబ్బంది ఉన్నారని సమాచారం. అయితే బాధితుల్లో ఎక్కువ మంది ఫ్రెంచ్ పౌరులు ఉండడంతో, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని ప్రకటించారు.

## న్యూయార్క్ మేయర్‌గా జోహ్రాన్ మమ్దానీ..

**ఖురాన్‌పై ప్రమాణం చేసి సరికొత్త రికార్డు**



న్యూయార్క్ : న్యూయార్క్ కొత్త మేయర్‌గా జోహ్రాన్ మమ్దానీ ప్రమాణస్వీకారం చేశారు. కొత్త సంవత్సరం 2026లో నూతన మేయర్ గా మమ్దానీ ఖురాన్ పై ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించారు.న్యూయార్క్ మేయర్‌గా జోహ్రాన్ మమ్దానీ.. ఖురాన్‌పై ప్రమాణం చేసి సరికొత్త రికార్డుదిశ, వెబ్ డెస్క్: న్యూయార్క్ కొత్త మేయర్‌గా జోహ్రాన్ మమ్దానీ ప్రమాణస్వీకారం చేశారు.మమ్దానీ ప్రమాణస్వీకార వేడుకను సైతం విభిన్నంగా నిర్వహించారు. మన్హటన్ భూగర్భంలో 1945 నుండి మూసి వేసి ఉన్న చారిత్రక ఓల్డ్ సిటీ హాల్ సబ్ వే స్టేషన్‌ను వేడుక కోసం ఉపయోగించారు. తన ప్రసంగంలో జోహ్రాన్.. ఈ నగరాన్ని నడిపించే శ్రామికవర్గం పట్ల నాకు ఉన్న గౌరవానికి ఇది సంకేతం అంటూ వ్యాఖ్యానించారు. మమ్మానీ ప్రమాణ స్వీకారోత్సం న్యూయార్క్ కొత్త సంవత్సరం 2026లో నూతన మేయర్ గా మమ్దానీ ఖురాన్ పై ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించారు. దీంతో న్యూయార్క్ చరిత్రలో ఖురాన్ పై ప్రమాణం చేసిన తొలి మేయర్ గా మమ్దానీ నిలిచారు. ఈ కీలక పదవిని అధిష్ఠించిన మొదటి ముస్లిం, దక్షిణాసియా వాసి, ఆఫ్రికన్ వంశానికి చెందిన వ్యక్తిగా కూడా మమ్దానీ రికార్డు సృష్టించారు. మమ్దానీ ప్రమాణస్వీకార వేడుకను సైతం విభిన్నంగా నిర్వహించారు. మన్హటన్ భూగర్భంలో 1945 నుండి మూసి వేసి ఉన్న చారిత్రక ఓల్డ్ సిటీ హాల్ సబ్ వే స్టేషన్‌ను వేడుక కోసం ఉపయోగించారు. తన ప్రసంగంలో జోహ్రాన్.. ఈ నగరాన్ని నడిపించే శ్రామికవర్గం పట్ల నాకు ఉన్న గౌరవానికి ఇది సంకేతం అంటూ వ్యాఖ్యానించారు. మమ్మానీ ప్రమాణ స్వీకారోత్సం న్యూయార్క్ అటార్నీ జనరల్ లెటిటియా జేమ్స్ సమక్షంలో తన కుటుంబ సభ్యుల మధ్య జరిగింది.

# 850మందితో సూర్య నమస్కారాలు

**● వినూత్నంగా న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ ● మహారాష్ట్ర నందుర్బార్‌లోని ష్రాఫ్ హైస్కూల్‌లో న్యూ ఇయర్ వేడుకలు**
**● 20 సంవత్సరాలుగా ఆ పాఠశాలలో ఇదే అనవాయితీ**



న్యూఢిల్లీ : కొత్త సంవత్సరం వచ్చిందంటే చాలు, లోకమంతా సంబరాల్లో మునిగిపోతుంది. కేక్ కటింగ్, డీజే పాటలు, డ్యాన్సులు, బాణాసంచా వెలుగులతో హడావుడి చేస్తారు. కానీ మహారాష్ట్రలోని నందుర్బార్ నగరంలోని విద్యార్థులు మాత్రం కొత్త సంవత్సరానికి సరికొత్తగా స్వాగతం పలికారు. ఒకరిద్దరు కాదు, ఏకంగా 850 మంది విద్యార్థులు ఒకేసారి సూర్య నమస్కారాలు చేసి ఔరా అనిపించారు. ఆరోగ్యం, క్రమశిక్షణతో కొత్త ఏడాదిని ప్రారంభించి దేశానికే ఆదర్శంగా నిలిచారు. నందుర్బార్‌లోని ష్రాఫ్ విద్యాలయం వేదికగా ఈ అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది.

**20 ఏళ్లుగా ఇదే అనవాయితీ :** ఈ సంప్రదాయాన్ని పాఠశాల ఏకంగా 20 ఏళ్లుగా పాటిస్తోంది. ష్రాఫ్ హైస్కూల్ ప్రిన్సిపాల్ సుష్మా షా దీని గురించి ఆసక్తికర విషయాలు చెప్పారు. మేము ఈ ప్రయోగాన్ని 2006లో ప్రారంభించాం. అప్పుడు కేవలం 50 మంది విద్యార్థులతో ఇది మొదలైంది. రాను రాను అదొక ఉద్యమంలా మారింది. ఆ చిన్న మొక్క ఇప్పుడు మహావృక్షంలా ఎదిగింది. గడిచిన 20 ఏళ్లుగా ప్రతి ఏటా జనవరి 1న మా స్కూల్ ఆవరణలో సూర్య నమస్కారాలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది 850 మంది విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు అని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

**కలెక్టర్ కూడా విద్యార్థిలా మారిపోయారు :** ఈ కార్యక్రమానికి నందుర్బార్ జిల్లా కలెక్టర్ మిటాలీ శెట్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె కేవలం అతిథిగా వచ్చి కూర్చోలేదు. విద్యార్థులను చూసి ఆమె కూడా ఉత్సాహంగా వారిలో కలిసిపోయారు. స్వయంగా ఆమె కూడా సూర్య నమస్కారాలు చేశారు. పిల్లలతో పోటీపడి ఆసనాలు వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ఇదొక అద్భుతమైన కార్యక్రమం. విద్యార్థుల్లో కొత్త చైతన్యాన్ని నింపుతోంది. జిల్లాలోని, నగరంలోని మిగిలిన పాఠశాలలు కూడా ఇలాంటి కార్యక్రమాలను చేపట్టాలి. ఆరోగ్యం పట్ల పిల్లలకు చిన్నప్పటి నుంచే అవగాహన కల్పించాలి అని ఈ సందర్భంగా కలెక్టర్ మిటాలీ శెట్టి పిలుపునిచ్చారు.

ఆరోగ్యమే లక్ష్యం : ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం యోగా ద్వారా ఆరోగ్యకరమైన జీవన ప్రయాణాన్ని ప్రపంచానికి చాటి చెప్పడమేనని నిర్వాహకులు అంటున్నారు. సూర్య నమస్కారం అనేది కేవలం వ్యాయామం కాదు. ఇది ఆధ్యాత్మిక, మానసిక, శారీరక శక్తిని ఇస్తుంది. జీవితంలో ఎదురయ్యే వందలాది సవాళ్లను ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తుంది.రాను రాను అదొక ఉద్యమంలా మారింది. ఆ చిన్న మొక్క ఇప్పుడు మహావృక్షంలా ఎదిగింది. గడిచిన 20 ఏళ్లుగా ప్రతి ఏటా జనవరి 1న మా స్కూల్ ఆవరణలో సూర్య నమస్కారాలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది 850 మంది విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు అని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. అందుకే ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని ఇంత పట్టుదలగా నిర్వహిస్తున్నాం అని నిర్వాహకులు తెలిపారు.

సూర్య నమస్కారం, సంపూర్ణ ఆరోగ్యం : నిపుణుల అభిప్రాయం ప్రకారం సూర్య నమస్కారం అనేది ఒక సంపూర్ణ వ్యాయామం. ఇందులో శరీరం, శ్వాస, మనస్సు, ఈ మూడింటి సమన్వయం ఉంటుంది. ఇది మొత్తం 12 ఆసనాల కలయిక. శరీరంలోని ముఖ్యమైన కండరాలు, కీళ్లపై ఇది అద్భుతంగా పనిచేస్తుంది. భుజాలు, మెడ, వెన్నెముక, మోకాళ్లు వంటి భాగాలకు మంచి బలాన్ని ఇస్తుంది. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ అధ్యయనం ప్రకారం, ఇది జీర్ణశక్తిని కూడా మెరుగుపరుస్తుంది. కడుపు, కాలేయం, ప్రేగుల పనితీరును మెరుగుపరుస్తుంది. గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. మొత్తానికి పార్టీల పేరిట ఆరోగ్యాన్ని పాడుచేసుకునే ఈ రోజుల్లో, ఒకరిద్దరు కాదు, ఏకంగా 850 మంది విద్యార్థులు ఒకేసారి సూర్య నమస్కారాలు చేసి ఔరా అనిపించారు. ఆరోగ్యం, క్రమశిక్షణతో కొత్త ఏడాదిని ప్రారంభించి దేశానికే ఆదర్శంగా నిలిచారు. నందుర్బార్‌లోని ష్రాఫ్ విద్యాలయం వేదికగా ఈ అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది.జిల్లాలోని, నగరంలోని మిగిలిన పాఠశాలలు కూడా ఇలాంటి కార్యక్రమాలను చేపట్టాలి. ఆరోగ్యం పట్ల పిల్లలకు చిన్నప్పటి నుంచే అవగాహన కల్పించాలి అని ఈ సందర్భంగా కలెక్టర్ మిటాలీ శెట్టి పిలుపునిచ్చారు

సూర్య నమస్కారాలతో ఆరోగ్యాన్ని పెంచుకుంటూ ఈ విద్యార్థులు కొత్త ఏడాదికి గ్రాండ్ వెల్కమ్ చెప్పడం నిజంగా విశేషమే! వీరు చేసిన ఈ పని ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తోంది.

# ఏఐతో గొప్ప అవకాశాలు

**●స్కిల్ ది నేషన్ ఏఐ ఛాలెంజ్ను ప్రారంభించిన ముర్ము**
**● ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ రీజనల్ సెంటర్, స్కిల్ సెంటర్ వర్చువల్గా ప్రారంభించిన రాష్ట్రపతి**



న్యూఢిల్లీ : భారత భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ కీలక పాత్ర పోషిస్తుందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అభిప్రాయపడ్డారు. రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఒడిశా రర్యంగపుర్లో ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ రీజనల్ సెంటర్, స్కిల్ సెంటర్తో పాటు స్కిల్ ది నేషన్ ఏఐ ఛాలెంజ్ను వర్చువల్గా ప్రారంభించారు. అనంతరం రాష్ట్రపతి మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలు, సమాజ పునర్నిర్మాణంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు ప్రజలు నేర్చుకునే, పని, సేవల పైనా ఏఐ ప్రభావం చేస్తుందని తెలిపారు. భారత్ లాంటి యువదేశంలో ఏఐ కేవలం ఒక సాంకేతికలా కాకుండా సమగ్ర మార్పు చేసే శక్తిమంతమైన సాధనమని అన్నారు.అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా విద్యార్థులు తమను తాము సిద్ధం చేసుకోవడం పట్ల రాష్ట్రపతి ముర్ము ఆనందం వ్యక్తం చేశారు. తమ జ్ఞానం, నైపుణ్యాలను సమాజానికి సేవ చేసేందుకు, సవాళ్లను పరిష్కరించడానికి ఇతరులకు సాధికారత కల్పించడానికి ఉపయోగించాలని కోరారు. ఈ సందర్భంగా లెర్నింగ్ మాడ్యూల్‌లను పూర్తి చేసిన పార్లమెంటు సభ్యులను కూడా ఆమె అభినందించారు. పార్లమెంట్ సభ్యుల నిరంతర అభ్యాసం ద్వారా వారి నాయకత్వంలో ప్రతిబింబిస్తాయని అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థకు కీలక సాధనంగా ఏఐని అభివర్ణించారు రాష్ట్రపతిప్రభుత్వంతో పాటు సంస్థలు, పరిశ్రమ భాగస్వాములు, విద్యాసంస్థలు కృషి చేస్తున్నాయన్నారు.

## 2025 ఒక 'దోపిడీ నామ సంవత్సరం'

**బీజేపీ 11 ఏళ్ల పాలనపై ఖర్గే ఆగ్రహం!**



న్యూఢిల్లీ : 2025 సంవత్సరం ముగుస్తున్న వేళ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బీజేపీ పాలన 11వ ఏట దేశం ఏ దిశగా పయనించిందో వివరిస్తూ ఆయన ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు. ఈ ఏడాది పొడవునా బీజేపీ దోపిడీ, అవినీతి, దుష్ప్రవర్తన దేశ ప్రజలపై ఆధిపత్యం చెలాయించాయని ఆయన మండిపడ్డారు.

ఉపాధి, ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం:దేశంలో ఉపాధి హామీ పథకం ను నిర్వీర్యం చేయడం ద్వారా లక్షలాది మంది పేదల రాజ్యాంగబద్ధమైన "పని హక్కు"ను ప్రభుత్వం లాగేసుకుందని ఖర్గే ఆరోపించారు. యువత నిరుద్యోగిత రేటు గరిష్ట స్థాయిలోనే ఉండగా, పేపర్ లీక్ మాఫియా యథేచ్ఛగా సాగుతోందన్నారు. రూపాయి విలువ పతనాన్ని అడ్డుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని, ఆర్బీఐ 32 బిలియన్ డాలర్లను విక్రయించినా ఫలితం లేదని విమర్శించారు. దేశ సంపదలో 40 శాతం కేవలం 1 శాతం సంపన్నుల చేతిలోనే ఉందంటూ పెరిగిన ఆర్థిక అసమానతలను ఎత్తిచూపారు.ప్రజాస్వామ్యం, రక్షణ రంగంపై దెబ్బ:బిఎల్ ఓ శిక్షణ లేకుండానే లక్షలాది మంది ఓటర్ల పేర్లను తొలగించి, వారి "ఓటు హక్కు"ను హరించారని, ఇది బీజేపీ ఓట్ల దొంగతనానికి నిదర్శనమని ఖర్గే దుయ్యబట్టారు. పహల్గామ్ ఉగ్రదాడికి మన సైన్యం దీటుగా బదులిచ్చినా, బీజేపీ మంత్రులు మాత్రం అమరులైన కల్నల్‌ను అవమానించారని గుర్తుచేశారు. అధ్యక్షుడు ట్రంప్, చైనాలు కశ్మీర్ అంశంలో 'మధ్యవర్తిత్వం' గురించి మాట్లాడుతున్నా ప్రధాని మోడీ మౌనం వహించడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. మోడీకి మిత్రుడైన ట్రంప్, మన దేశంపైనే ప్రపంచంలో అత్యధిక సుంకాలను విధించారని ఎద్దేవా చేశారు.

అడవి నుంచి ఆరోగ్యం వరకు అన్నీ సంక్షోభమే:మణిపూర్‌లో మోడీ-షా ద్వయం విఫలమైందని, ఆ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే అక్కడ రాష్ట్రపతి పాలన విధించారని విమర్శించారు. దేశ రాజధానితో సహా ఉత్తర భారతం కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నా ప్రభుత్వానికి రోడ్‌మ్యాప్ లేదన్నారు. ఆరావళి ప్రాంతాన్ని మైనింగ్ మాఫియాకు అప్పగించే కుట్రతో పాటు, హస్డియో, నికోబార్ అడవులపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుంభమేళా తొక్కిసలాటలు, రైల్వే స్టేషన్ ప్రమాదాలు, విషపూరిత దగ్గు మందు మరణాలకు ఎవరూ బాధ్యత వహించడం లేదని ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు.

# భర్త కంటే పార్టీయే ముఖ్యం!

**● కట్టుకున్నవాడిని వదిలేసి పుట్టింటికి వెళ్లిపోయిన మహిళా నేత! ● బీజేపీని వ్యతిరేకించాడని భర్తను విడిచిపెట్టిన మహిళ**
**● భర్త కంటే పార్టీకే మొదటి ప్రాధాన్యం ఇస్తానని స్పష్టం**



ముంబై : రాజకీయాల్లో నాయకుల మధ్య విభేదాలు రావడం సహజం. కానీ రాజకీయ విభేదాలు పడకగది వరకు చేరి, చివరకు ఆ సంసారాన్నే విచ్ఛిన్నం చేసిన అరుదైన ఘటన మహారాష్ట్రలో తాజాగా వెలుగుచూసింది. బీజేపీ పట్ల తనకున్న అపారమైన విధేయతను చాటుకుంటూ, తన భర్తను వదిలేసింది ఓ భార్య. ఆశ్చర్యంగా ఉందా? అయితే ఈ పూర్తి కథనం చదవండి.

**ఇంతకీ ఏం జరిగింది?**

మహారాష్ట్రలో మున్సిపల్ ఎన్నికల వేడి పతాక స్థాయికి చేరుకుంది. టికెట్ల కేటాయింపు అనేక కుటుంబాల్లో విభేదాలకు దారి తీస్తోంది. తాజాగా నాగ్పూర్ మాజీ మేయర్ అర్చన దేహంకర్, తన భర్త వినాయక్ దేహంకర్ను వదిలి ఇంటి నుంచి బయటకు వచ్చేశారు. తన భర్త బీజేపీకి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయడాన్ని నిరసిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు.వాస్తవానికి నాగ్పూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 17 వార్డ్ నుంచి పోటీ చేయాలని వినాయక్ దేహంకర్ భావించారు. అయితే బీజేపీ ఆయనకు టికెట్ ఇవ్వకుండా, కాంగ్రెస్ నుంచి వచ్చి పార్టీలో చేరిన మనోజ్ సాబ్లేకు టికెట్ ఇచ్చింది. దీనితో తీవ్ర అసంతృప్తికి లోనైన వినాయక్, పార్టీపై తిరుగుబాటు చేశారు. అక్కడితో ఆగకుండా స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు.

**నాకు పార్టీ విధేయతే ముఖ్యం!**

అయితే వినాయక్ తీసుకున్న ఈ నిర్ణయంపై ఆయన భార్య, మాజీ మేయర్ అయిన అర్చన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2009-12 వరకు తనను మేయర్ పదవిలో కూర్చోబెట్టిన పార్టీకి వ్యతిరేకంగా తన భర్త తిరుగుబాటు చేయడాన్ని ఆమె నిరసించారు. పార్టీకి విధేయతగా ఉండడమే తనకు ముఖ్యమని అంటూ, తన భర్త ఇంటిని వదిలి పుట్టింటికి వెళ్లిపోయారు.

బీజేపీకి ప్రచారం పార్టీ పట్ల తనకున్న విధేయతను చాటుకుంటూ, ఆమె తన. పుట్టించి నుంచి బీజేపీ అభ్యర్థి తరఫున ప్రచారం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. తన భర్తను ఒప్పించి, తిరిగి ఆయనను పార్టీ దారిలోకి తెచ్చేందుకు తాను ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు.కాగా, జనవరి 2తో మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో అర్చన ఒత్తిడి ఫలించి, లేదా ఈ రాజకీయ వైరుధ్యం ఆ దంపతుల లేదా? అనేది చూడాలి.




# గవర్నర్‌కు సీఎం నూతన సంవత్సర శుభాకాంక్షలు

● ఈ ఏడాది తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్య సాధన దిశగా ముందుకు

● కొత్త సంవత్సరం వైద్యఆరోగ్య రంగంలో శుభ పరిణామం: మంత్రి దామోదర రాజనర్సింహ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం హైదరాబాద్ లోక్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్య సాధన దిశగా ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం మరింత ముందుకు సాగుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులతో పాటు మహిళలు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని పేర్కొన్నారు.

**2026 లక్ష్యం ఇదే అన్న సీఎం రేవంత్**

కొత్త ఏడాదిలో ప్రతి కుటుంబం ఆశించిన ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. 2026 సంవత్సరంలో అభివృద్ధి ప్రజా సంక్షేమంలో తెలంగాణ వేగవంతమైన పురోగతిని సాధిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు .తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన ఈ సంవత్సరం తమ లక్ష్యం ఇదేనని స్పష్టం చేశారు.కొత్త సంవత్సరం వైద్యఆరోగ్య రంగంలో శుభ పరిణామం: మంత్రి దామోదర రాజనర్సింహ కొత్త సంవత్సరంలో 4 కొత్త మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులతోపాటు క్యాన్సర్ వంటి వాటికి సైతం పేదలకు పైసా ఖర్చు లేకుండా ఈ ఆసుపత్రుల్లో వైద్యసేవలు అందిస్తామన్నారు. ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ వైద్య, ఆరోగ్యశాఖ బలోపేతంపై మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు.

**వైద్య ఆరోగ్య రంగానికి ఈ ఏడాది మరింత ప్రాధాన్యత**

2026లో అసంక్రమిక వ్యాధుల నివారణ, చికిత్స, పాలియేటివ్ కేర్‌పై మరింత దృష్టి సారిస్తామన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడినవారికి అత్యవసర సేవలందించడానికి ఈ ఏడాదిలో వందకుపైగా క్రిటికల్ కేర్ బ్లాక్స్, ట్రామా కేర్ కేంద్రాలు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు.

**మంత్రి కోమటిరెడ్డిఆవెంకట్ రెడ్డిఆనూతన సంవత్సర శుభాకాంక్షలు**

నూతన సంవత్సరం 2026 సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమృద్ధి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల విశ్వాసంతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, సమానత్వం అనే లక్ష్యాలతో మరింత వేగంగా పనిచేస్తుందని మంత్రి పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన రహదారులు, యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు భరోసా కల్పించే విధానాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. నూతన సంవత్సరం ప్రజల ఆశలు, ఆకాంక్షలను సాకారం చేసే సంవత్సరంగా నిలవాలని, ప్రజలందరి సహకారంతో తెలంగాణను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

---

ఆర్టీసీ కళా భవన్‌లో

# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు - 2026

● సడక్ సురక్ష - జీవన్ రక్ష ● ప్రారంభోత్సవ వేడుక, ప్రమాద రహిత డ్రైవర్లకు పురస్కారాల ప్రదానోత్సవం

● ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : 30 సంవత్సరాలకు పైగా డ్రైవింగ్ చేస్తూ ఒక్క ప్రమాదం కూడా చేయని 18 మంది డ్రైవర్లకు ప్రమాద రహిత డ్రైవర్లకు పురస్కారాల ప్రధానం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, ఈడి లు అధికారులుఈ సందఠరేగా మంత్రి పొన్నం ప్రభాకర్. మాట్లాడారు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు -2026 ప్రారంభించుకున్నాం గతంలో వారోత్సవాలు ఉండేవి.. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం దీనిని ప్రాముఖ్యత గా తీసుకొని నెల రోజుల పాటు రోడ్డు భద్రత పై అవగాహన చేయాలని కార్యక్రమాన్ని తీసుకుంది..రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి రోడ్ సేఫ్టీ మంత్ కార్యక్రమం రవాణా శాఖ ,ఆర్టీసీ మాత్రమే కాదు రాష్ట్రంలోని 33 జిల్లాల్లో జిల్లా కలెక్టర్ కు ,పోలీస్ అధికారులు , విద్యా శాఖ , ఆర్ అండ్ బి అన్ని విభాగాల అధికారులు సమన్వయం తో కార్యక్రమం నడుస్తుంది రవాణా శాఖ విద్యార్థులకు ఒక అప్లికేషన్ ఇస్తుంది.విద్యార్థులు తల్లిదండ్రుల దగ్గర రోడ్డు నిబంధనలు పాటిస్తాం.. అతి వేగం , డ్రంక్ అండ్ డ్రైవ్ చేయమని వారి సంతకంతో అఫిడవిట్ తీసుకొని ప్రభుత్వానికి తీసుకుంటున్నాం.. రోడ్డు భద్రత పై పిల్లలకు అవగాహన కల్పిస్తున్నాం రవాణా శాఖ అధికారులు 1000 ఉంటే రాష్ట్రంలో కోటి 80 లక్షల వాహనాలు ఉన్నాయి..అందుకే ఎవరికి వారు జాగ్రత్తలు తీసుకోవాలి రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన వారి కుటుంబాలు జీవితాంతం బాధ పడుతున్నాయి.. ప్రమాదాలను తగ్గించడానికి ఇతరులకు ఆర్టీసీ ఆదర్శంగా ఉండాలి 20 వేల డ్రైవర్లు ,10 వేల బస్సులు 60 లక్షల ప్రయాణికులు , 39 లక్షల కిలోమీటర్లు ఆర్టీసీ మన లైఫ్ లైన్..ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటాం..ఆర్టీసీ సంస్థ పరిరక్షణ ఉద్యోగుల సంక్షేమం ,ప్రయాణికుల సౌకర్యం మన లక్ష్యం.260 కోట్ల మంది ప్రయాణికులు ఉచితంగా ప్రయాణం చేశారు 8800 కోట్ల రూపాయలు ఆదా మనకు ఆదాయం.ఆర్టీసీ మూసేస్తామని పరిస్థితి నుండి అన్ని డిపో లకు లాభాల్లోకి వస్తున్నాయి కోటి కిలోమీటర్లకు ఒక ప్రమాదం జరుగుతుంది.ఆర్టీసీ ప్రమాదాలను జీరో స్థాయికి తగ్గించాలి.చలెగ బస్ క పయ్య .హర్ గావ్ కి చలేగ బస్ క పయ్య ఇప్పుడు నగరంలో 326 రూట్లలో కొత్తగా ఆర్టీసీ బస్సులు నడుపుతుంది.గ్రామాల్లో కూడా ఎక్కడెక్కడ బస్సులు అవసరం ఉన్నాయో మీరు రీప్రజెంటేషన్ ఇవ్వండి..అక్కడికి బస్సులు నడిపిస్తుంది.ఆర్టీసీ రాష్ట్రంలోని నలుమూలల బస్సులు నడిపిస్తాం రోడ్ సేఫ్టీ మన జీవితంలో అంతరాగేం కావాలి.కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి,మంత్రులు ప్రమాదాలు జరగకుండా ఉండాలని ఈ కార్యక్రమం తీసుకున్నాం.రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన వారి కుటుంబాలు ,శాశ్వత వికలాంగులు అయిన కుటుంబాలు దుఠరేంగా ఉన్నాయి.వెహికిల్ ఫిట్నెస్ ఉండాల్సిందే.. ఫిట్నెస్ ఉంటేనే బస్సులు రోడ్డెక్కించాలి.రోడ్డు భద్రతా మాసోత్సవాలు కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు అవగాహన కల్పించాలి.. ఆర్టీసీ అగ్రభాగాన నిలబడి ప్రధాన పాత్ర పోషించాలి.ఆర్టీసీ కుటుంబాలు అంత 2026 లో పాత బకాయిలు అన్ని పోయి మనం ముందుకు పోవాలి మరింత శ్రమ పడదాం..బంగారు భవిషత్ ఉండాలి.తెలంగాణ రవాణా శాఖ తీసుకున్న రోడ్డు భద్రతా మాసోత్సవాలు మన పాత్ర ఉండాలి.

**వికాస్ రాజ్, స్పెషల్ సీఎస్**

నూతన సంవత్సర శుభాకాంక్షలు.రోడ్ సేఫ్టీ మంత్ ప్రారంభం సందఠరేగా ఆర్టీసీ రోడ్ సేఫ్టీ కార్యక్రమాన్ని ప్రారంభించింది.ఆర్టీసీ లో 30 సంవత్సరాలుగా బస్సు నడుపుతున్న వారు ఒక్క ప్రమాదం కూడా చేయలేదు వారికి అభినందనలు ఆర్టీసీ లో జీరో ప్రమాదాలకు తేవాలి నిరంతర పర్యవేక్షణ ఉండాలి.ఆర్టీసీ డిపో లో డ్రైవర్లకు డ్రంక్ టెస్టులు చేస్తున్నారు..వారికి వైద్య పరీక్షలు చేస్తున్నారు.బస్సులు కండిషన్ మెయింటైన్ చేయడం.. విజన్ డాక్యుమెంట్ 2047 ప్రకారం పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ పెంచాలి.ఇపుడు 27 శాతం ఉన్న దానిని 70 శాతానికి పెంచాలి.

**ఆర్టీసీ ఎండీఆనాఆగిరెడ్డిఆ**

అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు ఈరోజు తెలంగాణ ఆర్టీసీ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు కార్యక్రమం ప్రారంభిస్తుంది.జనవరి 1 రోడ్ సేఫ్టీ మంత్ ఈరోజే ప్రారంభించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సంకల్పం



తీసుకున్నారు.ఆర్టీసీ ప్రతి రోజు 10 వేల బస్సులు నడుపుతుంది.. 60 లక్షల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తుంది.39 వేల మంది ఆర్టీసీ ,6 వేల మంది తాత్కాలిక సిబ్బంది పని చేస్తున్నారు..ప్రతి సంవత్సరం 600 ప్రమాదాలు జరుగుతున్నాయి ప్రమాదాలు తగ్గించడానికి ప్రతి డిపో లో డ్రైవర్లకు శిక్షణ ఇవ్వడం , బ్రీత్ అనలైజర్ టెస్టులు చేయడం జరుగుతుంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన కుటుంబాలు శాశ్వత వికలాంగులు అయిన వారి కుటుంబాలు జీవితాంతం ఇబ్బందులు పడుతున్నాయి ప్రతి సంవత్సరం 80 కోట్లు ప్రమాద బీమా చెల్లించడం జరుగుతుంది.. ప్రమాదాలు డిపో స్థాయిలోని పరిష్కారం చేస్తున్నాం.. ఆర్టీసీ ప్రమాదాలు జీరో స్థాయికి తీసుకొస్తాం.. రోడ్డు భద్రతా మనకి జీవ నాడి.ర్టీసీ లో లక్ష కిలోమీటర్లకు 0.07 శాతం మాత్రమే ప్రమాదాలు జరుగుతున్నాయిదేశంలోనే తక్కువ ప్రమాదాలు జరుగుతున్న సంస్థ.డ్రైవింగ్ మెళుకువలు జాగ్రత్త గా నేర్చుకోవడం ,బస్ ప్రారంభం అయ్యే ముందు బ్రీత్ టెస్ట్ చేస్తున్నాం.కొంత టెక్నికల్ స్కిల్స్ నేర్పిస్తున్నాం..ఫాగ్ ఉన్న సమయంలో,వర్షం కురుస్తున్న సమయంలో సిములేటర్ ద్వారా చేస్తాం..ప్రతి జోన్ కి రెండు సెమిలేటర్స్ వస్తున్నాయి ప్రతి డిపోలో డ్రైవర్లకు రెస్ట్ తీసుకోవడానికి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నాం.ఈ సంవత్సరం జీరో ప్రమాదాలు లక్ష్యంగా పని చేస్తున్నాం.

---

# ఇంజనీర్లు,ఉద్యోగులు నా కుటుంబ సభ్యులతో సమానం

● రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ● ఈ కొత్త సంవత్సరంలో అన్ని హంగులతో కూడిన ఆడిటోరియం నిర్మిస్తాం ● ఫీల్డ్‌లో ఉండే ఏ.ఈ లకు ల్యాప్ టాప్‌లు అందజేస్తాం

● ఆర్ అండ్ బి డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రోడ్లు భవనాలు శాఖ ఇంజనీర్లు,ఉద్యోగులు తనకు కుటుంబ సభ్యులతో సమానమని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.కొత్త ఏడాదిలో మొదటి రోజే డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించుకున్న ఏకైక డిపార్ట్మెంట్ మన ఆర్ అండ్ బి అని,తన ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఏడాది మొదటి రోజే అన్ని సమగ్ర వివరాలతో కూడిన డైరీ ఆవిష్కరణ చేయడం మొదటి సారనీ ఆర్ అండ్ బి అధికారులకు కితాబిచ్చారు. 2026 నూతన సంవత్సరం పురస్కరించుకుని గురువారం నాడు ఎర్రమంజిల్ ఆర్ అండ్ బి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్ అండ్ బి ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని శాఖ ఉద్యోగుల్లో నూతనోత్సాహాన్ని నింపారు. ఉద్యోగులతో కలిసి మంత్రి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ 2026 ఆర్ అండ్ బి డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎంతో ఉపయోగకరమైన సాంకేతిక సమాచారం,శాఖా మార్గదర్శకాలు, దైనందిన విధుల నిర్వహణకు అవసరమైన వివరాలతో ఈ డైరీని రూపొందించినందుకు తెలంగాణ రోడ్లు,భవనాల ఇంజినీర్ల సంఘాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్న అన్నారు. ఇది ఇంజినీర్లు మరియు ఉద్యోగులకు మార్గదర్శకంగా నిలుస్తుందనీ,కొత్త ఏడాదిలో మొదటి రోజే డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించుకున్న ఏకైక డిపార్ట్మెంట్ మన ఆర్ అండ్ బి అన్నారు. ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఏడాది మొదటి రోజే అన్ని సమగ్ర వివరాలతో కూడిన డైరీ ఆవిష్కరణ చేయడం మొదటి సారన్నారు. తనకు ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ ఫ్యామిలీ లాగా అని గతంలో ఉన్న ఇబ్బందులు ఒక్కొక్కటిగా అధిగమిస్తూ వస్తున్నామన్నాడు. మీ సమస్యలపై నన్ను ఎప్పుడు కలవాలన్న ప్రత్యేక అపాయింట్మెంట్లు తీసుకోవాల్సిన అవసరం లేదనీ భరోసానిచ్చారు.

ఉద్యోగుల కోరిక మేరకు కొత్త సంవత్సరంలో అన్ని హంగులతో కూడిన ఆడిటోరియం నిర్మిస్తామని,ఫీల్డ్ లో ఉండే ఏ.ఈ లకు ల్యాప్ టాప్ లు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే అన్ని రకాల ప్రమోషన్స్ ఇచ్చుకున్నాం..మిగతా పెండింగ్ అంశాలు కూడా సిఎం రేవంత్ రెడ్డి గారితో మాట్లాడి త్వరలో పరిష్కరిస్తామన్నారు.

రాష్ట్ర పురోగతిలో రోడ్లు భవనాలు శాఖ కీలక భూమిక పోషిస్తున్నదన్నారు. కాలేజీలు, టిమ్స్,నిమ్స్,ఉస్మానియా హాస్పిటల్స్, హైకోర్టు,జిల్లా కోర్టులు, కలెక్టరేట్లు తో పాటు 60వేల కోట్ల విలువైన రోడ్లు డబుల్ లేన్,ఫోర్ లేన్,6లేన్ రోడ్లు ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్నామని అన్నారు. హ్యామ్ రోడ్లు 11,399 కోట్లతో త్వరలో కొలిక్కి రానుందని ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా మాట్లాడతా అన్నారు.

రానున్న రోజుల్లో రీజినల్ రింగ్ రోడ్డు కు సమాంతరంగా రూరల్ రోడ్లు డెవలప్మెంట్ చేయాలని తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు వచ్చి,ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. మంచి రోడ్లు ఉన్నప్పుడే ఇది సాధ్యమని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లమన్నారు. గ్లోబల్ సమ్మిట్ వేదికగా చరిత్రలో ఎన్నడు లేని విధంగా మొదటి సారి ఆర్ అండ్ బి రోడ్ పాలసీని ఆవిష్కరించుకున్నామని తెలిపారు. శాఖ విజన్ కు నిదర్శనమన్నారు. మన్ననూరు శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్,గ్రీన్ ఫీల్డ్ హైవేలు,ఎన్నో గొప్ప కార్యక్రమాలతో ఆర్ అండ్ బి ముందుకు సాగుతోందనీ అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో అతిపెద్ద డిపార్ట్మెంట్ ఆర్ అండ్ బి అని కొనియాడారు.కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో తనకు ఉన్న పరిచయంతో 2ఏళ్లలో గతంలో ఎన్నడూ లేని విధంగా 2వేల కోట్ల సిఆర్ఐఎఫ్ నిధులు తెచ్చామని చెప్పారు. నూతన ప్రాజెక్టులతో అభివృద్ధి పథాన సాగుదాం..మీరు కష్టపడి పనిచేయండి..మంచి పేరు తీసుకురండి అని ఉద్యోగులకు హితబోధ చేశారు.

మీకు ఏమి కావాలన్నా ముఖ్యమంత్రిని అడిగి ఒప్పించే బాధ్యత తీసుకుంటానని,ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, నా హయాంలో రోడ్లు ? భవనాల శాఖలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించామని గుర్తు చేశారు.ఇక మరో ముఖ్యమైన విషయంగా, ఏపీ విభజనకు సంబంధించి ఇంకా పెండింగ్‌లో ఉన్న సీనియారిటీ సమస్యలను కూడా త్వరలో పరిష్కరిస్తామని, ఆ సమస్యలు పరిష్కారమైన వెంటనే, సీనియారిటీ ప్రకారం అన్ని కేడర్లలో పదోన్నతులు మంజూరు చేయబడతాయన్నారు. అదే విధంగా, రోడ్లు ? భవనాల శాఖలో ఉన్న 265 ఖాళీ పోస్టులను కూడా అత్యంత త్వరలో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ అభివృద్ధిలో రోడ్లు మరియు భవనాల శాఖ పాత్ర అత్యంత కీలకమైనది.

అందుకే మీరు అందరూ నిబద్ధత, నిజాయితీ, బాధ్యతతో పనిచేసి, నాణ్యమైన పనులు చేసి, "రైజింగ్ తెలంగాణ" అభివృద్ధి చెందుతున్న తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరుతున్నాను అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రోడ్లు భవనాల ఇంజినీర్ల సంఘాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఈఎన్సి లు మోహన్ నాయక్,జయ భారతి,సి.ఈ లు రాజేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,కిషన్ రావు,బి.వి రావు,లింగారెడ్డి, వసంత్ నాయక్,నర్సింగ్ రావు,పలువురు ఎస్.ఈ లు,ఈ.ఈ లు ఇంజనీర్లు,ఆర్ అండ్ బి ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్..కార్యవర్గ సభ్యులు,ఆర్ అండ్ బి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

# దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన బీమాకోరేగావ్

● ఆయన స్ఫూర్తితో పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తాం ● దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్

తెలంగాణ బ్యూరోప్రతినిధి: దళిత బహుజన జీవితాలకు వెలుగు ఇచ్చిన బీమా కోరేగావ్ మహర్ రేజిమెంట్ సౌర్య తిరుగుబాటును సూార్తే గా తీసుకొని రాజ్యాధికారం సాధన కోసం సమయత్తాం కావాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి క ృష? స్వరూప్ పిలిపు ఇచ్చారు జనవరి 1బీమా కోరేగావ్ మహర్ రేజిమెంట్ సౌర్య దివస్ సందర్భంగా నేడు ట్యాంక్ బండ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం దగ్గర దళిత బహుజన పార్టీ, ఆధ్వర్యంలో విజయ్ దివాస్ ప్రదర్శనలో పాల్గొన్నరు, తొలుత డా. అంబేద్కర్ విగ్రనికి, మహర్ సైనికుల అమరవీరుల స్థూపానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. వర? కుల అణిచివేత అంతక పిస్వా వైదిక బ్రాహ్మణ రాజ్యం సైనమును మహారాష్ట్ర లోని కేవలం 500 మహర్ సైనికులు 28000 వేల మంది పిస్వా సైన్యని చిత్తుగా ఓడించి దళిత బహుజనులకు స్వేఛ్చే, సమానత్వంను అందించిన మహర్ రీజ్మెంట్ ను నేడు దళిత బహుజన సమాజం ఆదర్శనంగా తీసుకోవాలన్నరు. భారతదేశం లోని మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ఛతిష్ గడ్ పూణే ప్రాతం లోని బీమా నది పూణే కేంద్రంగా విస్తరించిన వైదిక పిస్వా బ్రాహ్మణ మనువాదుల రాజ్యం పై దళిత బహుజన సమాజం చేసిన తొలి తిరుగుబాటు విజయం అన్నారు, మహర్ రీజ్మెంట్ సౌర్య విజయ్ దివస్ సూార్తేతో.. పిస్వా వారసులు అయినా నరేంద్ర మోడీ ఎన్డీఏ, ఆర్ఎస్ఎస్, మాఫియా సనాతన రాజ్యాని రాజకీయంగా డా. అంబేద్కర్ ఆలోచన విధాన వెలుగులో రాజకీయంగా వొడిచడమే మహర్ రీజ్మెంట్ కు దళిత బహుజన జాతి ఇచ్చే నిజమైన గణమైన నివాళులు అని పిలుపినిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐహెచ్ఆర్సి రాష్ట్ర లీగల్ కన్వీనర్ జి, విజకుమారి, మాల మహానాడు, తెల ంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జేఎన్ రావు, నక్క దేవేం దర్, దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇటీకాల గణేష్, దళిత బహుజన పార్టీ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పరి సుబ్బారావు, హై కోర్ట్ నాయవాదులు మద్దెల రాయప్ప, ఎం, నర్సింహాలు, విద్యార్థి నాయకులు చందు హేమత్ సాయి వంశీ తదితరులు పాల్గొన్నారు.



---

## టీడబ్ల్యూజేఎఫ్ మీడియా డైరీని ఆవిష్కరించిన గవర్నర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రూపొందించిన 2026 సంవత్సరం మీడియా డైరీని రాష్ట్ర గవర్నర్ జిషు?దేవ్ వర్మ గురువారం హైదరాబాద్ లోని లోక్ భవన్(రాజ్ భవన్)లో ఆవిష్కరించారు. ఈ సందఠరేగా ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ఫెడరేషన్ సంఘం గురించి, మీడియా డైరీ గురించి గవర్నర్ కు వివరించారు. మీడియా డైరీని పరిశీలించిన గవర్నర్ జిషు?దేవ్ వర్మ మాట్లాడుతూ, సమగ్ర సమాచారంతో రూపొందించిన ఈ మీడియా ప్రతి ఒక్కరికి ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. మీడియా డైరీ రూపొందించి ఫెడరేషన్ ప్రతినిధులను గవర్నర్ అభినందించారు. అంతకుముందు కార్యక్రమంలో పాల్గొన్న మామిడి సోమయ్యతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు, నాయకులు పద్మనాభరావు, జె.ఉదయభాస్కర్ రెడ్డి, గోపాల్ తదితరులు గవర్నర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షు తెలిపారు.అనంతరం సచివాలయంలో రాష్ట్ర సమాచార, పౌరసంబధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ కమీషనర్ సీహెచ్ ప్రియాంక లు టీడబ్ల్యూజేఎఫ్ మీడియా డైరీని వేర్వేరుగా ఆవిష్కరించారు. ఈ సందఠరేగా ఫెడరేషన్ ప్రతినిధులు మంత్రికి, స్పెషల్ కమీషనర్ లకు పూల బొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## జీ.ఓ 252పై త్వరలో జర్నలిస్టు సంఘాలతో సమావేశం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జర్నలిస్టులను విభజించి పాలించాలానే ఆలోచనతో, అక్రెడిటేషన్స్ లో కోత పెడుతూ తీసుకు వచ్చిన జీ.ఓ 252 ను సవరించాలని సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గురువారం సచివాలయంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చిన నేతలతో మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే కొత్త జీ.ఓ పై అన్ని జర్నలిస్టు సంఘాల నేతలతో సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, కోశాధికారి పి.యోగనంద్, తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి యార నవీన్ కుమార్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్, చిన్నపత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిజిగిరి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే హైదరాబాద్ నగర్ ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్. కోశాధికారి బాపు రావు, దెయ్యాల అశోక్ ఉన్నారు.

**మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతి**

అక్రెడిటేషన్స్ లో కోత పెడుతూ తీసుకు వచ్చిన జీ.ఓ 252 ను సవరించాలని కోరుతూ, అసెంబ్లీలో చర్చించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గురువారం నాడు మినిటర్స్ క్వార్టర్స్ లో రవాణా, బీ.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతిపత్రం ఇచ్చిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, కోశాధికారి పి.యోగనంద్, తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి యార నవీన్ కుమార్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్, చిన్నపత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిజిగిరి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే హైదరాబాద్ నగర్ ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్ తదితరు ఉన్నారు.

## అసెంబ్లీ సమావేశాల అనంతరం...

ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై దృష్టి

ఉద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి హామీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల అసెంబ్లీ సమావేశాల అనంతరం ఉద్యోగుల సమస్యల పరిష్కారం పై ద్రుష్టి పెడతానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మారం జగదీశ్వర్ , సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస రావులు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి . రేవంత్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపడానికి కల్సిన సందర్భలో ,ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి టిజిఇజెఎసి నాయకత్వం తీసుకురాగా అయన సానుకూలంగా స్పందించారు. ఈ సంధర్భంగా తెలంగాణ గజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బి. శ్యామ్ ను ముఖ్యమంత్రికి ఉద్యోగ సంఘాల నేతలు పరిచయం చేయగా ఆయనను అభినందించడం జరిగింది . అలాగే పదవి విరమణ చేసిన ప్రధాన కార్యదర్శి . సత్యనారాయణను ముఖ్యమంత్రి శాలువ తో సత్కరించి ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమములో ముజీబ్ హుస్సేన్, ఎ. సత్యనారాయణ,, మధుసూదన్ రెడ్డి, బి. శ్యామ్, అనిల్ కుమార్, కస్తూరి వెంకటేశ్వర్లు, తిరుపతి యాదవ్, సత్యనారాయణ గౌడ్, సహదేవ్, నరహరి రావు, శ్రీరామ్ రెడ్డి, శిరీష, సురేష్ నాయక్, ఎం.బి. కృష్ణ యాదవ్, డాక్టర్ రామారావు, నరసింహా రెడ్డి, షౌకత్ హుస్సేన్, లక్ష్మణ్ గౌడ్ తడితరులు ఉన్నారు.

## బాసర ఐఐఈడీ సెల్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన గవర్నర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ బాసరలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ)లో ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (ఐఐఈడీ) సెల్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. ఆర్జీయూకేటీ బాసరలో ఐఐఈడీ సెల్‌ను ఏర్పాటు చేయడానికి గౌరవ గవర్నర్ తన విచక్షణా నిధుల నుండి నిధులను మంజూరు చేశారు. గ్రామీణ యువత సాంకేతిక విద్య కోసం ఏర్పాటు చేయబడిన ఆర్జీయూకేటీ సెల్ ద్వారా ఆవిష్కర్తలు మరియు వ్యవస్థాపకులను ప్రోత్సహిస్తుందని గవర్నర్ పేర్కొన్నారు. ఐఐఈడీ సెల్ వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ మరియు స్థిరత్వ సవాళ్లకు మార్గదర్శకత్వం, మౌలిక సదుపాయాలు, పరిశ్రమ సంబంధాలు మరియు స్టార్టప్ సహాయాన్ని అందిస్తుంది. సమ్మిళిత వృద్ధి కోసం నైతికంగా ఆవిష్కరణలు చేయాలని ఆయన విద్యార్థులను కోరారు, ఆర్జీయూకేటీ బాసర్ విక్సిత్ భారత్ ఆవిష్కరణ కేంద్రంగా నాయకత్వం వహిస్తుందని నమ్మకంగా ఉన్నారు. ఐఐఈడీ సెల్‌కు అన్ని విధాలుగా మద్దతు ఇస్తానని ఆయన హామీ ఇచ్చారు.



# దూకుడు మీదున్న బంగారం



## విశ్వరూపం చూపుతున్న వెండి

## 2026లో ధరలు పెరిగేనా? తగ్గేనా?

**2026లోనైనా బంగారం, వెండి ధరలు తగ్గుతాయా? మరింత పెరుగుతాయా? ఇండియాలో ఇప్పుడున్న బిగ్గెస్ట్ డౌట్ ఇదే. గోల్డ్ రేటు తగ్గుతుంది.. ఇంతకు పడిపోతుంది.. అంతకు పడిపోతుంది అనే లీకులు తప్ప.. రేటు పడింది లేదు.. తగ్గింది లేదు. వెండి కూడా మొండిగా పెరిగిపోయింది. బంగారంతో పోటీపడుతూ.. లక్షల్లో రేటు పలుకుతోంది. మరి.. కొత్త ఏడాదిలోనైనా.. బంగారం, వెండి ధరలు దిగొస్తాయా? అన్న సంశయం సామాన్యులనే కాదు మార్కెట్ వర్గాలలోనూ కనిపిస్తోంది. ఇందుకు సంబంధించిన మరిన్ని వివరాలలోకివెళితే.....**

2026లోనైనా గోల్డ్ రన్ ఆగుతుందా? అంటే.. కచ్చితంగా డౌటే! 2025 సంవత్సరం మొదలైనప్పుడు గోల్డ్ రేటెంతో తెలుసా? 24 క్యారెట్ల తులం బంగారం 78 వేలు. 22 క్యారెట్ గోల్డ్.. అప్పుడు 72 వేలు. అదే గోల్డ్ ఇప్పుడెంతో తెలుసా.? లక్షా 38 వేలకు పైనే! 10 గ్రాముల.. 22 క్యారెట్ గోల్డ్ లక్షా 24 వేలకు పైనే! జనవరితో పోలిస్తే.. డిసెంబర్ చివరి నాటికి 45 వేలకు పైనే పెరిగింది. గోల్డ్ రేటు ఇంతలా పెరుగుతుందని ఎవరూ ఊహించలేదు. ఈ రికార్డు స్థాయి రేట్లు.. ఇన్వెస్టర్లకు అత్యధికంగా లాభాలు తెచ్చిపెట్టాయ్. ఈ క్రమంలో.. 2026లో బంగారం, వెండి ధరలు ఏ దిశగా వెళ్తాయన్నది ఇంట్రెస్టింగ్‌గా మారింది. ధరలు ఇక్కడే స్థిరపడతాయా? లేక తగ్గుతాయా? మరింత పెరుగుతాయా? అనే చర్చ జోరుగా సాగుతోంది. కొత్త సంవత్సరంలోనైనా గోల్డ్, సిల్వర్ రేట్లు తగ్గుతాయా అంటే.. అలాంటి ఆశలేమీ పెట్టుకోవద్దనే సమాధానాలే వినిపిస్తున్నాయ్. ప్రస్తుత పరిస్థితులు, అంతర్జాతీయ మార్కెట్ విశ్లేషణల్ని చూస్తే.. బంగారం ధరలు భారీగా తగ్గే అవకాశాలు చాలా తక్కువని నిపుణులు చెబుతున్నారు. 2026లోనూ.. వీటి జోరు కొనసాగే సూచనలే ఎక్కువగా కనిపిస్తున్నాయ్. బంగారం ఇప్పటికే.. లక్షా 40 వేలను టచ్ చేసేందుకు రెడీగా ఉండగా.. వెండి ధర కిలో రెండున్నర లక్షల మార్క్‌ని ఎప్పుడో దాటేసింది. సామాన్యులకు ఇవి అందని ద్రాక్షలా మారుతున్నా.. రేట్ల పెరుగుదలకు అనేక కారణాలున్నాయ్.

**రికార్డు స్థాయిలో ధరల పెరుగుదల** గత డిసెంబర్ 2024లో రూ.75,233 వద్ద ఉన్న బంగారం ధర.. ఇప్పుడు రూ.1,33,589కి చేరింది. అదే సమయంలో వెండి కిలోకు రూ. 85,146 నుండి రూ. 2,08,062కి ఎగబాకింది. ప్రపంచ దేశాల కేంద్ర బ్యాంకుల కొనుగోళు,, అమెరికా సుంకాల విధింపు వల్ల ఏర్పడిన ఆర్థిక అనిశ్చితి ఈ ధరల



పెరుగుదలకు ప్రధాన కారణాలుగా నిలిచాయి.

**బంగారం వెండి: ఏది బెస్ట్?** పరిశ్రమల్లో డిమాండ్ ఎక్కువగా ఉండటం, సరఫరా తక్కువగా ఉండటం వల్ల వెండి ధరలు వేగంగా పెరిగే అవకాశం ఉందని రిద్ధి సిద్ధి బులియన్స్ పృథ్వీరాజ్ కొఠారి తెలిపారు. ముఖ్యంగా 2026 మొదటి అర్ధభాగంలో వెండి దూసుకుపోవచ్చు. పోర్ట్‌ఫోలియో స్థిరత్వం కోసం బంగారం ఎప్పుడూ ఉత్తమమైనది. మార్కెట్ ఒడిదుడుకులను తట్టుకోవడానికి ఇది ఒక రక్షణ కవచంలా పనిచేస్తుందని చెప్పారు.

**పెట్టుబడి వ్యూహం** నిపుణులు ఇచ్చే సలహా ఏంటంటే.. బంగారంపై దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం పద్ధతిలో పెట్టుబడి పెట్టడం శ్రేయస్కరం. ఇది సగటు కొనుగోలు వ్యయాన్ని తగ్గిస్తుంది. వెండిలో అస్థిరత ఎక్కువ. కాబట్టి మార్కెట్ తగ్గినప్పుడు ఏకమొత్తంగా లేదా క్రమబద్ధమైన ల ద్వారా చిన్న మొత్తాల్లో పెట్టుబడి పెట్టాలని క్యాపిటల్ వైస్ ప్రెసిడెంట్ సిద్ధార్థ్ జైన్ సూచించారు.

**బంగారం వెండి నిష్పత్తి :** సంవత్సరం ప్రారంభంలో 87గా ఉన్న బంగారం-వెండి నిష్పత్తి ప్రస్తుతం 64.70కి పడిపోయింది. ఈ నిష్పత్తి తగ్గడం అంటే వెండి ధర వేగంగా పెరుగుతోందని అర్థం. చారిత్రాత్మక పరిస్థితులను బట్టి చూస్తే వెండి తన దూకుడును కొనసాగిస్తూ బంగారం ధరతో ఉన్న వ్యత్యాసాన్ని మరింత తగ్గించే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. 2026లో కూడా బంగారం, వెండి సానుకూల ధోరణిలోనే ఉంటాయని అని ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అక్ష కాంబోజ్ తెలిపారు. అయితే ఇన్వెస్టర్లు తమ రిస్క్ సామర్థ్యాన్ని బట్టి స్థిరత్వం కోసం బంగారాన్ని, అధిక లాభాల కోసం వెండిని ఎంచుకోవాలని వారు సూచిస్తున్నారు.

**ఇండస్ట్రియల్ డిమాండ్‌తో దూసుకెళ్తున్న వెండి ధరలు** ఈ సంవత్సరంపై వెండిపై పెట్టుబడి పెట్టిన వారికి కూడా లాభాల పంట పండింది. ఇప్పటివరకు వెండి ధర 170 శాతం మేర పెరిగింది. ఇండియాలో.. కిలో వెండి రెండు లక్షల 60 వేల మార్క్ కూడా దాటింది. వెండి కేవలం ఆభరణాలకే పరిమితం కాలేదు. దీనికి ఇండస్ట్రియల్ డిమాండ్ విపరీతంగా పెరిగింది. సోలార్ ప్యానెల్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, సెమీకండక్టర్ల తయారీలో వెండిని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. 2026 నాటికి ఈ రంగాల్లో డిమాండ్ మరింత పెరగనుంది. కొన్నేళ్లుగా వెండి ఉత్పత్తి కంటే.. వినియోగమే ఎక్కువగా ఉంది. కొత్త మైనింగ్ గనులు రాకపోవడం వల్ల వెండికి కొరత ఏర్పడి ధరలు పెరుగుతున్నాయి. వెండి సప్లైలో కొంతకు తోడు పారిశ్రామిక డిమాండ్ కూడా ఎక్కువ కావడంతో.. కొత్త సంవత్సరంలో వెండి రేట్లు మరింత పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. రాబోయే రోజుల్లో వెండి అత్యంత విలువైన ఆస్తిగా మారనుందని చెబుతున్నారు. ఈ ధర 100 డాలర్లకు ఎప్పుడు చేరుకుంటుందనే అంశంపై పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. డిసెంబర్‌లో మొదలైన సిల్వర్ రన్.. కొత్త ఏడాదిలో కొత్త రికార్డుకు చేరుకుటుందని చెబుతున్నారు.

**బంగారం వైపు పరుగులు..** 2026 నాటికి రికార్డు ధరల అంచనాలు ప్రపంచ ఆర్థిక మందగమనం, సంక్షోభం తలెత్తుతుందనే అంచనాలతో.. ఇన్వెస్టర్లంతా సురక్షితమైన పెట్టుబడి మార్గాల వైపు చూస్తున్నారు. ముఖ్యంగా.. బంగారం, వెండి ధరలు ఆకాశాన్ని తాకుతాయని.. మార్కెట్ నిపుణులు బలంగా అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు బంగారం కొనుగోళ్లను పెంచడం, వడ్డీ రేట్ల తగ్గింపు లాంటి అంశాలు కొత్త ఏడాదిలోనూ బంగారం, వెండి ధరలను పెంచుతుందని నిపుణులు భావిస్తున్నారు. కొన్ని అంతర్జాతీయ సంస్థలు 2026 నాటికి ఔన్స్ గోల్డ్ ధర 4500 డాలర్ల నుంచి 5 వేల దాకా చేరొచ్చని అంచనా వేస్తున్నాయ్. భారతీయ మార్కెట్‌లో.. 10 గ్రాముల గోల్డ్ లక్షన్నర నుంచి లక్షా 80 వేల దాకా వెళ్లే చాన్స్ ఉంది. ఈ పరిస్థితుల్లో గోల్డ్‌ని కొనగలమా? సామాన్యులు దాని వైపు చూడగలరా? అనే చర్చ మొదలైంది. అయితే.. రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడని వారు, తమ పెట్టుబడికి భద్రత కోరుకునే వారు బంగారాన్ని ఎంచుకోవచ్చు. ఎందుకంటే.. ఇది వెండి కంటే తక్కువ అస్థిరతని కలిగి ఉంటుంది.

### బంగారంవెండి పెట్టుబడుల్లో కొత్త వ్యూహం

బ్యాంక్ ఆఫ్ అమెరికా అంచనా ప్రకారం.. 2026 నాటికి వెండి ఔన్స్‌కు 65 డాలర్ల నుంచి 80 డాలర్లకు చేరొచ్చు. మన దేశంలో కిలో వెండి 3 లక్షల మార్క్‌ని టచ్ చేసే అవకాశం ఉంది. అందువల్ల.. కొంచెం రిస్క్ తీసుకొని.. ఎక్కువ శాతం లాభాలు ఆశించే వారికి వెండి బెస్ట్ ఛాయిస్ అంటున్నారు. గతేడాది కాలంలో బంగారం కంటే.. వెండి ఎక్కువ శాతం వృద్ధిని నమోదు చేసింది. మార్కెట్ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నదాని ప్రకారం.. 2025లో వచ్చిన ర్యాలీ.. 2026లోనూ కొనసాగుతుంది. అందువల్ల.. మొత్తం డబ్బుని ఒకే చోట పెట్టకుండా.. పెట్టుబడిలో 20 శాతం బంగారానికి, 10 శాతం వెండికి కేటాయించడం మంచిదంటున్నారు. వెండి ధరలు పెరగడానికి.. గ్రీన్ ఎనర్జీ రంగంలో దాని వాడకం పెరగడమే ప్రధాన కారణం. సప్లై తగ్గి.. డిమాండ్ పెరగడమే వెండికి ప్లస్ పాయింట్. స్థిరత్వం కావాలంటే.. బంగారం వైపు మొగ్గు చూపమంటున్నారు. ఇన్వెస్టర్‌గా ఉండి.. రాబోయే రెండేళ్లలో భారీ రిటర్న్స్ ఆశిస్తుంటే మాత్రం.. వెండిపై పెట్టుబడి పెట్టడం తెలివైన పనిగా చెబుతున్నారు. ఒక్కసారిగా భారీ మొత్తంలో కాకుండా.. తక్కువం మొత్తంలో వాయిదాల పద్ధతిలో గోల్డ్, సిల్వర్ ఈటీఎఫ్‌ల ద్వారా పెట్టుబడి పెట్టడం ఉత్తమం అంటున్నారు.

### బంగారం జోరు.. వెండికీ ఊపు



బంగారం ధరల్లో పెరుగుదల కూడా వెండికి ఊపునిచ్చింది. ఏఐ జనరేషన్‌లో పారిశ్రామిక రంగానికి కీలకంగా మారిన వెండిని.. అమెరికా ఇటీవలే క్రిటికల్ ఖనిజంగా గుర్తించింది. మరోవైపు.. సురక్షిత పెట్టుబడి సాధనంగా వెండికి ఎప్పటి నుంచో పేరు స్థిరపడింది. దాంతో.. వెండి కొనుగోళ్లు పెరిగాయ్. కొత్త ఏడాదిలో కిలో వెండి ధర 3 లక్షల దాకా వెళ్లొచ్చని కొన్ని బ్రోకరేజ్ సంస్థలు అంచనా వేస్తున్నాయ్. మరోవైపు.. భారత్, చైనా సెంట్రల్ బ్యాంకులు కూడా తమ దగ్గరున్న డాలర్ నిల్వలను తగ్గించుకుంటూ.. బంగారాన్ని భారీగా కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నాయ్. అంతర్జాతీయ మార్కెట్‌లో అమెరికా డాలర్ విలువ తగ్గినప్పుడు, బంగారం ధరలు ఆటోమేటిక్‌గా పెరుగుతాయ్. అందువల్ల.. కొత్త ఏడాదిలో డాలర్ మరింత బలహీనపడొచ్చనే అంచనాలు ఉన్నాయ్. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశాలున్నాయన్న లీకులు కూడా.. బంగారం రేట్లకు మరింత ఊతమిస్తోంది. 2026లో ప్రపంచ ఆర్థిక సంక్షోభం సంభవించే అవకాశం ఉందనే అంచనాలు ఎక్కువగా వినిపిస్తున్నాయ్. అదే జరిగితే.. గోల్డ్ రేట్లు మరింత పెరిగిపోతాయ్. అయితే.. పెట్టుబడి కోసం.. ఏది కొంటే ఎక్కువ లాభాలు వస్తాయ్? మార్కెట్ నిపుణులు ఏమంటున్నారు? ఇప్పుడున్న పరిస్థితుల్లో.. బంగారం, వెండిలో.. ఏది కొంటే బెటర్?

### కొత్త ఏడాదిలో బంగారంవెండి పెట్టుబడులు.. ధరలను ప్రభావితం చేసే అంశాలివే

కొత్త ఏడాదిలో బంగారం, వెండి ధరలను ప్రధానంగా కొన్ని అంశాలు ప్రభావితం చేయనున్నాయి. అందులో.. మొట్టమొదటిది వడ్డీ రేట్లే. తరచుగా అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గినప్పుడు డాలర్ బలహీనపడుతుంది. వడ్డీ రేట్లు తక్కువగా ఉన్నప్పుడు బ్యాంకుల్లో డబ్బు ఉంచడం కంటే, బంగారంపై పెట్టుబడి పెట్టడం లాభదాయకంగా మారుతుంది. భౌగోళిక ఉద్రిక్తతలు, మాంద్యం భయాలు, ఈటీఎఫ్ పెట్టుబడులు, పారిశ్రామిక డిమాండ్ కూడా ధరలను ప్రభావితం చేయనున్నాయి. బంగారం, వెండి కొనుగోలు చేసేందుకు ఇదే సరైన సమయమా అని ఆలోచిస్తున్న వారికి.. నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు. ఆభరణాల కోసమైతే.. ధరలు తగ్గే దాకా వేచి చూడకుండా.. అవసరమైనప్పుడు కొనుగోలు చేయడం, విడతలవారీగా కొనడం మంచిదని సూచిస్తున్నారు. కొత్త సంవత్సరంలో బంగారం సురక్షితమైన పెట్టుబడిగా కొనసాగుతుంది. ఎందుకంటే.. గోల్డ్ రేట్లు స్థిరంగా పెరిగే అవకాశం ఉంది. పోర్ట్‌ఫోలియోలో 70% బంగారం, 30% వెండి ఉండేలా ప్లాన్ చేసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

– వి.వి.రమణ , 94407 40015



### స్టాక్, కరెన్సీ మార్కెట్లకు షాక్?

గోల్డ్‌మన్ సాచ్స్, వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ లాంటి ప్రముఖ ఆర్థిక సంస్థలు, మార్కెట్ విశ్లేషకుల అంచనాల ప్రకారం.. 2026లో బంగారం ధర మరో 15 శాతం నుంచి 30 శాతం పెరిగే అవకాశం ఉంది. ఇందుకు.. 2026లో ప్రపంచ ఆర్థిక సంక్షోభం సంభవించే అవకాశం ఉందని చెబుతున్నారు. ప్రపంచం.. నగదు కొరత, బ్యాంకింగ్, ద్రవ్య సంక్షోభం దిశగా వెళ్తుందనే అంచనాలున్నాయ్. అలాంటి కాలంలో.. బంగారం విలువ అమాంతం పెరుగుతుందని చరిత్ర చెబుతోంది. అదే జరిగితే.. ఇండియాలో వచ్చే దీపావళి నాటికి 10 గ్రాముల బంగారం ధర లక్షా 60 వేలు దాటి కొత్త రికార్డు నెలకొల్పే అవకాశం ఉంది. భవిష్యత్తులో స్టాక్, కరెన్సీ మార్కెట్లకు భారీ షాక్ తలుగుతుందని పెట్టుబడిదారులు భయపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో.. బంగారం సేఫ్ హెవెన్‌గా కనిపిస్తోంది. అందుకోసమే.. గోల్డ్, సిల్వర్ ధరలు ఎంత పెరుగుతున్నా.. చాలా మంది దానిని లాభదాయకమైన పెట్టుబడిగానే చూస్తున్నారు. రేటు ఎక్కువైనా కొనేస్తున్నారు. సాధారణంగానే.. ప్రపంచవ్యాప్తంగా యుద్ధ వాతావరణం, ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పుడు, ఇన్వెస్టర్లు స్టాక్ మార్కెట్ కంటే బంగారం పైనే ఎక్కువ నమ్మకం ఉంచుతారు. ఇదే.. డిమాండ్‌ని పెంచుతోంది.



# బ్లిట్జ్‌లో అర్జున్‌కు కాంస్యం





ఫిడే' వరల్డ్ చెస్ చాంపియన్స్ బ్లిట్జ్ విభాగంలో కాంస్య పతకం సాధించిన భారత గ్రాండ్మాస్టర్, తెలంగాణకు చెందిన అర్జున్ ఇరిగేశిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేకంగా అభినందించారు. దోహా వేదికగా జరిగిన ఈ టోర్నీ సెమీఫైనల్లో ఓడిన అర్జున్ కాంస్యం దక్కించుకున్నాడు. అంతకుముందు ర్యాపిడ్ విభాగంలోనూ అర్జున్ కాంస్యం గెలిచాడు. తద్వారా విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ఒకే వరల్డ్ చాంపియన్షిప్ రెండు విభాగాల్లో పతకాలు సాధించిన తొలి భారత ఆటగాడిగా అర్జున్ నిలిచాడు.

సెమీఫైనల్కు ముందు 19 రౌండ్లలో కలిపి 15 పాయింట్లతో అగ్ర స్థానంలో నిలిచిన అర్జున్... వరల్డ్ నంబర్వన్ కార్ల్సన్ సహా పలువురు ప్రముఖ ఆటగాళ్లపై విజయాలు సాధించాడు. అయితే సెమీస్లో మాత్రం ఉజ్బెకిస్తాన్ గ్రాండ్మాస్టర్ అబ్దుసత్తొరోవ్ నొదిర్బెక్ చేతిలో ఓడి మూడో స్థానానికి పరిమితమయ్యాడు. 'చదరంగంలో భారత్ జోరు కొనసాగుతోంది. వరల్డ్ చెస్ చాంపియన్షిప్ బ్లిట్జ్ విభాగంలో కాంస్యం నెగ్గిన అర్జున్ ఇరిగేశికి అభినందనలు.

ఇటీవల ర్యాపిడ్ విభాగంలోనూ కాంస్యం నెగ్గిన అర్జున్... బ్లిట్జ్‌నూ సత్తా చాటాడు. అతడి విజయం దేశ యువతకు స్ఫూర్తి. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి' అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. వరల్డ్ చాంపియన్షిప్లో విజేతలకు 'ఫిడే' బుధవారం పతకాలు అందజేసింది.

అర్జున్ రెండు కాంస్య పతకాలు అందుకోగా, మహిళల ర్యాపిడ్లో కాంస్యం గెలుచుకున్న ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణి కోనేరు హంపికి కాంస్యం అందించారు. కార్ల్సన్ అటు ర్యాపిడ్, ఇటు బ్లిట్జ్ రెండు విభాగాల్లోనూ విజేతలుగా నిలిచాడు. ముగింపు కార్యక్రమంలో 'ఫిడే' అధికారులతో పాటు భారత దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ పాల్గొన్నాడు.

'నాకౌట్లో నమ్మకం కలిగింది' : వరల్డ్ ర్యాపిడ్, బ్లిట్జ్ చాంపియన్షిప్లలో రెండు టైటిల్స్ సాధించడం పట్ల నార్వే స్టార్ మాగ్నస్ కార్ల్సన్ సంతోషం వ్యక్తం చేశాడు. తనకు సంబంధించి ఆరంభంలో టోర్నీ కఠినంగా సాగినా...చివరకు గెలవగలనని నమ్మానని అతను చెప్పాడు. 'ఈ టోర్నమెంట్ ఆశించినంత సులువుగా సాగలేదు. ఫలితం ప్రతికూలంగా కూడా వచ్చి ఉండేది. అయితే నాకౌట్కు వెళ్లిన తర్వాత నాపై నమ్మకం పెరిగింది. ఈ దశలో మరింత ఉత్సాహంగా, బాగా ఆడగలనని అనిపించింది. చివరకు అది బాగా పని చేసింది' అని విజయానంతరం కార్ల్సన్ వ్యాఖ్యానించాడు.మరో వైపు రెండు టైటిల్స్ నెగ్గినా కార్ల్సన్ క్రీడా స్ఫూర్తిని ఉల్లంఘించాడంటూ వివాదం రేగింది. స్విస్ విభాగం 14వ రౌండ్లో హైక్ మార్టిరోస్యాన్ (ఆర్మేనియా)తో అతను తలపడిన సందర్భంలో అనూహ్య ఘటన జరిగింది. వేగంగా ఆడే ప్రయత్నంలో అతని చేతులు తగిలి బోర్డుపై ఉన్న పావులు కొన్ని కింద పడిపోయాయి. అప్పటికి అతని వద్ద రెండు సెకన్ల సమయం మాత్రమే మిగిలి ఉంది. పావులను సరైన స్థానంలో పెట్టే ప్రయత్నంలో అతను టైమింగ్ క్లాక్ను నిలిపివేశాడు. ఫలితంగా అతనికి ఆ రెండు సెకన్ల అదనపు సమయం కలిసొచ్చింది. ఇది నిబంధనలకు విరుద్ధం. దాంతో ఆర్బిటర్స్ జోక్యం చేసుకొని మాగ్నస్పై చర్య తీసుకున్నారు. మార్టిరోస్యాన్ను విజేతగా ప్రకటించారు. దీనికి అంగీకరిస్తూ అతను వైదొలిగాడు.

## యూఎస్ఏ జట్టుపై వివాదం




యూఎస్ఏ టీ20 ప్రపంచకప్ 2026 జట్టులో వివాదాస్పద ఎంపికలు జరిగినట్లు తెలుస్తుంది. సెలక్షన్ కమిటీ పాత్ర లేకుండా కోచ్ పుబుడు దసనాయకే, కెప్టెన్ మోనాంక్ పటేల్ అనూహ్య నిరయాలు తీసుకున్నారని సమాచారం. మెగా టోర్నీ కోసం జట్టును అధికారికంగా ప్రకటించనప్పటికీ.. పలువురు ఆటగాళ్లను సెలక్షన్ కమిటీ ప్రమేయం లేకుండానే ఎంపిక చేశారని ఓ అమెరికా సీనియర్ జర్నలిస్ట్ తెలిపారు.స్థానికంగా జరిగే మేజర్ లీగ్ క్రికెట్లో ఒక్క మ్యాచ్ కూడా ఆడకుండానే శ్రీలంక బ్యాటర్ షేహాన్ జయసూర్యకు నేరుగా ప్రపంచకప్ జట్టులో చోటు కల్పించారని తెలుస్తుంది. పాకిస్తాన్ మాజీ ఆటగాడు ఎహ్సాన్ అదిల్ను కూడా అర్హత ప్రామాణాలు చూడకుండా జట్టులోకి తీసుకున్నారని సమాచారం.యూఎస్ఏ హెడ్ కోచ్గా శ్రీలంక మాజీ ప్లేయర్ పుబుడు దసనాయకే బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇలాంటి వివాదాస్పద నిరయాలే తీసుకుంటున్నారని స్థానిక మీడియా అంటుంది. జట్టు ఎంపికలో కోచ్ పాత్రను పరిమితం చేయాలని జర్నలిస్టు యూఎస్ఏ క్రికెట్ బోర్డుకు సూచిస్తున్నారు.ప్రస్తుతం అందుతున్న లీకుల ప్రకారం.. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న 2026 టీ20 ప్రపంచకప్ (ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8) కోసం ఎంపిక చేసిన 18 మంది సభ్యుల యూఎస్ఏ జట్టు ఇలా ఉంది. ఈ జట్టుకు కెప్టెన్గా మోనాంక్ పటేల్ వ్యవహరించనుండగా.. వైస్ కెప్టెన్గా జెస్సీ సింగ్ ఎంపికయ్యాడు.మాజీ పాకిస్తాన్ ఆటగాడు ఎహ్సాన్ అదిల్, మాజీ శ్రీలంక బ్యాటర్ షేహాన్ జయసూర్య, లెగ్ స్పిన్నర్ మహ్మద్ మొహ్సిన్, మహారాష్ట్రలో (భారత్) జన్మించిన స్టార్ శుభమ్ రంజనేమ తొలిసారి జట్టులో చోటు దక్కించుకున్నారు. ఈ జట్టుకు ఫాస్ట్ బౌలింగ్ మరియు అసిస్టెంట్ కోచ్ను నియమించినట్లు తెలుస్తుంది.కోచ్ పుబుడు దసనాయకే ప్రోద్భలంతో మాజీ శ్రీలంక ఫాస్ట్ బౌలర్ దమ్మిక ప్రసాద్కు ఆ పదవి కట్టబెట్టారని సమాచారం.టీ20 ప్రపంచకప్ 2026 కోసం ఎంపిక చేసిన యూఎస్ఏ జట్టు (లీకుల ప్రకారం).. మోనాంక్ పటేల్ (కెప్టెన్), జెస్సీ సింగ్ (వైస్ కెప్టెన్), ఎహ్సాన్ అదిల్, ఆండ్రీస్ గౌస్, షయాన్ జహంగీర్, షేహాన్ జయసూర్య, ఆరోన్ జోన్స్, నోస్తుష్ కెన్జిగే, అలీ ఖాన్, సంజయ్ కృష?మూర్తి, మిలింద్ కుమార్, మహ్మద్ మొహ్సిన్, సాయి ముక్కమల్లా, సౌరభ్ నేత్రవల్కర్, శుభమ్ రంజానే, హర్మీత్ సింగ్, రుషిల్ ఉగర్కర్, షాడ్లీ వాన్ స్కాల్విక్. కాగా, 2026 టీ20 ప్రపంచకప్లో యూఎస్ఏ గ్రూప్-ఏలో ఉంది. ఈ గ్రూప్లో యూఎస్ఏతో పాటు డిఫెండింగ్ ఛాంపియన్ టీమిండియా, పాకిస్తాన్, నెదర్లాండ్స్, నమీబియా జట్లు ఉన్నాయి. మెగా టోర్నీలో యూఎస్ఏ తమ తొలి మ్యాచ్లో (ఫిబ్రవరి 7) భారత్ను ఢీకొంటుంది. అనంతం ఫిబ్రవరి 10న పాకిస్తాన్, 13న నెదర్లాండ్స్, 15న నమీబియాతో పోటీపడనుంది.

# జాతీయ క్రీడా చట్టం అమలు



కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన నిబంధనలతో జాతీయ క్రీడా పాలన చట్టం గురువారం పాక్షికంగా అమల్లోకి వచ్చింది. ఈ నిబంధనలు సర్వాధికారాలు గల జాతీయ క్రీడా మండలి (ఎన్ఎస్బి) మరియు క్రీడా వివాదాలను పరిష్కరించడానికి ఒక ట్రిబ్యునల్ను ఏర్పాటు చేయడానికి మార్గం సుగమం చేస్తాయి.ఈ చట్టాన్ని గత ఏడాది ఆగస్టు 18న నోటిఫై చేశారు మరియు దీనిని క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియా దేశంలోనే అతిపెద్ద క్రీడా సంస్కరణగా అభివరి?ంచారు.అమల్లోకి తీసుకువస్తున్న నిబంధనలు జాతీయ ఒలింపిక్ కమిటీ, జాతీయ పారాలింపిక్ కమిటీ, జాతీయ క్రీడా సమాఖ్యలు (ఎన్ఎస్ఎఫ్) మరియు ప్రాంతీయ క్రీడా సమాఖ్యలతో సహా జాతీయ క్రీడా సంస్థల స్థాపన మరియు పాలనా చట్రానికి సంబంధించినవి."...సదరు చట్టంలోని సెక్షన్లు 1 నుండి 3 వరకు, సెక్షన్ 4లోని ఉప-సెక్షన్లు (1), (2) మరియు (4), సెక్షన్ 5లోని ఉప-సెక్షన్లు (1) మరియు (2), సెక్షన్ 8లోని ఉప-సెక్షన్ (5), సెక్షన్ 11లోని ఉప-సెక్షన్ (1), సెక్షన్లు 14 మరియు 15, సెక్షన్ 17లోని ఉప-సెక్షన్లు (1) నుండి (7) మరియు (10), సెక్షన్లు 30 మరియు 31, మరియు సెక్షన్లు 33 నుండి 38 వరకు ఉన్న నిబంధనలు అమల్లోకి వస్తాయి," అని బుధవారం రాత్రి క్రీడా మంత్రిత్వ శాఖ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొంది.చట్టంలోని నిబంధనల ప్రకారం ఎన్నికలు జరిగిన తర్వాత, ఈ సంస్థలన్నింటికీ 15 మందికి మించని కార్యనిర్వాహక కమిటీలు ఉండాలి, అందులో కనీసం ఇద్దరు ప్రతిభావంతులైన క్రీడాకారులు (ఎస్ఓఎం) ఉండాలి.ఈ పాక్షిక అమలుతో జాతీయ క్రీడా మండలి (ఎన్ఎస్బి) మరియు జాతీయ క్రీడా ట్రిబ్యునల్ (ఎన్ఎస్టి) ఏర్పాటు ప్రక్రియ కూడా ప్రారంభమవుతుంది.ఎన్ఎస్బిలో ఒక చైర్పర్సన్ మరియు సభ్యులు ఉంటారు, వీరిని కేంద్ర ప్రభుత్వం "ప్రజా పరిపాలన, క్రీడా పాలన, క్రీడా చట్టం మరియు ఇతర సంబంధిత రంగాలలో ప్రత్యేక పరిజ్ఞానం లేదా ఆచరణాత్మక అనుభవం ఉన్న సామర్థ్యం, నిజాయితీ మరియు హోదా కలిగిన వ్యక్తుల" నుండి నియమిస్తుంది.ఈ నియామకాలు ఇంకా ఖరారు కాని ఒక అన్వేషణ-కమ్-ఎంపిక కమిటీ సిఫార్సుల ఆధారంగా జరుగుతాయి. "చట్టాన్ని దశలవారీగా ప్రారంభించడం అనేది చట్టబద్ధమైన క్రీడా పాలనా చట్రానికి సజావుగా మారడాన్ని నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది," అని మంత్రిత్వ శాఖ తెలిపింది.రాబోయే కొన్ని నెలల్లో ఎన్నికలు జరగాల్సిన ఎన్ఎస్ఎఫ్లకు, చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయడానికి వీలుగా ఈ ప్రక్రియను డిసెంబర్ వరకు వాయిదా వేయడానికి మంత్రిత్వ శాఖ ఇప్పటికే అనుమతించింది. దీని అర్థం ఆల్ ఇండియా ఫుట్బాల్ ఫెడరేషన్ ఎన్నికలు సంవత్సరంలో చాలా ఆలస్యంగా జరుగుతాయని."జనవరి 1, 2026 నుండి, చట్టంలోని నోటిఫై చేయబడిన నిబంధనల ప్రకారం ఊహించిన సంస్థాగత యంత్రాంగాలు కార్యరూపం దాలుస్తాయి," అని అందులో పేర్కొంది.ముగ్గురు సభ్యులతో కూడిన సంస్థగా ప్రతిపాదించబడిన ఎన్ఎస్బికి, చట్టం పూర్తిగా అమల్లోకి వచ్చిన తర్వాత, జాతీయ క్రీడా సమాఖ్యలకు (ఎన్ఎస్ఎఫ్లు) అనుబంధ గుర్తింపు ఇవ్వడమే కాకుండా, వాటి ఆర్థిక కార్యకలాపాలను పర్యవేక్షించే మరియు ఏవైనా తప్పులకు పాల్పడితే వాటిని శిక్షించే అధికారం కూడా ఉంటుంది.ప్రభుత్వ నిధులు పొందడానికి అర్హత సాధించాలంటే, ఎన్ఎస్ఎఫ్లు ఎన్ఎస్బి అనుబంధ గుర్తింపు పొందడం తప్పనిసరి. ఎన్ఎస్బిలోని సభ్యులందరికీ గరిష్ట వయోపరిమితి 65 సంవత్సరాలుగా నిర?యించబడింది మరియు వయోపరిమితికి లోబడి సభ్యులందరూ మరో పర్యాయం పునఃనియామకానికి అర్హులు.అక్టోబర్లో మంత్రిత్వ శాఖ ప్రజల అభిప్రాయం కోసం పోస్ట్ చేసిన అమలు నిబంధనల ప్రకారం, జాతీయ క్రీడా ట్రిబ్యునల్ సభ్యులు 67 సంవత్సరాల గరిష్ట వయోపరిమితితో నాలుగు సంవత్సరాల పాటు పదవిలో ఉంటారు.ఎన్ఎస్ఎఫ్లు మరియు ఇతర క్రీడా సంస్థల ఎన్నికలను నిర్వహించడానికి ఒక జాతీయ క్రీడా ఎన్నికల ప్యానెల్ (ఎన్ఎస్ఇపి) కూడా ఏర్పాటు కానుంది.ఎస్ఓఎం కోసం ప్రమాణాలు మంత్రిత్వ శాఖ బహిరంగపరిచిన అమలు నిబంధనలు, చట్టంలోని నిబంధనల ప్రకారం పరిపాలనా పాత్రలు చేపట్టడానికి ప్రోత్సహించబడుతున్న అథ్లెట్ల కోసం ఒక శ్రేణి ప్రమాణాలను నిర్దేశిస్తాయి.ఆసక్తి ఉన్న అథ్లెట్లు పరిపాలనలో పదవికి దరఖాస్తు చేయడానికి కనీసం ఒక సంవత్సరం ముందు తమ క్రీడ నుండి పదవీ విరమణ చేసి ఉండాలి మరియు ఒలింపిక్ పతకం గెలిచిన వారు లేదా కనీసం ఒక ఒలింపిక్స్లో పాల్గొన్న వారు మాత్రమే జాతీయ ఒలింపిక్ కమిటీలో చేరడానికి అర్హులు. ఫెడరేషన్లలో చేరడానికి ఈ ప్రమాణాలు కొద్దిగా సడలించబడ్డాయి, జాతీయ క్రీడా పురస్కారం లేదా సంబంధిత విభాగంలో ప్రపంచ ఛాంపియన్షిప్లో పతకాలు సాధించడం ప్రవేశానికి సరిపోతుంది.ఒలింపిక్స్ లేదా వింటర్ ఒలింపిక్స్లో కనీసం ఒక పతకం గెలిచిన వారు మొదటి శ్రేణి అథ్లెట్లుగా ఉంటారు, అయితే రెండవ శ్రేణిలో ఒలింపిక్ లేదా వింటర్ ఒలింపిక్ క్రీడల రెండు లేదా అంతకంటే ఎక్కువ ఎడిషన్లలో పాల్గొన్న దరఖాస్తుదారులు ఉంటారు. వివిధ క్రీడా ఈవెంట్లలో సాధించిన విజయాల అవరోహణ క్రమంలో 10 శ్రేణులు ఉన్నాయి.

## బౌలింగ్‌పై ఊతప్ప సూచన



బ్యాటింగ్తో మ్యాచ్లు గెలిస్తే.. పటిష్ట బౌలింగ్తో సిరీస్లు గెలవవచ్చని భారత మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప అన్నాడు. ముఖ్యంగా టెస్టుల్లో టీమిండియా బౌలర్ల సేవలను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని అభిప్రాయపడ్డాడు. కాగా భారత టెస్టు జట్టు సారథిగా ఇంగ్లండ్ పర్యటనతో శుబ్మన్ గిల్ తన ప్రయాణం మొదలుపెట్టాడు. ఇంగ్లండ్ గడ్డపై బ్యాటర్గా అదరగొట్టిన గిల్ కెప్టెన్గా 2-2తో ఆండర్సన్- టెండుల్కర్ ట్రోఫీ సమం చేశాడు. ఆ తర్వాత స్వదేశంలో అతడి సారథ్యంలో వెస్టిండీస్తో సిరీస్ను 2-0తో క్లీన్స్వీప్ చేసిన భారత్.. ఇటీవల సౌతాఫ్రికా చేతిలో మాత్రం ఘోర పరాభవం చవిచూసింది. రెండు టెస్టుల సిరీస్లో సఫారీలు టీమిండియాను 2-0తో వైట్వాష్ చేశారు.అయితే, ఈ సిరీస్లో టీమిండియా స్పిన్ బౌలింగ్ ఆల్రౌండర్ వాషింగ్టన్ సుందర్ ను బ్యాటర్గానే ఎక్కువగా ఆడించింది మేనేజ్మెంట్. అతడికి పెద్దగా బౌలింగ్ చేసే అవకాశం ఇవ్వలేదు. మరోవైపు.. చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ సేవలను వాడుకున్నప్పటికీ స్థాయికి తగ్గట్లు అతడిని ఉపయోగించుకోలేకపోయింది.నువ్వు అతడిని నమ్మాలి గిల్ ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ వికెట్ కీపర్ బ్యాటర్.. వీరిద్దరిని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశాడు. "కెప్టెన్ శుబ్మన్ గిల్.. నువ్వు వాషింగ్టన్ సుందర్పై మరింతగా నమ్మకం ఉంచాలి. ఇలాంటి ఆటగాళ్లకు బౌలింగ్ కూడా మంచినీళ్లప్రాయమే.తాను అద్భుతంగా బౌలింగ్ చేయగలనని వాషీ భావించడం సహజం. అయితే, నువ్వు కూడా అదే నమ్మకంతో ఉండాలి. భారత క్రికెట్.. ముఖ్యంగా టెస్టుల్లో అభివృద్ధి చెందాలంటే వాషింగ్టన్, కుల్దీప్ యాదవ్లను వీలైనన్ని ఎక్కువ మ్యాచ్లలో ఆడిస్తూ.. కుదిరినన్ని ఎక్కువ ఓవర్లు బౌలింగ్ వేయించాలి.బౌలింగ్ పటిష్టంగా ఉంటే.. బ్యాటింగ్తో మనం మ్యాచ్లు గెలవగలం.. అయితే, బౌలింగ్ పటిష్టంగా ఉంటే సిరీస్ను కూడా కైవసం చేసుకోగలము. మన బౌలర్లకు తమను తాము నిరూపించుకునే అవకాశం ఇవ్వాలి. కుల్దీప్ యాదవ్తో కనీసం 20-25 ఓవర్లు వేయించాలి. అతడి సేవలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలి" అని ఊతప్ప.. వాషీ, కుల్దీప్ల ప్రాధాన్యాన్ని వివరిస్తూ.. గిల్కు సలహాలు ఇచ్చాడు.కాగా ఇటీవల సౌతాఫ్రికాతో సిరీస్లో 0-2తో టెస్టు సిరీస్ కోల్పోయిన టీమిండియా.. అనంతరం 2-1తో వన్డే సిరీస్ గెలిచింది. ఆ తర్వాత ఐదు మ్యాచ్ల టీ20 సిరీస్ను 3-1తో కైవసం చేసుకుంది. తదుపరి న్యూజిలాండ్తో స్వదేశంలో వన్డే, టీ20 సిరీస్లు ఆడనుంది.

# ఆఫ్ఘాన్‌లో ఐవరీ కోస్ట్ టాప్



బుధవారం ముగిసిన ఆఫ్రికా కప్ ఆఫ్ నేషన్స్ తొలి రౌండ్లో అల్జీరియా తమ అద్భుతమైన రికార్డును నిలబెట్టుకున్న తర్వాత, ప్రస్తుత ఛాంపియన్స్ ఐవరీ కోస్ట్ తమ గ్రూప్లో కామెరూన్ను ఓడించి అగ్రస్థానానికి చేరుకుంది. ఐవోరియన్లు మరియు ఇండొమిటబుల్ లయన్స్ ఆఫ్ కామెరూన్ ఒకేలాంటి రికార్డులతో తమ చివరి గ్రూప్ మ్యాచ్లలో ప్రవేశించాయి, వారి తుది స్థానాలను నిర?యించడానికి లాటరీ అవసరమయ్యే అవకాశాన్ని తెరిచాయి. కానీ చివరికి ఐవోరియన్లు రెండు గోల్స్ వెనుకబడి ఇప్పటికే ఎలిమినేట్ అయిన గాబన్ను 3-2తో ఓడించి, సాధించిన గోల్స్ ఆధారంగా గ్రూప్ లో మొదటి స్థానంలో నిలిచారు, కామెరూన్ 2-1తో మొజాంబిక్ను ఓడించింది. రెండు జట్లు ఏడు పాయింట్లతో ముజాంబిక్ మూడు పాయింట్లతో, గాబన్ ఒక పాయింట్తో ముజాంబిక్ను ఓడించాయి. మూడవ స్థానంలో ఉన్న నాలుగు ఉత్తమ జట్లలో మొజాంబిక్ ఒకటిగా నిలిచింది.మారాకేష్లో కేవలం 21 నిమిషాల తర్వాత ఐవరీ కోస్ట్ రెండు గోల్స్ వెనుకబడి ఉంది, గోల్ కీపర్ అల్బన్ లాఫాంట్ హ్యాండ్లింగ్ లోపం కారణంగా గుయెలర్ కంగా పౌన్స్ చేయడంతో గాబన్ ముందుంది.ఆ తర్వాత గాబన్ జట్టు రెండవ గోల్ చేయడంతో లాస్ ఏంజిల్స్ ఎఫ్సి మార్బ్ల్యన్ డెనిస్ బౌంగా గోల్ చేశాడు, దీనితో ఎమెర్స్ ఫే జట్టు ప్రత్యర్థి జట్టును ఓడించింది.అయితే, విల్లారియల్ జహా జీన్-ఫిలిప్ క్రాసోను వెనక్కి నెట్టి విరామానికి ముందు గోల్ చేశాడు మరియు ఆస్టన్ విల్లాకు చెందిన ఇవాన్ గెస్సాండ్ 84వ నిమిషంలో గోల్ చేసి ఈక్వలైజర్ను అందించాడు.ఆ తర్వాత యువ ఆటగాడు బజౌమానా టూరే గాయం సమయంలో ఎలిఫెంట్స్ జట్టుకు విజేతగా నిలిచేందుకు వేదిక సిద్ధమైంది.2010లో ఈజిప్ట్ తర్వాత ఆఫ్కాన్ టైటిల్ను నిలబెట్టుకున్న మొదటి దేశంగా అవతరించాలని చూస్తున్న వారు, వచ్చే మంగళవారం మారాకేష్లో జరిగే చివరి 16 మ్యాచ్లో బుర్కినా ఫాసోతో తలపడనున్నారు.అగాడిర్లో, జెనీ కాటామో చేసిన గొప్ప స్ట్రైక్తో మొజాంబిక్ మొదటి అర్ధభాగం మధ్యలో ఆధిక్యంలోకి వెళ్ళింది, కానీ అరగంట మార్కు ముందే కామెరూన్ సమంగా ఉంది.ఫ్రాంక్ మాగ్రీ షాట్ను పోస్ట్కి మళ్లించడంలో ప్రారంభంలోనే నేనే విజయం సాధించి బంతిని తన సొంత నెట్గా మార్చుకున్నాడు.ఆ తర్వాత యువ బేయర్ లెవర్కుసేన్ ఫార్వర్డ్ క్రిస్టియన్ కోఫాన్ 55వ నిమిషంలో అద్భుతమైన స్ట్రైక్ తో కామెరూన్ విజయం సాధించింది.ఈ విభాగంలో రెండవ స్థానంలో నిలిచిన కామెరూన్ ఆదివారం రాబాట్లో జరిగే చివరి 16లో దక్షిణాఫ్రికాతో తలపడనుంది.ఆతిథ్య మొరాకో లేదా బయటి టాంజానియా ఆ టై విజేతలతో క్వార్టర్ ఫైనల్స్లో తలపడుతుంది.ఇదే సమయంలో, తొలిసారి నాకౌట్ దశకు చేరుకున్న మొజాంబిక్, తదుపరి నైజీరియాతో తలపడనుంది.- బుర్కినా ఫాసో చేతిలో సుడాన్ ఓడిపోయింది -రెండుసార్లు మాజీ ఛాంపియన్లు అల్జీరియా గ్రూప్ దశను రబాత్లో ఈక్వటోరియల్ గినియాను 3-1 తేడాతో ఓడించి గ్రూప్ లో మూడు ఆటల్లో తొమ్మిది పాయింట్లతో ముగించింది.గ్రూప్ లో మూడు ఆటలు ఆడి తొమ్మిది పాయింట్లతో అల్జీరియా గ్రూప్ దశను పూర్తి చేసింది.గ్రూప్ విజేతలుగా అల్జీరియా ఇప్పటికే పూర్తి చేసి, ఈక్వటోరియల్ గినియా నిష్క్రమించినందున, మొరాకో రాజధానిలో ఆటలో ఏమీ విజయం సాధించలేదు.చాలా మారిన అల్జీరియా జట్టు సగం సమయానికి మూడు గోల్స్ చేసింది, జినెడిన్ బెలైడ్, ఫారెస్ చైబీ మరియు ఇబ్రహీం మజా అందరూ గోల్ చేశారు.గత కప్ ఆఫ్ నేషన్స్లో టాప్ స్కోరర్ అయిన ఎమిలియో న్సు, రెండవ అర్ధభాగం ప్రారంభంలో ఈక్వటోరియల్ గినియా తరపున ఒక గోల్ చేశాడు.తదుపరి అల్జీరియా డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోతో ఆడుతుండగా, స్టాలియన్స్ కాసాబ్లాంకాలో సుడాన్ను 2-0 తేడాతో ఓడించి విభాగంలో రెండవ స్థానంలో నిలిచిన తర్వాత బుర్కినా ఫాసో కామెరూన్ కోసం వేచి ఉంది.లాస్సినా ట్రోర్ యొక్క ప్రారంభ స్ట్రైక్ మొహమ్మద్ స్టేడియంలో బుర్కినా ఫాసోను ఆధిక్యంలోకి నెట్టింది, అల్గోజోలి నూహ్ సుడాన్ కోసం పెనాల్టీని మిస్ చేశాడు.ఫ్రెంచ్ లీగ్ 1 జట్టు లారియంట్కు చెందిన అర్సేన్ కౌస్సీ బుర్కినా ఫాసో విజయాన్ని చివరిలో ఖరారు చేశాడు.సుడాన్ మూడవ స్థానంలో నిలిచింది మరియు 1970లో ట్రోఫీని గెలుచుకున్న తర్వాత ఆఫ్కాన్ నాకౌట్ దశలకు చేరుకుంది, సైన్యం మరియు పారామిలిటరీ రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య దేశంలో జరిగిన వినాశకరమైన యుద్ధం నేపథ్యంలో కూడా.వారు శనివారం టాంజియర్లో జరిగే చివరి 16లో ఎంతో ఇష్టపడే సెనెగల్తో ఆడతారు."ఇది సూడాన్లోని ప్రతి ఒక్కరికీ మంచిది మరియు సెనెగల్ వంటి జట్టుతో ఆడగలరని నిరూపించుకోవడం వారి బాధ్యత కాబట్టి ఇది ఆటగాళ్లకు కూడా మంచిది" అని సుడాన్ కోచ్ క్వేసి అప్పయ్య అన్నారు."సెనెగల్ ఒక పెద్ద ఫుట్బాల్ దేశం మరియు మేము చాలా మంచి ఆట ఆడతాము." శనివారం నాకౌట్ దశ ప్రారంభమయ్యే ముందు గురువారం మరియు శుక్రవారం మొరాకోలో జరిగే కప్ ఆఫ్ నేషన్స్లో విశ్రాంతి రోజులు.

## విజయ్ హజారేలో గిల్ రీ ఎంట్రీ




టీమిండియా టెస్టు, వన్డే సారథి శుబ్మన్ గిల్ తిరిగి మైదానంలో అడుగుపెట్టనున్నాడు. దేశవాళీ వన్డే టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీ 2025-26 సీజన్లో ఆడేందుకు అతడు సిద్ధమయ్యాడు. పంజాబ్ తరఫున ఓపెనర్గా గిల్ బరిలోకి దిగనున్నాడు. జైపూర్ వేదికగా సిక్కిం, గోవా జట్లతో పంజాబ్ శని (జనవరి 3), మంగళవారాల్లో (జనవరి 6) ఆడే మ్యాచ్లో గిల్ భాగం కానున్నట్లు క్రిక్బజ్ వెల్లడించింది. కాగా సౌతాఫ్రికా తో ఇటీవల జరిగిన ఆల్ ఫార్మాట్ సిరీస్లో గిల్కు చేదు అనుభవాలు ఎదురయ్యాయి.అనూహ్య రీతిలో వేటు : తొలి టెస్టు సందర్భంగా గాయపడిన గిల్ .. సఫారీలతో రెండో టెస్టుతో పాటు వన్డే సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. ఆ తర్వాత టీ20 సిరీస్తో రీఎంట్రీ ఇచ్చి వరుస వైఫల్యాలతో విమర్శలు మూటగట్టుకున్నాడు. దీంతో నాలుగు, ఐదో టీ20ల నుంచి యాజమాన్యం అతడిని తప్పించింది.అంతేకాదు.. అనూహ్య రీతిలో ప్రపంచకప్-2026 జట్టులోనూ గిల్కు చోటివ్వలేదు. వైస్ కెప్టెన్గా ఉన్న ఈ కుడిచేతి వాటం బ్యాటర్పై వేటు వేసి.. టీ20ల నుంచి పక్కనపెట్టేసింది. ఈ నేపథ్యంలో విజయ్ హజారే ట్రోఫీ టోర్నీలో గిల్ సత్తా చాటి తిరిగి ఫామ్లోకి రావాలని గిల్ భావిస్తున్నాడు.ఇప్పటికే ఆడేశారు ఇదిలా ఉంటే.. తరపున దుమ్ములేపుతున్నారు. ఇక అభిషేక్ శర్మ సైతం పంజాబ్ తరపున బరిలోకి దిగాడు.

# సూర్య సినిమా

## ది పారడైజ్ నుంచి జడల్ గా నేచురల్ స్టార్

నేచురల్ స్టార్ నాని ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ది పారడైజ్ ప్రతి అప్‌డేట్ ఈ సినిమా కోసం ఎక్సయిట్మెంట్ మరింతగా పెంచుతుంది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఎస్ఎల్‌వి సినిమాస్ సుధాకర్ చెరుకూరి ఈ మోస్ట్ ఎవైటెడ్ మూవీని భారీగా నిర్మిస్తున్నారు. దసరా బ్లాక్ బస్టర్ తర్వాత నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రం ఇప్పటికే అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. మేకర్స్ రిలీజ్ చేసిన నాని, మోహన్ బాబు, సంపూర్ణేష్ బాబు ఫస్ట్ లుక్ పోస్టర్‌లకు అద్భుతమైన స్పందన వచ్చింది.

మేకర్స్ న్యూ ఇయర్ సందర్భంగా నేచురల్ స్టార్ నాని అదిరిపోయే పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో నాని జడల్ పాత్రలో పవర్ ఫుల్ గా, తన కెరీర్‌లో ఇప్పటివరకు ఎప్పుడూ చూడని ఓ కొత్త అవతార్ లో కనిపిస్తున్నారు.



స్ట్రాంగ్ ఫిజిక్, పొడవైన జడలు కట్టిన జుట్టు, రగ్గడ్ గడ్డం, మీసాలతో నాని లుక్ అదిరిపోయింది. రెడ్ టింట్ గ్లాసులు, మెటల్ చైన్స్, స్లీవ్‌లెస్ బ్లాక్ అవుట్‌ఫిట్ అతని పాత్రలోని ఇంటెన్సిటీని చూపిస్తోంది.

ఈ పోస్టర్ సినిమాలో కీలకమైన జైలు ఫైట్ సీన్‌కి సంబధించినది. ఫారిన్ ఫైటర్లతో జరిగే హై-వోల్టేజ్ యాక్షన్ ఎపిసోడ్ ఇది, కథను కీలక మలుపు తిప్పే ప్రధాన ఘట్టాల్లో ఒకటిగా నిలవనుంది. దసరాతో పాత్రలను అద్భుతంగా తీర్చిదిద్దిన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, ఈ సినిమాను కూడా అదే స్థాయిలో రా, రగ్డ్, రియలిస్టిక్ టోన్‌తో రూపొందిస్తున్నారని ఈ పోస్టర్ స్పష్టంగా తెలియజేస్తోంది.

## 'హే భగవాన్' షూటింగ్ పూర్తి

సుహాస్ యూనిక్ స్క్రిప్ట్‌లతో అలరిస్తున్నారు. ప్రస్తుతం నూతన దర్శకుడు గోపి అచ్చర దర్శకత్వంలో 'హే భగవాన్!' సినిమా చేస్తున్నారు. ఈ కంప్లీట్ ఎంటర్‌టైనర్‌ను త్రిశూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్‌పై బి. నరేంద్ర రెడ్డి నిర్మిస్తున్నారు, ఇది వారి ప్రొడక్షన్ నంబర్ 2. రైటర్ పద్మభూషణ్ ఫేం షణ్ముక ప్రశాంత్ ఈ కథను రాశారు.



ఇప్పటికే విడుదలైన టైటిల్ టీజర్ కి అదుతేమైన రెస్పాన్స్ వచ్చింది. టీజర్ లో సస్పెన్స్, కామెడీ అదిరిపోయింది. తాజాగా ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుంది. చిత్ర బృందం నూతన సంవత్సరం సందరరేగా విడుదల చేసిన ప్రత్యేక వీడియో అందరినీ ఆకట్టుకుంది. ఈ చిత్రంలో శివాని నగరం హీరోయిన్‌గా నటిస్తున్నారు. డా. నరేష్ వికె, సుదర్శన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి డీవోపీ మహి రెడ్డి పండుగల, సంగీతం వివేక్ సాగర్, ఎడిటర్ విప్లవ్ నిషాదం, ఆర్ట్ డైరెక్టర్ ఎ రామ్ కుమార్.

## హారర్ కామెడీ "రుక్మిణి" ఫస్ట్ లుక్

నిరంజన్, గ్రీష్మ నేత్రికా , ప్రియాంక, దీప్తి శ్రీరంగం హీరో హీరోయిన్స్ గా జి సినిమా బ్యానర్ పై నేలబల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి, కట్టా గంగాధర రావు నిర్మిస్తున్న సినిమా "రుక్మిణి". ఈ చిత్రానికి శ్రీమతి నేలబల్లి కుమారి సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. సరికొత్త హారర్ కామెడీ కథతో దర్శకుడు సింహాచలం గుడుపూరి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ రోజు న్యూ ఇయర్ డే సందరరేగా నటకిరీటి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా "రుక్మిణి" మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ లాంచ్ చేశారు. అనంతరం నటకిరీటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ - గంగాధర్ నాతో ఎన్నో ఏళ్లు పనిచేశాడు. ఎదురింటి మొగుడు పక్కింటి పెళ్లాం వంటి ఎన్నో హిట్ మూవీస్‌కు మాతో వర్క్ చేశాడు.



నాకు మంచి స్నేహితుడైన ఆయన నిర్మాతగా "రుక్మిణి" సినిమా చేయడం హ్యాపీగా ఉంది. అప్పుడైనా ఇప్పుడైనా చిన్న సినిమా ఆదరణ పొందినప్పుడే ఇండస్ట్రీ పచ్చగా ఉంటుంది. చిన్న చిత్రాలు సక్సెస్ కావాలని కోరుకునే నటుడిని నేను. ఈ సినిమాలో నిరంజన్ హీరోగా నటిస్తున్నాడు. ఈ "రుక్మిణి" సినిమా మంచి విజయం సాధిం చాలని కోరుకుంటూ టీమ్ అందరికీ నా బెస్ట్ విశెస్ అందిస్తున్నా అన్నారు. హీరో నిరంజన్ మాట్లాడుతూ - మా "రుక్మిణి" మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ లాంచ్ చేసిన నటకిరీటి రాజేంద్రప్రసాద్ గారికి థ్యాంక్స్. మా యంగ్ టీమ్ అంతా కలిసి ఒక మంచి మూవీ చేస్తున్నాం. హారర్ కామెడీ జానర్ లో సకు టుంబంగా ప్రేక్షకులంతా కలిసి చూసేలా "రుక్మిణి" సినిమా ఉంటుంది. సంక్రాంతికి టీజర్ తో మీ ముందుకు వస్తాం. మా టీమ్ కు మీ సపోర్ట్ ఉండాలని కోరుకుంటున్నాం అన్నారు.

## సందీప్ రెడ్డి వంగా 'స్పిరిట్' నుంచి ఆజానుబాహుడు లుక్

రెబల్ స్టార్ ప్రభాస్, హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్‌లను అందించిన సందీప్‌రెడ్డివంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'స్పిరిట్'లో తన కెరీర్‌లోనే మోస్ట్ ఇంటెన్స్ క్యారెక్టర్‌లో కనిపించబోతున్నారు. మేకర్స్ కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని ఒక ఒక పవర్ ఫుల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఇది నిమిషాల్లో వైరల్‌గా మారింది. "ఇండియన్ సినిమా.... మీ అజానుబాహుడును చూడండి. నూతన సంవత్సర శుభాకాంక్షలు 2026 స్పిరిట్ ఫస్ట్ లుక్" అని సందీప్ రెడ్డివంగా ట్వీట్ చేశారు. ఒళ్లంతా గాయాలతో, బ్యాండ్-ఎయిడ్‌లు కట్టుకుని ప్రభాస్ వెనక్కి తిరిగి నిలబడి వున్న రా అండ్ రస్టిక్ పోస్టర్ అదిరిపోయింది. పొడవాటి జుట్టు, గడ్డం పాత్ర ఇంటన్సిటీని మరింత పెంచుతోంది. చేతిలో మద్యం సీసా పట్టుకుని ఉన్న ప్రభాస్ లుక్ ఇంటర్నల్ కాన్ఫ్లిక్ట్ ని తెలియజేస్తోంది. అతని పక్కన ఉన్న త్రిప్తి డిమ్రీ ఒక ఎమోషనల్ మూమెంట్‌లో అతని సిగరెట్‌ను వెలిగిస్తూ కనిపించడం మరింత ఆసక్తిని పెంచింది. ఈ ఫస్ట్ లుక్, ప్రభాస్ పోషిస్తున్న పాత్రను ఇంటన్సిటీ, పవర్ ని తెలియజేస్తోంది. హింస, అంతర్గత సంఘర్షణ చుట్టూ తిరిగే ఒక ఫెరోషియస్ కథను ప్రజెంట్ చేస్తోంది. ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణ ప్రారంభ దశలో ఉంది, ప్రభాస్ ఇప్పటికే తన ఎక్సయిట్మెంట్ ఎక్స్‌ప్రెస్ చేయడంతో ప్రాజెక్ట్‌పై అంచనాలను మరింత పెరిగాయి.



## సమ్మర్ 2026 లో 'ది బ్లాక్ గోల్డ్'



అదుతేమైన నటనతో ఆకట్టుకునే సంయుక్త తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌లలో ఒకటిగా నిలవనున్న పాన్-ఇండియన్ యాక్షన్ డ్రామా 'ది బ్లాక్ గోల్డ్'లో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. యోగేష్ కెఎంసి దర్శ కత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మాగంటి పిక్చర్స్ భాగస్వా మ్యంతో హాస్య మూవీస్ బ్యానర్‌పై రజేష్ దండా నిర్మిస్తున్నారు. పవర్ ఫుల్ కమర్షియల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న 'ది బ్లాక్ గోల్డ్' చిత్రంలో సంయుక్త ఇంటెన్స్ పోలీస్ ఆఫీసర్‌లో పాత్రలో మునుపెన్నడూ చూడని విధంగా కనిపించనున్నారు. చిత్ర బృందం నూతన సంవత్సరం సం దరరేగా ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడు దల చేసింది,ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. వరుస విజయాలు, యూత్‌ఫుల్ ఎం టర్‌టైనర్‌లను అందించిన నిర్మాత రజేష్ దండా, ఈ పాన్-ఇండియా యాక్షన్ విజువల్‌తో ఒక కొత్త జోన్‌లో అడుగుపెడుతున్నారు. 'కె-రాంప్' విజయం తర్వాత, ఆయన నిర్మిస్తున్న భారీ స్థాయి యాక్షన్ డ్రామా 'ది బ్లాక్ గోల్డ్'. ఇప్పటికే ట్రేడ్ వర్గాలలో, సినీ ప్రేక్షకులలో బలమైన బజ్‌ను సృష్టిస్తోంది. చిత్రీకరణ దాదాపు పూర్తి కావచ్చింది, సుమారు 75% షూటింగ్ పూర్తయింది. కేవలం 15 రోజుల షూటింగ్ మాత్రమే మిగిలి ఉంది. పోస్ట్-ప్రొడక్షన్ పనులు కూడా ఏకకా లంలో జరుగుతున్నాయి. ఈ చిత్రంలో సరికొత్త కథన విధానం, అదుతే మైన యాక్షన్ సన్నివేశాలు, ఊహించని మలుపులతో ఉండబోతోంది. ఈ చిత్రా న్ని 2026 వేసవిలో విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు.

## "సఃకుటుంబానాం" ప్రేక్షకుల ఆదరణకు నా కళ్ళలో నీళ్ళు తిరిగాయి : హీరో రామ్ కిరణ్



హెచ్ ఎన్ జి సినిమాస్ ఎల్ ఎల్ పి బ్యానర్ పై ఉదయ్ శర్మ రచన దర్శకత్వంలో మహదేవ్ గౌడ్, నాగరత్న నిర్మాతలుగా జనవరి 1వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సఃకుటుంబానాం. రామ్ కిరణ్, మేఘ ఆకాష్ జంటగా నటి స్తున్న ఈ చిత్రంలో నటకిరీటి రాజేంద్రప్రసాద్, హాస్యబ్రహ్మ బ్రహ్మానందం, శుభలేఖ సుధాకర్, సత్య, రాజశ్రీ నాయర్, రచ్చ రవి, గిరిధర్, తాగుబోతు రమేష్, భద్రం తదితరులు కీలక పాత్రలో పోషిస్తున్నారు. మణిశర్మ ఈ సినిమాకు సంగీతాన్ని అందించగా మధు దాసరి డిఓపిగా పనిచేశారు. ఎడిటర్‌గా శశాంక్ మలి చేశారు. డాన్స్ కొరియోగ్రాఫర్‌గా ప్రసిద్ధి చెం దిన రామ్ కిరణ్ ఈ చిత్రం ద్వారా నటుడిగా ప్రేక్షకులకు పరిచయం కానున్నారు. సఃకుటుంబానాం చిత్ర విడుదల తేదీ దగ్గరవుతున్న సందరరేగా హీరో రామ్ కిరణ్ మీడియా వారితో సమావేశం కావడం జరిగింది.

**మీ నేపథ్యం ఏంటి?**

నాకు చిన్నప్పటినుండి డాన్స్ అంటే ఎంతో ఇష్టం. మా నాన్నగారిది బెంగళూర్ కావడంతో నేను బెంగళూరులోనే పుట్టి పెరిగాను. అక్కడ గణేష్ చవితికి డాన్స్ చేయడం చిన్నప్పటి నుండి అలవాటు. అలా పెరు గుతున్నకొద్దీ డాన్స్ ఇంకా నటనపై ఇష్టం పెరుగుతూ వచ్చింది. కొరియోగ్రా ఫర్‌గా దేశంలోని ఎన్నో చిత్ర పరిశ్రమంలో కొరియోగ్రాఫర్‌గా పనిచేశాను. నాకు హీరో అంటే చాలా ఇష్టం. అందుకే నటనపై ఉన్న మక్కువతో నటుడిగా మారాను.

**సఃకుటుంబానాం చిత్రం మీ దగ్గరికి ఎలా వచ్చింది?**

నాకు నటనపై ఉన్న మొక్కవో వల్ల కొన్ని పరిచయాలు ఏర్ప డ్డాయి. తద్వారా ఈ చిత్ర దర్శకుడు ఉదయ్ శర్మ పరిచయ మయ్యారు. ఈ చిత్ర కథ, చిత్రంలోని హీరో పాత్ర నచ్చడంతో ఈ సినిమాలో హీరో నటించాలని అనుకున్నాను.

**ఈ సినిమాలో మీ పాత్ర ఎలా ఉండిపోతుంది?**

ఈ సినిమాలో నా పాత్ర ఇప్పటివరకు ప్రేక్షకులు చూసిన హీరో పాత్రలలా కాకుండా కాస్త భిన్నంగా ఉంటుంది. కాస్త సైకాల జీకి సంబంధించిన పాత్ర కావడంతో ప్రేక్షకులకు నా పాత్ర పై ఉత్కంఠ ఉంటుంది.

**ఈ చిత్రంలో హీరోయిన్గా నటించిన మెగా ఆకాష్ గారు గురించి చెప్పండి?**

ఇప్పటికీ అనేక చిత్ర పరిశ్రమలలో ఎంతోమంది పెద్ద స్టార్ హీరోలతో నటించినప్పటికీ మేఘ ఆకాశ గారికి ఎటువంటి గర్వం లేకపోవడం నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. చాలా క్రమ శిక్షణ కలిగిన వ్యక్తి ఆమె. నేను కొత్తవాడినప్పటికీ నాకు సపోర్టు ఇచ్చి ఆమె నన్ను ఎంకరేజ్ చేశారు. ఆమెను నేను చాలా నేర్చుకున్నాను.

**చిత్రంలో ఎందరో ప్రసిద్ధి చెందిన నటీనటులు ఉన్నారు. వారి గురించి చెప్పండి?**

మా సినిమాలో నటకిరీటి రాజేంద్రప్రసాద్, హాస్యబ్రహ్మ బ్రహ్మా నందం వంటి సీనియర్ నటులతోపాటు మరికొందరు ప్రసిద్ధ నటీనటులు ఉన్నారు. వారందరితో నటిస్తున్నాను అనేది నాకు మొదట్లో ఒక కలగా అనిపించింది. ఒక తొలి హీరోకి ఇటు వంటి సీనియర్ నటులతో కలిసి నటించడం అనేది గొప్ప అదృ ష్టంగా భావించాలి. వారి అందరి దగ్గర నుండి నేను ఎంతో నేర్చుకున్నాను. వారందరూ నాకు గురువుల వంటి వారు.

**సినిమా ఎవరికైనా చూపించారా?**

ఇప్పటికే సినిమాను కొంతమంది ఫ్యామిలీస్‌కు ప్రీమియర్స్ వేయడం జరి గింది. వారి దగ్గర నుండి అదుతేమైన స్పందన లభించింది. కుటుంబ సమే తంగా పిల్లలతో కలిసి సఃకుటుంబానాం చిత్రం చూడొచ్చని, కుటుంబ విలు వలు పెంచే చిత్రం అని వారు అన్నారు. వారు మాపై చూపించిన ప్రేమకు మా కంట్లో నీళ్లు తిరిగాయి. వారి మాటలు విన్నాక నాకు సినిమా పై పూర్తి నమ్మకం వచ్చింది.

## న్యూ లుక్‌లో 'ఉస్తాద్'

'ఉస్తాద్ భగత్‌సింగ్' త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందరరేగా ప్రమోషన్స్‌ని వేగవంతం చేశారు. పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా ఎప్పుడెప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హరీష్ శంకర్ డైరెక్ట్ చేస్తున్న పెండింగ్ షూట్‌తో పాటు పోస్ట్ ప్రొడక్షన్ కూడా త్వర త్వరగా పూర్తి చేస్తున్నారు. నిజానికి, ఈ సినిమాని మహాశివరాత్రికి రిలీజ్ చేయాలని భావించారు. అయితే ఇప్పుడు సినిమా టీమ్ తమ ప్లాన్ మార్చుతోంది. ఈ సినిమాని మహాశివరాత్రికి కాకుండా సమ్మర్‌లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇక న్యూయర్ సందరరేగా పవన్ లుక్ రిలీజ్



అయింది. ఆ స్టిల్ చేతిలో గన్ రెడ్ కలర్ షర్ట్ మరో చేతిలో రేడియోతో ఓ మంచి మాసీ లుక్‌లో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.

ఈ సినిమాలో హీరోయిన్లుగా శ్రీ లీల, రాశీ ఖన్నా నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఇక చాలాకాలం తర్వాత దేవి శ్రీ ప్రసాద్, పవన్ కళ్యాణ్ సినిమాకి సంగీతం అందిస్తూ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా అందిస్తున్నారు.

## సంచలన టీజర్‌తో 'లెగసీ'

ఒకే తరహా సినిమాలు చేయకుండా విభిన్న పాత్రలు, భిన్నమైన కథలతో ముందుకెళ్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు మాస్ కా దాస్ విశ్వక్ సేన్. ఎక్కువ సినిమాలు చేయడం కంటే, నాణ్యమైన సినిమాలు చేయడానికి ప్రాధాన్యతను ఇస్తూ.. ఉత్తమ వినోదాన్ని అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. అదే ఆయనకు ప్రేక్షకుల అభిమానాన్ని సంపాదించి పెట్టింది. "మినిమమ్ క్వాలిటీ ఎంటర్‌టైన్‌మెంట్ గ్యారెంటీ" హీరో అనే పేరు కూడా తెచ్చి పెట్టింది. ఇప్పుడు ఆయన, సాయి కిరణ్ దైదా దర్శకత్వం వహించిన విమర్శకుల ప్రశంసలు పొందిన 'పిండం' చిత్రాన్ని నిర్మించిన కలాహీ మీడియా పతాకంపై తెరకెక్కుతోన్న రెండవ సినిమాలో నటిస్తున్నారు. 'లెగసీ' అనే టైటిల్‌తో రూపొందుతోన్న ఈ చిత్రానికి కూడా 'పిండం' సినిమాతో తన ప్రతి భను చాటుకున్న సాయి కిరణ్ దైదా రచన, దర్శకత్వం వహిస్తున్నారు.



నూతన సంవత్సర సందరరేగా, 2026 జనవరి 1న ఈ సినిమాను అధికారికంగా ప్రకటిస్తూ, అదుతేమైన టీజర్ ను విడుదల చేసింది చిత్ర బృందం. 'లెగసీ' ఒక రాజకీయ నేపథ్యంతో సాగే కథ. అత్యంత ప్రభావవంతమైన రాజకీయ నాయకు డైన తన తండ్రి వారసత్వాన్ని అనివార్యంగా మోయవలసి వచ్చే సిద్ధార్థ్ అనే యువకుడి కథగా ఇది రూపొందుతోంది. వారసుడు లేని కుర్చీ చుట్టూ తిరిగే అవకాశవాద రాజకీయ రాబం దులను తాను ఎంతగా ద్వేషిస్తాడో చెప్పే విశ్వక్ సేన్ వాయిస్ ఓవర్‌తో టీజర్ ప్రారంభమవు తుంది. రాజకీయ క్రీడలు, ఉన్నత స్థానాన్ని పొం దడానికి వేసే ఎత్తుగడలు, అవకాశవాద రాబం దుల మోసం తనకు నచ్చకపోయినా.. వారస త్వాన్ని ఎవరో ఒకరి సమర్థ భుజాలపై మోయా ల్సిన అవసరం ఉన్నందున, తాను ఆ బాధ్యతను చేపట్టాల్సి వచ్చిందని చెబుతాడు. తన దివంగత తండ్రి స్మారక చిహ్నాన్ని సందర్శించడానికి వెళ్తున్నట్లు విశ్వక్ సేన్ పాత్రను పరిచయం చేశారు. అక్కడ అతను మృతదేహంపై మూత్ర విసర్జన చేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పడం వైవిధ్యంగా ఉంది. ఆ తర్వాత రాజకీయ నాయకుల మధ్య అతను తుపాకీ పట్టుకొని కనిపించడం, తన గదిలో కాల్పులు జరగడం వంటి దృశ్యాలు ఉత్కంఠను పెంచాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.